INDEX TO ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES.

FIRST SESSION OF THE LEGISLATIVE ASSEMBLY UNDER THE CONSTITUTION OF INDIA AFTER THE FORMATION OF THE ANDHRA STATE.

Volume VI Nos. 1 to 7.

20th, 22nd, 23rd, 24th, 25th, 26th and 29th March 1954

TABLE OF CONTENTS.

PAGES.

Friday, the 26th March 1954.

Monday, the 29th March 1954.

INDEX TO ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES.

—

FIRST SESSION OF THE LEGISLATIVE ASSEMBLY UNDER THE CONSTITUTION OF INDIA AFTER THE FORMATION OF THE ANDHRA STATE.

Volume VI Nos. 1 to 7.

PAGES.

D—*cont.*

E

E—*cont.* PAGES.

PAGES.

F—*cont.*

PAGES.

F—*cont.*

PAGES

G—*cont.*

PAGES.

H—*cont.*

I

PAGES.

I—*cont.*

PAGES

K—*cont.*

PAGES.

L.

PAGES.

L—*cont.*

PAGES.

N—*cont.*

PAGES

P—*cont.*

PAGES.

Q—*cont.*

PAGES.

Q—*cont.*

PAGES.

Q—*cont.*

PAGES

Q—*cont.*

PAGES

Q—*cont.*

PAGES.

R—cont.

PAGES·

R—cont.

PAGES.

S—*cont.*

PAGES.

S—*cont.*

PAGES.

S—*cont.*

T

PAGES.

V—*cont.*

PAGES

V—*cont.*

Issued — 7—3—55



THE ANDHRA STATE LEGISLATIVE ASSEMBLY

OFFICIAL REPORT

~~SUNDAY~~ Saturday 20th MARCH 1954

VOLUME VI — No. 1

CONTENTS

PRINTED FOR ANDHRA GOVERNMENT PRESS
BY BALA TRIPURA SUNDARI PRESS, GUDIVADA

1955

Price 6 annas

ANDHRA LEGISLATIVE ASSEMBLY.

Saturday; the 20th March 1954.

The Assembly met in the Assembly Chamber, Kurnool, at eleven of the clock, Mr. Speaker (The Hon. Sri N. Venkatramaiya) in the Chair.

QUESTIONS AND ANSWERS.

Starred Questions.

Plans and Estimates for Budameru Diversion Scheme.

*350-A Q. - SRI T. POTHA RAJU :— Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) Whether the plans and estimates for the Budameru diversion scheme in Vijayawada taluk have been completed and are ready with the Government; and

(b) Whether the Government have received any memorandum and representation from the Budameru Ryots Conference and if so, the action taken thereon ?

The Hon. SRI N. SANJEEVA REDDI:—

(a) Plans and estimate for the Budameru Diversion scheme have been completed and they are awaited from the Board of Revenue with its remarks.

(b) A memorandum presented by Sri M. Lakshmana swamy and others on behalf of the Budameru Ryots Sangam has been received from the Chief Engineer (Special) and it is under consideration.

ప్లానులు, ఎస్టిమేట్లు తయారు చెయ్యబడ్డాయి. అవి రెవెన్యూ బోర్డుదగ్గర వున్నాయి. వాటి రిమార్కుల కోసం ఎదురు చూస్తున్నాము. బుడమేరు రైతుల సంఘంవారు పంపించిన మెమోరాండంకూడా ఛీఫ్ ఇంజనీరుగారి దగ్గరనుంచి వచ్చింది. అది ఆలోచనలో వుంది.

SRI T. POTHARAJU :— బుడమేరు ముంపుమూలంగా ప్రతియేటా 40 నుంచి 60 వేల యకరాల వరిసాగు భూమి మునిగిపోయి నష్టం కలిగిపోతోందన్న సంగతి అందరికీ తెలిసిందే. దీనిని దృష్టిలో పెట్టుకొని రైతాంగం ముందుకుతెచ్చిన ప్రాజెక్టును అయిదు లక్షలలో ప్రజలు కంట్రిబ్యూషన్‌గా 3 వ వంతుగాని ఇవ్వడానికి సిద్ధంగా వున్నారు. దీనిని చెయ్యడం అవసరమని అధికార్లు కూడా తెలియజేసినట్లు తెలుస్తోంది. కాబట్టి ప్రభుత్వం దీని విషయం వెంటనే తీసుకుంటుందా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— ప్రభుత్వం ఆలోచిస్తున్నదనే చెప్పాను. అంతకంటె ఇప్పుడు ఎక్కువగా చెప్పలేను.

SRI C. V. K. RAO :— ఈ స్కీము ఎంతకాలంనుంచి ప్రభుత్వ దృష్టిలో వుంటుంది ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— చాలాకాలం నుంచి వుందనుకుంటాను.

SRI C. V. K. RAO:— ఇంతకాలంనుంచి ఎందుకు అశ్రద్ధ చేస్తున్నారు ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— ప్రభుత్వ దృష్టిలో చాలా స్కీములుంటాయి. వెంటనే తీసుకోవలసినవి వెంటనే తీసుకుంటాము. తర్వాత తీసుకోవలసినవి తర్వాత తీసుకుంటాము. ఇదికూడ సాధ్యమైనంత త్వరలోనే తీసుకుంటాము.

AN HON. MEMBER:— ఈ స్కీము ఎంతకాలంగా ఆలోచనలో వుంది ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— ఈ ప్రభుత్వం 6 నెలలుగా వుంది. అంతకు ముందు మద్రాసు ప్రభుత్వంలో 4, 5, నెలలుగా వుందనుకుంటాను.

SRI K. RAJAGOPALA RAO:— మంత్రిగారికి ఈ డిపార్టుమెంటు క్రొత్తకాబట్టి ఆ విధంగా చెపుతున్నారు. 50 సంవత్సరాలనుంచి ఇది ప్రభుత్వ ఆలోచనలో వున్న స్కీము. దీనివల్ల 60 వేల యకరాల భూమికి ముంపుతగులుతుంది.

THE HON. SRI N. SANJEEVA REDDI:— ఒక్కొక్క Point ఒక్కొక్క ప్రశ్నగా వేస్తే సమాధానం చెప్పడానికి వీలవుతుంది. చాలా Points కలిసి ఒక ప్రశ్నగా వేస్తే జ్ఞాపకం వుండక అన్నింటికి కలిపి ఆలోచిస్తాము అని చెప్పవలసి వస్తుంది.

SRI K. RAJAGOPALA RAO:—అన్ని ప్రశ్నలు వేరు వేరుగా వెయ్యడానికి నాకవకాశం యివ్వరు. కాబట్టి అన్ని Points కలిపి ఒక ప్రశ్నగా వేస్తున్నాము. ఆ విధంగా అవకాశం యిస్తే తప్పక అట్లే వేస్తాము.

Mr. SPEAKER:— అందుచేతనే ఒక్కొక్కరోజున 5, 6 ప్రశ్నల కంటె ఎక్కువ కావడంలేదు.

SRI K. RAJAGOPALA RAO:— ఇది చాలా ప్రధానమైన స్కీమని ఇదివరకే డిపార్టుమెంటువారు అంగీకరించారు. కాబట్టి సాధ్యమైనంత త్వరలో ఈ స్కీమును అమలు పర్చడానికి ప్రభుత్వం పూనుకుంటుందేమో వివరిస్తారా ?

THE HON SRI N. SANJEEVA REDDI :— Nature of the Scheme ను గురించి నేను చెప్పడంలేదు. దీనిని గురించి మాకు రెవెన్యూ బోర్డునుంచి రిమార్కులు రావాలి. ఇంజనీర్లనుంచి రిపోర్టు వచ్చింది. రెవిన్యూబోర్డునుంచికూడా రిమార్కులు రానిదే ప్రభుత్వం ఏమిచర్య తీసుకునేది ముందుగా చెప్పడం సాధ్యంకాదు.

SRI PILLALAMARRI VENKATESWARLU:—ఇంజనీర్ల దగ్గరనుంచి వచ్చిన రిమార్కులేవో కొద్దిగా చెపుతారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—ప్రతిస్కీముమీద వారు రిపోర్టు పంపుతూనే వుంటారు. వారి రిపోర్టులో ఫలానా స్కీమువల్ల వచ్చేయిబ్బందులు, అయోఖర్చు ఇటువంటివి వ్రాస్తూవుంటారు. నిజంగా ఈ స్కీమువల్ల ప్రభుత్వానికి ఆదాయం రాదు. వారి రిపోర్టు మీద decision తీసుకోవలసింది ప్రభుత్వం మాత్రమే.

SRI PILLALAMARRI VENKATESWARLU:— ఇంజనీర్ల ఉద్దేశ్యాలు ప్రభుత్వం తీసుకుంటుందనికాదు. ఇంజనీర్ల రిమార్కులు వచ్చాయన్నారు. వారి రిపోర్టులో ముఖ్యమైన సంగతులేమిటని అడుగుతున్నాను.

THE HON. SRI N. SANJEEVA REDDI:— నాకు సాధ్యమైనంతగా వ్రాసేది ఈ స్కీము అమలు పర్చడంలో ఎంత ఎక్కువ పాటు పడుతున్నారు, ఎంతమందికి లాభం కలుగుతుంది, ఎంతమందికి ఉపయోగిస్తుంది ఇటువంటి విషయాలు వ్రాస్తారు.

Suspension of Licences of Drivers & Conductors of Public Motor Transport Vehicles.

*351 Q. — SRI K. KRISHNA RAO :— Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) the number of licences of drivers and conductors of public motor transport vehicles, suspended, by the District Superintendent of Police, Nellore, in (1) 1951, (2) 1952 (3) 1953 (so far); and

(b) of the number of licences cancelled in (a) and how many relate to cases of cancellation before the said driver or conductor was held guilty by a competent Court of Law in 1951, 1952 and 1953 (so far)?

THE HON. SRI N. SANJEEVA REDDI:— **Clauses (a) & (b) :** A statement* is placed on the Table of the House.

SRI K. KRISHNA RAO:— అధ్యక్షా, 1953 సంవత్సరంలో 1952 కంటె దాదాపు 18 రెట్లు జాస్తిగా కేసులు కనిపిస్తున్నాయి. కండక్టర్ల విషయంలోను, డ్రైవర్ల విషయంలోను కూడా అట్లాగే వుంది. ఇంత ఎక్కువ Percentage వుండడానికి కారణం ఏమిటి ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— కండక్టర్ల విషయంలో ఎక్కువ తేడా లేదు. 51 లో 97, 52 లో 49, 53 లో 128. డ్రైవర్ల విషయంలో ఎక్కువ తేడా కనబడుతుంది. దీనికి కారణం అంతవరకు ఎక్కువ సందర్భాలలో వారి మీద చర్యతీసుకోకపోవడమే. ఇప్పుడు కొంచెం శ్రద్ధతీసుకుని చర్యతీసుకోవడంవల్ల కేసులు ఎక్కువ అయినాయి.

SRI G. SIVASANKARA REDDI:- ఈ District Superintendent of Police తీసుకున్న చర్యపైన అప్పీలు చేసుకోడానికి వీలుందా ? ఉంటే ఆ అధికారి ఎవరు ?

[* Vide Appendix I, Page 134 infra.]

THE HON. SRI N. SANJEEVA REDDI :— క్రింది ఆఫీసరు చర్య అక్రమమనితోస్తే D. I. G. కి తప్పకుండా అపీలు చేసుకోవచ్చునను కుంటాను.

SRI K. KRISHNA RAO:— కోర్టుల్లో కేసులు పెట్టడము నిలిపి వేశారు కోర్టులలో నమ్మకంలేకనా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— ఈ ప్రశ్నకు సమాధానం చెప్పవలసిన అవసరం లేదనుకుంటాను.

SRI C. V K. RAO:— 1951 లో 7 నుంచి 1953 లో 237 వరకు డ్రైవర్ లైసెన్సులు సస్పెండు అయాయని చెప్తున్నారు. దీనికి కారణం గవర్న్మెంటువారి Prohibition Policy కాదా అని అడుగు తున్నాను ?

THE HON. SRI N. SANJEEVA REDDI:-Prohibition అనుభవం నాకులేదు. Prohibition కారణంగా accidents జరుగుతున్నాయని చెప్పలేము. Drivers కూడా మంచివాళ్లే. బహుశా rash driving వల్ల accidents ఎక్కువగా జరుగుతూవుంటాయి. Overload అటువంటివి control చెయ్యడానికి తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నాము.

SRI M. VEERABHADRAM:— డ్రైవర్ల లైసెన్సులు సస్పెండు చెయ్యడంలో overload కు సంబధించిన కేసులెన్ని ?

THE HON. SRI N. SANJEEVA REDDI: మొత్తం కేసులు 237 అని యిచ్చారు. ఇందులో ప్రత్యేకంగా overload కు సంబంధించిన వెన్నో తెలుసుకోవాలంటే వేరుగా ప్రశ్న వెయ్యాలి.

SRI P SYAMASUNDARA RAO:—Overload అనేదికూడా యజమానులయొక్క ప్రోత్సాహంవల్లనే జరుగుతున్నదన్న విషయం మంత్రి గారికి తెలుసా ?

THE HON. SRI N. SANJEEVA REDDI: — బస్సులను కూడా సస్పెండు చేస్తారని యీ ప్రశ్న వేసినవారికి తెలుసుననుకుంటాను.

SRI M. KUNE RAO:— అధ్యక్షా! ఈ overloading ను ప్రోత్సహించేది బస్ యజమానులే అని ప్రభుత్వానికి తెలుసా? Over-load చేస్తే బస్ యజమానులను వదలి పెట్టి driver యొక్క conductor యొక్క Licence లు Cancel చేయడం, మొదలైనటువంటివి జరుగు తున్నవి. అలా కాకుండా యజమానుల ప్రోత్సాహంవల్లనే ఈ over-load అనేది జరుగుతోంది కాబట్టి, బస్ యజమానులపైనకూడా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI :— బస్‌ను తిరగకుండా suspend చేసినట్లయితే నష్టపడేవాళ్ళు Owners మాత్రమే. overload వల్ల లాభంపొందేవాళ్లూ బస్ యజమానులే. ఆ overload బస్ యజమానుల ప్రోత్సాహంవల్ల driver, conductor చేసినా అప్పుడు మాత్రం Owner లేకుండా మాత్రం overload వీళ్లిద్దరూ కలిసి చేయడం జరుగుతోంది. కొన్నిచోట్ల బస్ యజమానులకు తెలియకుండా overload చేయడం జరుగుతుంది. అందువల్ల Owner ఆ Overload సంగతి మాకు తెలీకుండా జరిగింది అంటూంటారు అందుచేత overload చేసినప్పుడు driver, conductor కూడా దీనికి responsible అవుతారు.

SRI M HANUMANTHA RAO:— అధ్యక్షా! ఈ overload ను బస్ యజమానులు ప్రోత్సహించినా, drivers యొక్క, conductors యొక్క Licences cancel చేయడం, వారిని suspend చేయడం జరుగు తోంది. Owners ప్రోత్సాహంవల్ల జరిగినా వీరిని suspend చేయడం ఎందుకు? కనీసం Overload Cases లోనైనా వారి లైసెన్సులను రద్దు చేయకుండా చూస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— Overload చేసినప్పుడు driver, conductor ఉంటారు. అందుచేత యజమానులు ప్రోత్సహించినా, వాళ్లది కొంత responsibility ఉంటుంది యజమానులు మాకు తెలీదు, వాళ్లే overload చేశారు అంటారు. వీళ్లేమో బస్ యజమానులు overload చేయమన్నారు, అంటారు. ఇద్దరిలో ఎవర్ని నమ్మాలో తెలీకుండా ఉంటున్నది. అందుచేత బస్ యజమానులని, drivers, conductors ను కూడా విచారించవలసి వస్తోంది.

SRI K KRISHNA RAO :— అయ్యా ఇది నెల్లూరు జిల్లాలోనే ఇంత ఎక్కువ increase అయిందా, ఇలాగే అన్ని జిల్లాల్లోకూడా ఇలాంటి కేసులు increase అయ్యాయాఅండి?

THE HON. SRI N. SANJEEVA REDDI :— ఒక నెల్లూరుజిల్లా గురించే మీరు ప్రశ్న వేశారుకాబట్టి ఆ నెల్లూరుజిల్లాగురించే ఆ సమాచారం తెప్పించాను. ఇంకా ఇతర జిల్లాలవిషయం కావాలంటే ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే చెప్తాను. ప్రత్యేకంగా ప్రశ్న వేస్తే ఈ State అంతటునుంచీ కూడా సమాచారం తెప్పించుతాను.

SRI M. BAPAIAH CHOWDARY:-- అధ్యక్షా ! ఇప్పుడు బస్‌ను overload చేసినప్పుడు, బస్‌ను ఆ route లో తిరగకుండా suspend చేసి, వేరే ఇంకొకరికి ఆ route లో బస్ నడుపుకోడానికి ప్రభుత్వం ఒప్పుకుంటున్నారు. అలాచేస్తే suspend అయిన బస్ యజమానికి నష్టం కాదా ? అలా ఎందుకు చేస్తున్నారు ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— బస్‌ను suspend చేసిన కాలంలో ప్రయాణీకులకు ప్రయాణ సౌకర్యములు లేక చాలా యిబ్బంది పడుతున్నందువల్ల వేరే యింకొకరిని బస్ నడుపుకో నివ్వవలసి వస్తోంది. Bus overload చేస్తే బస్‌ను 2 నెలలో, 3 నెలలో కొంత కాలం suspend చేసినట్లైతే దానివల్ల యజమానులకు వచ్చేలాభం ఉండదు. కాని ప్రయాణీకులకు మాత్రం యిబ్బంది కల్గుతోంది. అందువల్ల బస్‌ను suspend చేయకుండా ఇంకోవిధంగా బస్ వారిని శిక్షించేందుకు కొత్త విధానాన్ని గురించి గుంటూరు R. T. O దగ్గరనుంచి, నెల్లూరు R. T. O దగ్గరనుంచి సూచనలు వచ్చాయి. అవి ఏమిటంటే బస్ overload చేసినట్లయితే ఆబస్‌ను తిరగకుండా 4, రోజులో 5 రోజులో suspend చేసి 500 రూపాయలు fine విధించడం పద్ధతిని వారు సూచించారు. ఆ సూచనలను అమలు జరిపే విషయమై ఆలోచిస్తున్నాము.

SRI K. SUBBA REDDI:— ఇప్పుడు మీరు చెప్పే సూచనలు ఎప్పుడు అమలులోకి వస్తారో చెప్పగలరా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— మీరూ నేనూ బ్రతికుండగానే.

SRI P. PUNDARIKAKSHA CHARYULU :— శివశంకర రెడ్డిగారు ఇందాక ఒక ప్రశ్న అడిగారు. అదేమిటంటే Police వారిపైన appeal వేశామన్నారు. దానిమీద ఏమి జరిగిందో జవాబులో తెలుపలేదు. అది యిప్పుడు తెలియ జేస్తారా ?

THE HON. SRI N SANJEEVA REDDI :— P. S. P పైన అయితే D. I. G కి, D. I. G పైన అయితే I. G కి, I. G మీద ప్రభుత్వం దగ్గరకు పంపుకోవాలి ఈ విషయమై ప్రత్యేక ప్రశ్న అడిగితే బాగుంటుందికాని ఉప ప్రశ్న అడిగితే ఎలాగ ?

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— Over load చేసినందువల్ల ఒక బస్‌ను suspend చేస్తే ఆ బస్ యజమానే యింకొక బస్‌ను ఆ route లో నడుపుకోనిస్తున్నారు. అలా చేస్తే ఆ యజమానికి బస్‌ను suspend చేసినందువల్ల వచ్చే నష్టమేమీ ఉండదు. ఈ విషయం మీ దృష్టికి వచ్చిందా ? అందుచేత ఈ విషయం ఆలోచించి అలా జరగకుండా చేయడానికి ప్రయత్నిస్తారా ?

THE HON. SRI N SANJEEVA REDDI :— ఇది నా దృష్టికి రాలేదు. వాస్తవానికి అలా ఇంకొక బస్‌ను ఆ యజమానినే నడుపుకోనిస్తే అది నిజంగా పొరబాటే. అలా చేస్తే వాళ్ళకు ఆ బస్ రిపైర్సు చేసుకోటానికి time యిచ్చినట్లవుతుంది. ఇలా కాకుండా 4, 5, రోజులు బస్‌ను suspend చేసి, 500 రూపాయలు Fine వేస్తే బాగుంటుందని ఒక సలహా వచ్చింది. అలా చేయడానికి ఆలోచనలు చేస్తున్నాము.

352 Q. — SRI G YALLAMANDA REDDI :- Will the Hon. the Minister for Land Revenue be pleased to state :

(a) whether the Village Munsiffs and Karnams in taken - over estate villages after 1949, do the same work as the Government Village Munsiffs and Karnams ;

(b) if so, whether they are paid the same salaries as in the Government villages ; and

(c) if not, why ?

20 th March 1954]

THE HON. SRI K KOTI REDDI :—

(*a*) The village officers in the Estates taken over by the Government have to do the same work as the village officers in the ryotwari areas.

(*b*) *and* (*c*):- The village officers of the Estates taken over by the Government are of two categories :

(i) Village officers employed by the landholders in the administration of the estates immediately before the notified dates and retained by the Government under section 60 (2) of the Abolition Act; and

(ii) Village officers borne on the Proprietory Estates Village Service Establishment.

The village officers referred to in category (i) are paid at the rates at which they were paid by the landholders. The Village Officers in category (ii) are paid at the Proprietory Estates Village Service scales of pay. The village officers in the Estates taken over by the Government are also paid commission for the collections made by them under section 3 (4) of the Madras Estates Land (Reduction of Rent) Act, 1947 (Madras Act. XXX of 1947) and section 55 (1) of the Madras Estates (Abolition and Conversion into Ryotwari) Act, 1948 (Madras Act. XXVI of 1948).

The question whether their salaries should be refixed at the rates paid to the bulk of the village officers in the ryotwari areas is now under the consideration of the Government.

మొదటి ప్రశ్నకు జవాబు : రైత్వారీ గ్రామాలలోని Village officers చేసే పనే Popriętory estates లోని Village Officers కూడా చేస్తారు.

B and C కి జవాబు : గవర్నమెంట్ స్వాధీనం చేసుకున్న Proprietory estates లోని Village Officers లో 2 catagories ఉన్నాయి. ఒక కేటగిరీ మొట్ట మొదట, Estate abolition కు ముందు, Estates లో Land holders వారి స్వంతపనుల కోసమని వేసుకున్నారు. Estates ను స్వాధీనం చేసుకున్న తరువాత గవర్న

మెంట్, ఇదివరలో Land holders యిచ్చిన జీతమే యిస్తున్నారు. వీరి జీతాలకీ, రైత్వారీ గ్రామాలలోవుండే Village Officers జీతాలకు కొంచెం భేదం ఉంది.

తరువాత 2వ Catagory క్రిందకు వచ్చేవారు Estates లో Village Establishments లో ఉండి, ఆ Estates ను గవర్నమెంటు స్వాధీనం చేసుకున్న తరువాత వారు గవర్నమెంట్ సర్వీసులోకి వచ్చిన తరువాత వారికి జీతము, వారు Collect చేసిన మొత్తముకు Commission కూడా యివ్వబడుతోంది. రైత్వారీ గ్రామములలోని Village Officers జీతాలకు, ఈ Village Officers జీతాలకు కొంచెం భేదముంది. రైత్వారీ గ్రామాలలోనున్న Village Officers కు యిచ్చే జీతాలే వీరికి కూడా యివ్వడానికి ఆలోచన చేస్తున్నాము.

SRI P. VENKATASWAMY REDDI:— ఈ Estates ను Estates Abolition Act క్రింద గవర్నమెంటు స్వాధీనం చేసుకొని 4 సంవత్సరములైనాకూడా ఆ Estates లోని Village Officers కు, రైత్వారీ గ్రామాలలోని Village Officers కు యిచ్చే జీతాలుతో సమానం ఎందుకు చేయలేదో మంత్రిగారు సెలవిస్తారా ? మరిన్ని యిందుపై అనేక విజ్ఞప్తులు వచ్చిన్ని యింత ఆలస్యం జరుగుటకు కారణము సెలవిస్తారా ?

THE HON SRI K. KOTI REDDI:— 5 సంవత్సరములనాటి సంగతేమో నిజంగా నాకు తెలీదుకాని, నాకు తెలిసినంతవరకు చెప్తాను. నేను మొన్న ఆ మధ్య Venkatagiri మొదలైన ప్రాంతాల్లో పర్యటించి ఆ ప్రదేశాలలో అన్ని విషయాలను పరిశీలించాను. ఈ విషయమై ఆలోచన చేస్తాము.

SRI B. KRISHNAMURTHI RAO:— 5 సంవత్సరాల క్రిందట వున్నటువంటి ఈ జీతాల విషయం మంత్రిగారు తెలీదన్నారు చాలా బాగుంది. అసలు రాష్ట్రంలో ఏఏ జమీందారీలు ఎప్పుడెప్పుడు స్వాధీనం చేసుకోబడ్డాయో అప్పటినుంచి ఈ రోజువరకు ఆయా జమీందారీలలోని Village officers కు రైత్వారీ గ్రామాలలోని Village officers తో సమంగా జీతాలను యివ్వడానికి మంత్రిగారు ఉత్తర్వులను జారీ చేస్తారా?

20 th March 1954]

THE HON. SRI K. KOTI REDDI:— 5 సంవత్సరాలనాటి సంగతి తేలీదు. కాని యిప్పుడు తెలిస్తున్నంతవరకు చెప్పున్నాను. రైత్వారీ గ్రామాలలోఉండే Village Officers కు, Proprietory Estates లో ఉండే Village Officers యొక్క జీతాలకంటే ఎక్కువే. Estates లో ఉండే Village Officers యొక్క జీతాలు హెచ్చు చేయవలసిన అవసరంఉంది. జమీందారీ ప్రాంతాలలో కొంత area కు ఒక Village Officers ఉంటారు. కొంచెం ఆలశ్యం అయింది. రైత్వారీ గ్రామాలలోని Village Officers ఒక్కొక్క గ్రామానికే ఉంటూ ఉంటారు. ఇంక ఏ మాత్రం ఆలశ్యం జరగకుండా ఈ విషయమై ఆలోచన చేస్తాము.

SRI K GOVINDA RAO :— ఇప్పుడు Revenue మంత్రిగారు ఏదో ఆలోచన చేస్తామంటున్నారు. ఆ ఆలోచన ఏమిటో నాకు బోధపడడం లేదు. చేసే పనేమిటో చెప్పలేదు. 2 వైపులనుంచి ఆలోచించాలన్నారు. అదేమిటో తెలియజేస్తారా ?

THE HON. SRI K. KOTI REDDI :— రైత్వారీ గ్రామాలలోని Village officers జీతాలతో సమంగా ఉండేటట్లు Proprietory Estates లోని Village officers యొక్క జీతాలను హెచ్చు చేయడమనేది.

SRI V. RAMA RAO :— కొన్ని గ్రామాలలో అదనముగావున్న వారిని తీసికోక పోవచ్చును. అలాంటి వాండ్లకు నష్టపరిహారముయిచ్చే ఏర్పాట్లు ఆలోచిస్తారా ?

THE HON. SRI K. KOTI REDDI :— నష్టపరిహారము యివ్వబోతే దానికి అంతువుండదు. వారికి శాశ్వతమైన హక్కు వుంటుంది. నష్టపరిహారము యివ్వడానికి వీలుండదు.

SRI P. RAMA RAO :— యీ Estates గవర్నమెంటు స్వాధీనమైన తర్వాత గ్రామాధికార్లు అక్కడ పన్నులు వసూలు చేసినందుకుగాను ప్రత్యేకంగా ఏమైన Bonus యిస్తారా?

THE HON. SRI K. KOTI REDDI :— Bonus కాదు. వాండ్లు Collection చేసిన మొత్తానికి Commission వస్తుంది.

SRI G. C. KONDAIAH :— 5 సంవత్సరాలైంది. Orders రావటానికి ఇంక 5 సంవత్సరములు తీసుకుంటారా ?

THE HON. SRI K. KOTI REDDI :— ఇప్పుడు ఎలా చెప్పగలను. తీర్మానము చేసిన తర్వాత మీకే తెలుస్తుంది.

SRI M. NARAYANA SWAMY :— రైతువారి Officers కున్న Estate Offcers కున్న జీతాలలో difference వుంది. ఆ మొత్తం ఎంతో చెప్తారా ?

THE HON. SRI K. KOTI REDDI :— Estate Offcers కు 11 రూపాయలు రైతువారీ Officers కు కరణాలకు 18 రూపాయలు వెట్టికు 17 రూపాయలు యిస్తున్నాము.

SRI K. KRISHNA RAO:— కొన్ని జమీందారీ గ్రామాలలో గ్రామాధికార్లకు వారు వసూలు చేసిన పన్నుపై కమీషన్ యిచ్చే పద్ధతివుంది జమీందారీలు abolish అయిన తర్వాత Rent Reductions Act అమలుకు వచ్చినవెనుక Land tax తగ్గి పోయింది. కనుక వాండ్లకు వచ్చే Commission కూడ తగ్గిపోయింది కనుక యీ తగ్గిపోయిన దానికేమైన ప్రభుత్వము యీ లోటును యివ్వడానికి ఆలోచిస్తుందా ?

THE HON. SRI K. KOTI REDDI :— ఆలోచన చేస్తాము. వాండ్లకు రైతువారి జీతాలు యివ్వడానికి ఆలోచనలో వుందని చెప్పినాను.

SRI R. SIDDANA GOWD — అధ్యక్షా యీ 5 సంవత్సరాలుగా జీతాలు యివ్వక పోవటమువల్లగాని జీతాలు తక్కువగా యివ్వడమువల్లగాని Proprietory గ్రామాలలోని Village Officers వసూలుముగా రైతులను బాధపెట్టి డబ్బు తీసుకోకుండా ప్రభుత్వము హామీ యిస్తారా ?

THE HON. SRI K. KOTI REDDI :— Village Officers ఎవరైన illegal గా తీసికొన్నట్లు గౌరవ సభ్యుడు తెలిపినట్లైతే విచారించుతాము.

20 th March 1954]

Grant for the uplift of Agency Tribes.

*353 Q.—SRI Y. V. KRISHNA RAO:— Will the Hon. the Minister for Finance and Law be pleased to state:

(*a*) whether the Government received any representation from 42 M. L. As. that the Andhra Government should request the Government of India for an annual grant of Rupees one crore for the uplift of the agency tribes and the development of the agency areas under article 275 of the Constitution; and

(*b*) if so, the action taken by the Government?

THE HON. SRI T. VISWANATHAM:—

(a) Yes, Sir.

(b) The matter is being taken up with the Government of India.

మొదటి భాగానికి representation వచ్చింది. రెండవ భాగానికి Government of India వారికి తెలియజేయడము జరిగింది.

SRI Y. V. KRISHNA RAO :— India Government కు ఆంధ్ర గవర్నమెంటులోని విషయములు వ్రాసినందుకు చాలా సంతోషము. యీ కోటి రూపాయలు వస్తాయనే ఆశవుందా?

THE HON. SRI T. VISWANATHAM :— కోటి రూపాయల్లు వచ్చిన రాకపోయిన కొంతవరకు Substantial గా వస్తుందని నమ్మకము ఉంది.

SRI Y. V. KRISHNA RAO:— 1953-54 లో యిండియా గవర్నమెంటునుండి శాంక్షన్ అయిన 8 లక్షల 50 వేలులో ఇప్పటికి ఎంత ఖర్చయిందో ఎంత మిగిలిందో చెప్పగలరా?

THE HON. SRI T. VISWANATHAM :— అది Budget లో వస్తుంది. చాల భాగము ఖర్చు అయింది. ఖర్చుగాని భాగము కొంచెము మిగిలివుంటుంది.

Removal of Untouchability.

*354 Q.—SRI B APPALASWAMY:— Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

(a) the amount proposed to be given by the Government of India to the State Government for the removal of untouchability;

(b) the State aid proposed for the removal of untouchability;

(c) the non-official organisations to be entrusted for the work?

(d) the programmes and schemes of the removal of untouchability;

(e) the instructions received from the Centre in respect of distribution of the grant through the non-official organisations; and

(f) when the work of the schemes will be commenced?

THE HON SRI D. SANJIVAYYA:—

(a) and (b): Out of an allotment of Rs. 3 lakhs by the Government of India to the Composite Madras State, the share of this Government has been fixed at Rs. 95, 500/—. The State has to meet an equivalent amount to earn Government of India grant.

(c), (d) and (f): — The scheme and the programme called for from the Director of Harijan welfare are awaited.

(e) A copy of the instructions* received from the Government of India is placed on the table of the House.

[*Vide Appendix II, on Page 104 infra.]

20 th March 1954]

Uplift of Harijans in the State.

*364 Q.— SRI P. VENKATA SUBBIAH:—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

(a) whether the Union Government have sanctioned financial help for the uplift of the Harijans in the State; and

(b) if so, the amount sanctioned and how the Government propose to utilise the amount?

THE HON. SRI D SANJIVAYYA:—

(a) Yes, Sir.

(b) The Government of India sanctioned Rs. 3 lakhs as half grant to Composite State of which this Government's share has been fixed as Rs. 95,500/— on the population basis. This grant will be utilised on schemes which will be drawn by the Director of Harijan welfare for the remaval of untouchability through the agency of approved non-official organisations engaged in doing social welfare work amongst the Scheduled Castes.

Q. 354 and 364 యించుమించు ఒకే విషయాన్ని గురించి ప్రశ్నలు *Q. 354కు సమాధానము 1,2 భాగాలకు -ఉమ్మడి రాష్ట్రానికి 3 లక్షల రూపాయలు. మనభాగానికి 95 వేల 5 వందలరూపాయలు. యీ మొత్తాన్ని ఏ విధముగ ఖర్చు పెట్టే విషయాన్ని గురించి కొన్ని సూచనలు అప్పుడే భారత ప్రభుత్వానికి పంపబడినాయి. ఏవిధంగా ఖర్చు పెట్టాలనే Information ఇప్పుడు Table మీద ఉంచబడింది. 364వ ప్రశ్న మొదటి భాగానికి అవును అని వుంది. రెండవ భాగానికి ఉమ్మడి రాష్ట్రానికి 3 లక్షలు, మనకు 95 వేల 5 వందలు. దీనిని గురించి భారత ప్రభుత్వానికి వ్రాశాము. ఆలస్యముజరిగినా ఇంకకొంచెము వ్యవధి యివ్వమని వ్రాశాము.

SRI G SIVASANKARA REDDY:— దీనిలో "a portion of this grant may also be utilised for the digging of drinking water wells for scheduled castes in rural areas where they are

badly needed" అనివుంది. కాని Harijan welfare Officer దగ్గరకు వెళ్లితే నాకు తెలియదు Revenue Department Officials దగ్గర వెళ్లండి అంటాడు. వారి దగ్గరకు వెళ్లితే ఆ జవాబ్దారీ మంది కాదు District Board Special Officers దగ్గరకు వెళ్లండి, అంటాడు. Dt. Bd. Special Officer గారు stringency of funds వల్ల సాధ్యము లేదన్నారు. కావున హరిజనుల త్రాగునీటి బావులను గురించి ఖచ్చితముగా శ్రద్ధ తీసుకుంటారా ?

THE HON SRI D. SANJIVAYYA :— హరిజనులకు కేవలము వాండ్ల కనీస అవసరాలకుగాను ప్రత్యేకంగా ఒక హరిజన Welfare Department ఏర్పాటు చేశాము. ఏ సందర్భములోనైనా వాండ్లకు చేత గానప్పుడు యీ డబ్బును వినియోగించడానికి ప్రయత్నము చేస్తాము.

SRI M. HANUMANTHA RAO:— Government of India వారికి కొన్ని సూచనలు పంపామని అన్నారు. యిందులో Private Organisations ద్వారా యీ నిర్వహించవలచిన ప్రణాళికలు కూడా వున్నాయా ?

THE HON. SRI D. SANJIVAYYA :— Non - official Organisations కు ఎంత మొత్తము యిస్తారో దానిలో 20 వ శాతము Public Contributions ద్వారా realise చేయాలి. ఇంతవరకు అట్టి సంస్థలు రాలేదు.

SRI G. C. KONDAIAH:— యీ హరిజనుల బావుల విషయంలో వాటిని చాల కాలము క్రింద త్రవ్వించినారు. వర్షాలులేని కారణాలవల్ల నీరు బాత్తిగా లేకుండ పోయింది. ఆ బావులను ఇంక లోనికి త్రవ్వడము కాకుండ పాతబావి వున్నది కాబట్టి ఇంకొక బావి త్రవ్వడానికి వీలులే దంటారు. యీ బావులను పూడ్చడానికి దండుగకు డబ్బుఖర్చు చేయాలి కనుక నీళ్ళులేని ప్రదేశములలో బావులు త్రవ్వించడానికి ప్రభుత్వము వారు పూనుకుంటారా ?

THE HON. SRI D. SANJIVAYYA :— నేను స్వయంగా గ్రామాలకు వెళ్లి ప్రత్యేకంగా ఎండిపోయిన బావులను చూచాను. ఎప్పటికప్పుడు Harijan welfare officer కున్ను Deputy Colletor కున్ను instructions యిస్తూ వచ్చాను. ఇంక 6 అడుగుల లోతు

త్రవ్వించితే పుష్కలంగా ఎండకాలము కాని కరువు లేకుండ నీళ్లు వుండ డానికి అవకాశముంటుందని చెప్పినాను. అటువంటిది జరుగనట్లైతే నా దృష్టికి తెస్తే తప్పకుండ చర్య తీసుకుంటాను.

SRI G. RAMA RAO :— Propaganda కు డబ్బు ప్రత్యేకించా మంటున్నారు. అనేకరకాలుగా పంచాయతీబోర్డు జనరలు యెన్నికల సందర్భములో అన్ని పార్టీలవారు తగినంత ప్రచారం చేసుకుంటున్నారు. కాబట్టి దానికి ధన వ్యయము అవసరం లేదనుకుంటాను. Concrete గా సహాయం scholarhips, wells, house sites కు డబ్బు ఉపయోగించ డానికి మాత్రమే ఉపయోగిస్తారా ?

THE HON SRI D. SANJIVAYYA :— దానిలో ఏమిటున్న దంటే Part-A States లో ప్రోపగాండ చెయ్యమనిగాని Part-C States లో కాదు. చెయ్యవలసినది పొలిటికలు ప్రోపగాండా కాదు. హారిజనులకు ఇతరులకు పరస్పర సహకారం నిమిత్తము జాతి మత కుల విచక్షణ లేకుండా చేసే దానికి ఏర్పడిన ప్రోపగాండా కావాలి.

SRI L. LAKSHMANA DAS :— హారిజనుల విషయంలో వారికి గాను నూతులు త్రవ్వించే స్కీము ఏదైనా ప్రభుత్వానికి ఉన్నదా? హారిజనులకు కో-ఆపరేటివు సంఘాలను స్థాపించడానికి ఏమైనా అవకాశ ములు ఉన్నవా?

THE HON. SRI D. SANJIVAYYA :— హారిజనులకు వెల్ఫేరు డిపార్టుమెంటు వారు సహాయము చేస్తున్నారు. ప్రత్యేకముగా సహకార సంఘములు స్థాపించవలసిన అవసరంలేదు. వారికి ఫీల్డులేబరు సొసైటీలు ఉన్నవి. ఇంకా ఏమైనా కావలసివస్తే డిపార్టుమెంటు చూస్తుంది.

SRI K. MALAKONDAYYA :— మంత్రిగారు కొన్ని స్కీములు కేంద్ర ప్రభుత్వానికి పంపించారని చెప్తున్నారు. ఇప్పుడే ఎండాకాలంగా ఉంది. కేంద్రప్రభుత్వ ఉత్తర్వులు ఎంతకాలానికోగాని రావు. కాబట్టి అప్పుడు బావులు త్రవ్వించినా ఉపయోగము ఉండదు.

THE HON. SRI D. SANJIVAYYA :— బావులకు సంబంధించి నదికాదు ఈ ప్రశ్న. మీరు ఈ ప్రశ్న వేస్తే ఏమి చెప్పాలో నాకు ఏమీ అర్థము కావడంలేదు.

[20 th March 1954

House rent allowance to teachers of Secondary and Elementary Schools.

*355 Q. – SRI K KRISHNA RAO :— Will the Hon. the Minister for Education and Industries be pleased to state:

(a) whether there is any house rent allowance given to teachers in Secondary and Elementary Schools under Local Boards, Municipalities; and

(b) if so, at what rates they are now paid under rules ?

THE HON SRI S B P PATTABHIRAMA RAO :

(a) Yes.

(b) A statement* is placed on the Table of the House.

SRI K KRISHNA RAO:— గవర్నమెంటు స్కూళ్ళ వాచర్లకు ఎలిమెంటరీ, Aided & Dt. Board. స్కూలు టీచర్లకు ఇచ్చే ఇంటిఅద్దె అలవెన్సులలో ఎందుకు తేడా ఉన్నది ?

THE HON. SRI S B. P PATTABHIRAMA RAO :— ఈ ఇంటి అద్దెల విషయమై ప్రత్యేకగ్రాంటు ప్రభుత్వం ఇవ్వడం లేదు. అద్దెలు జిల్లాబోర్డువారు మాత్రం ఇస్తున్నారు.

SRI K. RAJAGOPALA RAO:- కొన్ని మునిసిపాలిటీలలో ఇస్తున్నారు.

THE HON SRI S B P. PATTABHIRAMA RAO :- ఇవి జిల్లాబోర్డులకు, మునిసిపాలిటీలకు సంబంధించినది. గవర్నమెంటు స్కూళ్ళకు సంబంధించినది కాదు. కొన్నిజిల్లాబోర్డులలోను పట్టణాల్లోను ఇస్తున్నట్లు కనబడుతుంది.

Panchayat Board Executive Officers.

*356 Q. - SRI S VEMAYYA:—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state:

(a) The number of Panchayat Board Executive Officers who are in waiting list after training:

[* Vide Appendix III, on Page 113 infra.]

20 th March 1954] [Sri S. Vemayya]

(*b*) The number of Harijan candidates out of them; and

(*c*) How long they have been in the waiting list ?

THE HON. SRI P. THIMMA REDDI :

(a) Thirty one.

(b) Four.

(c) From 22nd June, 1948.

పంచాయతీ ట్రైనింగు అయి waiting list లో 31 మంది ఉన్నారు. అందులో 4 హరిజనులు, 1948 జూనునుండి waiting list లో ఉన్నారు.

SRI S NARAYANAPPA :— పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల ఒకలిస్టు ఉన్నదని ఇప్పుడు మంత్రిగారు శలవిచ్చేరు. ఈ లిస్టును కంప్లీటు చేసినతర్వాత ఏపద్ధతి అవలంబించుతారు? విశదము చేస్తారా ?

THE HON SRI P. THIMMA REDDI :— ఈ లిస్టు ఉందికాబట్టి ఇది పూర్తి అయ్యేవరకు వేరే తయారు చెయ్యడానికి వీలులేదు. జిల్లాల వారీగా ఉండదు.

SRI D RAMABRAHMAM:— ఎగ్జిక్యూటివు ఆఫీసర్లకు మినిమము క్వాలిఫికేషను ఏమిటి, 31 మంది ట్రైనింగుఅయి Waiting List లో ఉన్నట్లు శలవిచ్చేరు. 7,8 సంవత్సరాలు సర్వీసు కల్గినవారికి డిప్యూటీ పంచాయితీ ఆఫీసర్లగా ప్రమోటుచేసి ఈ Waiting List లో వారికి ప్రాధాన్యము చెయ్యవచ్చును కదా !

THE HON SRI P. THIMMA REDDI : అర్హత ఉన్నవారికి ఇస్తాము.

SRI S. VENKATA RAO:— నలుగురు హరిజనులు Waiting Lsit లో ఉన్నారన్నారు. ఈ 4 గురి తరువాత ట్రైనింగు అయినవారిని ఎగ్జిక్యూటివు ఆఫీసర్లగా appoint చేశారా?

THE HON. SRI P. THIMMA REDDI:— తరువాత ఎవరూ ట్రైనింగు కాలేదు.

SRI P. PUNDARIKAKSHA CHARYULU :— ట్రైనీగా అయిన వారు otherwise గా ఎంప్లాయి అయివున్నారా? unemployed గా ఉన్నారా ?

THE HON SRI P. THIMMA RFDDI :— Unemployed గా లేర నుకుంటాను. ఎప్పుడెప్పుడు ఉద్యోగాలు దొరికితే వారివారిని వారు పోతు న్నారు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— 1948 నుండి 25 మంది అని చెప్పేరు. అంతకుముందు 3 లిస్టులు ఉంటే వాటిని రద్దు చేసినాము అన్నారు. వారంతా Fully Qualified వారే అని శంకరరెడ్డిగారు మంత్రిగాఉన్నప్పుడు చెప్పేరు. ఇప్పుడు ఆ Old List చూసి reconsider చేస్తారా ?

THE HON SRI P THIMMA REDDI :— ఈ లిస్టులు మాగుంతర ములకు సరిపోయేటట్లు తయారు చేశారు. కాబట్టి అది రద్దుచేసి క్రొత్తగా Waiting List తయారు చెయ్యడం జరిగింది. ప్రత్యేకముగా పాత లిస్టులు reconsider చెయ్యవలసిన అవసరం ఇప్పుడు లేదు.

SRI R. VENKATA JAGGA RAO :— ఈ Executive Officer లకు ప్రెసిడెంటులకు సరిపోకుండావుంది. పెత్తనం తమదంటే తమదని తగవులాడుకుంటున్నారు. కాబట్టి ప్రభుత్వంవారు ప్రెసిడెంటులకు ఎక్కువ అధికారములు ఉండేటట్లు చేస్తారా ?

THE HON SRI P. THIMMA REDDI :— ప్రెసిడెంటులకు అధికా రములు చాలాతక్కువగా ఉన్నవి అంటున్నారు. పీటీలోనే ప్రతిపక్షం తగవులు తంటాలుగావుంది ఇంక ఎగ్జిక్యూటివు ఆఫీసర్ల అధికారాలు తగ్గిస్తే అంతంతమాత్రంగానే వ్యవహారాలు ఉంటవి. కాబట్టి ఆ ఆఫీసర్ల అధికారములు తగ్గించనక్కరలేదు. లోపములుఏవైనా ఎక్కడైనాఉంటే వాటిని సరిపెట్టడానికి ప్రభుత్వం సిద్ధముగాఉంది.

SRI V. SRI KRISHNA :— ఈ డిప్యూటీ పంచాయతీ ఆఫీసర్ల, ఎగ్జిక్యూటివు ఆఫీసరు ఉద్యోగములు ఆశ్రితులకు, బంధువులకు ఇచ్చే విధముగాఉంది. కొన్ని పంచాయితీలకు రు. 14000/- ఆదాయం వస్తే రు. 8000/లు ఖర్చుఅగుచున్నది. కాబట్టి ఈఆఫీసర్లనుతీసివేసి వారికి వేరే ఉద్యోగాలు చూడవచ్చును.

THE HON. SRI P. THIMMA REDDI:— అలాంటి ప్రయత్నంలోనే ఉన్నాము గాని అపోజిషను పార్టీ అపోజు చెయ్యవచ్చును. వారు సహాయపడితే చేసేదానికి మేము సిద్ధముగా ఉన్నాము. రు. 14000/- వస్తే రు. 8000/- ఖర్చు అవుతోందన్నారు. అయితే ఈ ఎగ్జిక్యూటివు ఆఫీసర్లను తీసివేస్తే ఇంకా ఎక్కువ నష్టము రావచ్చును.

SRI K GOVINDA RAO :— ఈ waiting list లో అనర్హులు కొంతమంది ఉన్నారు వారిని తీసివెయ్యడానికి ఏమైనా చర్య తీసుకుంటారా ? ప్రభుత్వదృష్టికి ఆఫీసర్ల గురించి కంప్లయింట్లు వచ్చినప్పుడు ప్రభుత్వం ఏమైనా చేస్తుందా?

THE HON. SRI P THIMMA REDDI :— నేరము చేసినాడని చెప్పి రుజువు వచ్చినవారిని కొంతమందిని నేను తీసివేయడం జరిగింది. రుజువు కానప్పుడు ఏమీ చెయ్యడానికి అవకాశం ఉండదు. రుజువు కానప్పుడు వారిని కనబడకుండా కూని చెయ్యడానికి అవకాశము ఎక్కడా ఉండదు.

SRI. G. BAPANAYYA :- అధ్యక్షా ఇప్పుడు 31 మంది వెయిటింగు లిస్టులో వున్నారని చెప్పారు. మూడు రకాలగు లిస్టు తయారైంది అని చెప్పారు కొత్త బోర్డులు constitute చేసి వాండ్లకు ఉద్యోగాలు ఇచ్చేందుకు ఆలోచిస్తుందా ?

THE HON. SRI P. THIMMA REDDI :— ప్రభుత్వం వారు కొన్ని, ప్రతిపక్షం వారు కొన్ని బోర్డులను ఏర్పాటు చేయాలంటే అది సాధ్యం అయ్యేపని కాదు. దానికి కొన్ని హద్దులు వున్నాయి ఎక్కడెక్కడయితే జనసంఖ్యనుబట్టి, ఆదాయాన్నిబట్టి ఎగ్జిక్యూటివు ఆఫీసర్లను వేయడం అగత్యం అవుతుందో అక్కడ వేయడానికి మేము సిద్ధముగా ఉన్నాము.

SRI. G C. KONDAYYA :— ఇంకా తక్కువైనా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను వేస్తూవున్నారు అటువంటి ఆఫీసర్ల పోస్టును రద్దుచేస్తారా ?

THE HON. SRI P THIMMA REDDI :— కొండయ్యగారు చెప్పేది ఆత్మకూరు పంచాయితీబోర్డు విషయము. అచ్చట ప్రసిడెంటు 12 వేలు 20 వేలుకూడా కాజేశాడు. అలాంటిచోట ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను వేయకపోతే ఎలావుంటుంది ?

SRI PRAGADA KOTAIAH :— ఎగ్జిక్యూటివ్ ఆఫసర్ల కోసం పంచాయితీబోర్డులా, లేక బోర్డులకోసం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లా ?

THE HON SRI P THIMMA REDDI :— మెంబరుకే తెలుసును

Extension of Electricity from Chittoor to Palamaner Village etc.

*357 Q.—SRI D RAMABRAHMAM :— Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether there is any proposal to take up the execution of extending the Electricity Scheme from Chittoor to Palamaner and Dandikuppam to Ramakuppam; and if so, when, and

(b) whether there is any proposal to prohibit the collection of voluntary loan contribution offered by the consumers to the Government ?

THE HON SRI N SANJEEVA REDDI —

(a) The matter is under consideration.

(b) The Government have since cancelled their orders regarding the voluntary loan contributions scheme. Where, however the porspective consumers offer loan contributions voluntarily to meet the full cost of an electricity extension scheme or service connection, that scheme or service connection will be taken up for execution under top priority.

(a) ప్రభుత్వ ఆలోచనలో ఉంది.

(b) వాలంటరీలోను కంట్రిబ్యూషన్ ప్రభుత్వం రద్దుచేసింది. వెంటనే విద్యుచ్ఛక్తి కావలసివచ్చి డబ్బుయివ్వడానికి ప్రజలు ముందుకు వస్తే ఆలాంటిస్కీములను త్వరగా తీసుకొనడానికి ప్రభుత్వం అంగీకరిస్తుంది.

SRI. B SANKARAYYA :— జనరల్‌గా అడుగుతూవున్నాను. వాలంటరీ కంట్రిబ్యూషన్ రద్దుచేశామన్నారు. ఎవరైన ఇస్తే ఆలోచిస్తామన్నారు. ఇది అర్థం అగుటలేదు.

20th March 1954]

THE HON. SRI N. SANJEEVA REDDI :— కొద్ది మొత్తము మాత్రమే allot చేశాము. ఈ సంవత్సరం హెచ్చు మొత్తం చేశాం. అవసరమైనచోట ఖర్చుపెట్టుతాము. మేము ఖర్చుపెట్టుతూవున్న ఒక కోటి 36 లక్షల రూపాయలేగాక పుణ్యాత్ములు డబ్బు యిస్తామంటే తీసుకొనుటకు సంసిద్ధముగ ఉన్నాము.

SRI D RAMABRAHMAM :— చిత్తూరు జిల్లాలో పలమనేరు తాలూకా చాలా బీదప్రదేశము. ఈ సంవత్సరం దీనికి టాపుప్రయారిటీ యిచ్చి వెంటనే పనులు ప్రారంభించటానికి ప్రయత్నం చేస్తుందా? ఎలక్ట్రిక్ స్టోర్సుఅంతా గుంతకల్లులో వుండడంబట్టి, చిత్తూరుకు రావడానికి యిబ్బందిగావుంది. కాబట్టి ఇచ్చట వేరేస్టోర్సు పెట్టడానికి ప్రయత్నిస్తుందా ?

THE HON SRI N SANJEEVA REDDI:— రామకుప్పం బండారు పల్లి విషయాలు ఆలోచించుచున్నాము. చిత్తూరులో స్టోర్సు పెట్టాలన్నారు. గుంతకల్లులో సెంట్రల్ స్టోర్సు పెట్టుతారు. దానిలోనుంచి ఎక్కడికి సామాగ్రి కావలెనంటే అక్కడికి తీసుకొనిపోతూవుంటారు. ఏ జిల్లాలో పనివుంటుందో అక్కడికి సామాగ్రిని తీసుకొనిపోవుటకు అవకాశం వుంటుంది.

SRI K ADIKESAVALU NAIDU ,— మెట్టూరు స్కీంనుండి మన భాగానికి రావలసిన 3.6 లక్షల కిలోవాట్లు ఏమైనా ఇస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— ప్రత్యేకప్రశ్న వేయవలెనని కోరుతున్నాను

SRI R B. V. SUDARSANA VARMA :— 1948 లో శాంక్షను అయిన చిత్తూరుజిల్లా నగరి స్కీమును యీ సంవత్సరం అమలు జరుపుతారా?

SRI B. KRISHNAMURTHY RAO :— చిత్తూరుజిల్లాకు మెట్టూరు నుంచి విద్యుచ్ఛక్తి సప్లయి చేయబడుచున్నది. మెట్టూరు మన ప్రభుత్వంలోది కాదు మన ప్రభుత్వానికి మద్రాసు ప్రభుత్వానికి సంప్రతింపులు జరుగుతున్నట్లు మంత్రిగారు చెప్పారు. నిర్ణయం జరగడానికి ఎంతకాలం పట్టుతుంది అని అడుగుతున్నాను.

THE HON SRI N. SANJEEVA REDDI :-- సంప్రతింపులు జరుగుతున్నవి. ఎంతకాలం పట్టుతుందో ఎలా చెప్పగలము ? మనము పుచ్చుకునేవారం. ఇచ్చేవారు వారు. పుచ్చుకొనుటకు మనము సిద్ధముగా ఉన్నాము. సంప్రతింపులు ముగించటానికి కృషిచేస్తాము.

SRI H. RAMALINGA REDDI — శ'గుభ'ల్లు సిస్టమునుంచి, ఎమ్మిగనూరు వరకు లైనులు వున్నవి. ఆలూరు తాలూకాలో ఏగ్రామానికి ఎలక్ట్రిసిటీ సప్లయి కాలేదు, ఈ విషయంలో ప్రభుత్వం త్వరలో ఏమైనా చేస్తారా ?

THE HON SRI N. SANJEEVA REDDI :— ఈ విషయంలో వెంటనే జవాబు చెప్పలేకపున్నాను. ఇంకొక ప్రశ్న వేస్తే సరియైన జవాబు యిస్తాను.

Male Nursing Orderly Posts in Kakinada Headquarters Hospital.

* 358 Q. — SRI M. VEERABHADRAM :— Will the Hon the Minister for Planning and Public Health be pleased to state :

(*a*) the number of thoties in Kakinada Headquarters Hospital who have passed 5th Standard and above;

(*b*) the number who applied for male nursing orderly posts;

(*c*) the number provided with the same; and

(*d*) the minimum educational qualifications for the post of Male Nursing Orderly ?

THE HON. SRI D. SANJIVAYYA

(a) one

(b) one

(c) one

(d) The minimum educational qualification prescribed for the post of Male Nursing Orderly is a pass in the 5th Standard in a recognised school.

మొదటి భాగానికి - ఒకటి

రెండవ భాగానికి - ఒకటి

మూడవ భాగానికి - ఒకటి

నాలుగవ భాగానికి మినిమం ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషన్ 5 th standard ప్యాసు in a recognised school.

SRI M. VEERABHADRAM:— రెండు, మూడు భాగాలకు ఒకటి, ఒకటి అన్నారు. వాళ్లు ఎప్పుడు అప్లికేషన్ పెట్టారు? ఎప్పుడు అప్పాయింటు చేశారు?

THE HON SRI. D SANJIVAYYA:— 1945 నుండి పని చేస్తూ వున్నారు.

SRI C. V. K RAO:— దీని పైన ప్రభుత్వం ఏమైన విచారణ జరిపిస్తుందా అని అడుగుతున్నాను.

THE HON SRI D. SANJIVAYYA :— ప్రత్యేక ప్రశ్న వేస్తే చెప్పుతాను.

SRI Y. V. KRISHNA RAO:— Male నర్సులకు, Female నర్సులకు మినిమమ్ Educational Qualifications లో difference ఏమైనా వున్నదా ?

THE HON SRI D. SANJIVAYYA :—నాకు తెలియదు. తెప్పించి చెప్పుతాను.

SRI G. JOSEPH:— ఒంగోలు మిషన్ ఆసుపత్రిలో నర్సింగ్ ట్రయినింగ్ పొందినవారిని గవర్నమెంట్ రికగ్నైజ్ చేయటంలేదు. వారికి, ఉద్యోగం యివ్వమని పిటీషన్ పెట్టితే, యీ ట్రయినింగ్ సర్టిఫికేటు మేము ఆమె దింపమని చెప్పారు. ఛార్లస్ అమృతరాజ్ అనేఆయన గద్దలూరునుండి పిటీషన్ పెట్టితే, వేకన్సీ లేదని, మిషన్ ఆసుపత్రిలో ట్రయినింగయినవారికి ఉద్యోగమివ్వమని మిషన్ Hospital డైరెక్టర్ ఆఫ్ సర్వీసు వ్రాశారు. Certificates ను రికగ్నైజ్ చేస్తారా ? లేదా?

THE HON SRI D. SANJIVAYYA :— ఈ, చార్లస్ అమృతరాజ్ అనేఆయన యీ ఉదయమే నావద్దకువచ్చి చెప్పినారు. విచారిస్తానని చెప్పాను. అదే సమాధానము ఇప్పుడూ, చెప్పుతున్నాను.

SRI P. GUNNAYYA:— బొబ్బిలి పట్టణములో, ఘోషాసుపత్రి కొన్ని సంవత్సరములనుండి వున్నది. దానికి, ఇదివరకు, ఒక ఆడ డాక్టరు వుండేవారు. ఇప్పుడు ఆరు మాసాలనుండి ఒక మగ డాక్టరును తీసుకొనివచ్చి అక్కడ వేశారు. అందువల్ల ఆ ఆసుపత్రికి ఘోషా స్త్రీలు వెళ్ళటం లేదు. దీనినిగురించి విచారించి, ఆడడాక్టరును వేయించాలని కోరుచున్నాను.

THE HON. SRI N SANJIVAYYA :— దానికి, యీ ప్రశ్నతో సంబంధములేదు. అయినా, వారి ఆతుర్ధానాకు తెలిసింది. మగడాక్టరును వేయటం ఎట్లాజరిగిందో తెలియదు. ఐనా ఘోషా స్త్రీలు, మన దేశంలో అంతగా లేరు.

SRI. T. NAGIREDDI:—Kakinada Head Quarters Hospital లో ముగ్గురు III Form Pass అయి, Nursing Orderly postsకు apply చేస్తే యివ్వకుండా, అక్కడవుండే వారికి, యిచ్చారని ప్రభుత్వానికి తెలుసునా? ప్రభుత్వం ఏమిచర్య తీసుకుంది ?

THE HON SRI D SANJIVAYYA:- Kakinada Headquarters Hospital లో males and females యీ posts కు 28 మంది వున్నారు. ఇందులో ఒకరు 3 rd Form pass అయినవారు. ఇంకొక రున్నారు. ఈయన బర్మాలో 6వ తరగతి pass అయినానని చెప్పారు. ఎక్కడ pass అయినదీ తెలియదు. School Certificate కూడాలేదు. 5 సంవత్సరాలక్రిందట గుడిశె కాలిపోయిందని చెప్పారు. అతనికి ఒక post యిచ్చాము. ఈమధ్యనే ఒక post ఒక హరిజనునకు ఇచ్చాము.

Industrial Schools.

*359 Q - SRI G YELLAMANDA REDDI: - Will the Hon. the Minister for Education and Industries be pleased to state :

(a) whether the Government propose to start industrial schools in every taluk of the State to encourage State-wide industries;

(b) if so, when; and

(c) if not, why?

THE HON SRI S. B. P. PATTABHIRAMA RAO :—

(a) No, Sir.

(b) Does not arise.

(c) There are at present 15 aided industrial schools and one Government Industrial School in Andhra. A modern industrial school with up-to-date equipment and buildings would cost about R. 3. 5 lakshs initially with a recurring cost of about Rs- 60,000/-. It would not be possible for the State to start schools for every taluk at such great cost, under the existing financial position of the State Nor is it really necessary to duplicate priate effort in this fieldvs at this stage.

SRI M. HANUMANTHA RAO :— Industrial Schools ను start చేసి, Private Schools ను Recognise చేసి చాలా [illegible] కనుక్కొంటూ గ్రాంటులు రావటం లేదని చెప్పుతున్నారు. ఈ విషయమై [illegible] ఏ విషయ ములో [illegible] జరుగక [illegible], grants ఇచ్చి ఏర్పాటు చేస్తారా ?

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO :— గౌరవ సభ్యులు యీ విషయం నా దృష్టికి తీసుకొనివచ్చి, నాకు, ఒక కాగితం మున్నారు [illegible] across the Table యిచ్చారు. ఈ విషయం విచారణ చేస్తున్నాము. వెంటనే జరగాలంటే (2రోజుల్లో) కష్టం. విచారణ చేస్తాము. జనరల్ గా చెప్పాలంటే—ఏమీలేదు

SRI C. SUBBARAYUDU :— బళ్ళారిజిల్లా పోయిన తరువాత ఆ areas లో Polytechnic Institute ఒక్కటికూడ లేదు. Industrial School ఒకటి పెట్టలేదు. ఇటువంటివి ఎక్కడవున్నవి, ఎన్నివున్నవి, చెప్పుతారా? Polytechnic Institute, Industrial School ఎక్కడ పెట్టుతారా? ప్రభుత్వం దీని విషయమై ఆలోచిస్తున్నదా?

THE HON. SRI S B. P. PATTABHIRAMA RAO :— తొందరలో కొన్నిచోట్ల పెట్టడానికోసం ఆలోచిస్తున్నాము. నెల్లూరులో, కస్తూరిబాదేవి Industrial School ఒకటి వున్నది. చిత్తూరు జిల్లాలోని

పలమనేరునందు అమెరికన్ ఆర్కాట్ మిషన్ ఇండస్ట్రియల్ స్కూల్ ఒకటివున్నది. ఈ దగ్గరలో ఎక్కడా లేదు. గుంటూరుజిల్లాలో 8 వున్నవి. కొంతవరకు Private enterprise కి వీటిని వదలాలి. ప్రభుత్వమే ఖర్చులు అయేపనులు అన్నీ చేయటం కష్టం. అయినా మరల పరిశీలన చేస్తాము సమగ్రంగా.

SRI PRAGADA KOTAIAH:—ఇప్పుడు Private School కొన్ని, Industrial Schools కొన్ని వున్నాయని చెప్పారు. ఏఏ చోట్ల ఎన్ని వున్నాయి? ఎంత ఖర్చుఅవుతున్నది. గ్రాంటు ఎంతయిస్తున్నారు?

THE HON SRI S. B. P. PATTABHIRAMA RAO :— ఇది చాలా వివరములతో కూడిన ప్రశ్న. అధ్యక్షులవారు, వివరాలు చెప్పటానికి time యిస్తే చెప్తాను.

Visakhapatnam District.

1. St. Aloysius Industrial School, Visakhapatnam.	Auto servicing, General mechanics & Electric wiring.
2. School of Arts and Crafts, Vizianagram.	Printing, Sculpture and Commercial Art.

Krishna District.

St. Joseph's Industrial School Gunadala, Bezwada.	Carpentry, cabinet making cum smithy.

West Godavari District.

1. Sri Harijana Industrial School Bhimavaram.	Blacksmithy, Carpentry and Cabinet making.
2. Gandhi Memorial Harijan Industrial Home, Tanuku.	Carpentry, Blacksmithy and sheet metal work.

Guntur District.

1. U. L. C. M. Rural Reconstruction Industrial School, Guntur.	Agriculture, leather work, dairy keeping, poultry and paper making.
2. Sri Krishnasramam Industrial School, Guntur.	Carpentry and cabinet making cement work, light metal casting

3. St. Michael's Industrial School, Guntur.	Carpentry, cabinet making and smithy.
4 St. Joseph's Orphanage Industrial School, Guntur.	Needlework and dress making and embroidery.
5. Sree Sarada Niketan Industrial School, Guntur.	Needle work, dress-making, embroidery, cotton weaving spinning, tape weaving and mat weaving.
6. Ch. Kutumbaraya District Board Industrial School, Pedapudi; Guntur Dt.	Auto servicing, blacksmithy, cabinet making, rattan work, and toy making.
7. District Board Industrial School, Macherla, Guntur Dt.	Carpentry, rattan work, toy-making and stone work.
8. Thakkar Bapa Vidya Nilayam, Isukapalli, Repalli taluk.	Carding, spinning and khadi weaving.

Nellore District.

Sri Kasthuri Devi Industrial School, Nellore.	Embroidery and dressmaking textile dyeing and printing.

Chittoor District.

American Arcot Mission Industrial School, Palamaner, Chittoor District.	Embroidery and needle work weaving.

Government Industrial Schools.

East Godavari District : Industrial School (attached to the Andhra Polytechnic, Kakinada)	Electric wiring, general mechanic, handloom weaving.

SRI V. SRIKRISHNA :— ఇంతులో చెప్పిన తక్కర్ బాబా Institution కు recognition వచ్చి చాలాకాలమైనది. అది ప్రతికేటట్లుగాలేదు. దాని విషయమై ఏమైనా ఆలోచిస్తారా ?

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO :— ఈ విషయమై యిదివరకే చెప్పాను. దీనినిగురించి పరిశీలన చేస్తున్నాము.

SRI K. GOVINDA RAO :— ప్రభుత్వం, ప్రతి తాలూకాలోను యీ Industrial Schools ను పెట్టుతున్నారు. శ్రీకాకుళం జిల్లాను ఒక School కూడ లేదు. ఇటువంటివాటిని పెట్టడం చాలాఅవుసరం.

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:— శ్రీకాకుళం జిల్లాలో Coir Industrial School ఒకటి వున్నది. దానికి stipend లిచ్చి నడిపిస్తున్నాము.

Opening of Fishery Research Centre at Narasapur.

*360 Q.-SRI P. SYAMASUNDARA RAO: Will the Hon. the Minister for Local administration and Agriculture be pleased to state:

(a) whether representations have been received by the Government (during the tour of His Excellency the Governor) regarding the opening of Fishery Research Centre at Narsapur; and

(b) if so, the action the Government propose to take thereon?

THE HON. SRI P. THIMMA REDDI: -

(a) No, Sir. But the Government of India have forwarded a copy of letter from a member of the Council of States which contains a request for the establishment of a deep sea fishing Research Centre at Narasapur (West Godavari District.)

(b) At present there is one Deep Sea fishing unit at Kakinada which is under repairs. The question of opening a Fishery Research Centre at Narasapur can be considered when further Research centres are opened in Andhra area.

(a) పార్లమెంటరీ సభ్యులు ఒకరు ఈ పశ్చిమ గోదావరి జిల్లాలో నర్సాపూర్‌లో చేపల పరిశ్రమకు సంబంధించిన Research Centre స్థాపించితే బాగుంటుందని మన ప్రభుత్వానికి వ్రాశారు.

(b) ఈ నరసాపూర్‌లో చేపల పరిశ్రమకు సంబంధించిన పరిశోధనా కేంద్రాన్ని స్థాపించడానికి అవకాశము దొరికినప్పుడు ప్రభుత్వము దాన్ని పెట్టడానికి ఏలాంటి అభ్యంతరము లేదు.

Non-official Members on Regional Transport Authorities.

*361 Q.-SRI G. SIVASANKARA REDDI:-Will the Hon. the Deputy Chief Minister be pleased to state whether the Government propose to appoint non-official members on the Regional Transport Authorities in Districts?

THE HON. SRI N. SANJEEVA REDDI:— The matter is under consideration.

Sinking of drinking water wells in Nellore District.

* 362 Q. — SRI G. YELLAMANDA REDDI:— Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

[a] whether any drinking water wells under Rural water supply schemes are proposed to be sunk in the localities which are often subjected to the prevalence of epidemics like Cholera in Kaniqiri Taluk, Nellore District;

[b] if so, how many; and

[c] if not, why?

THE HON SRI D SANJIVAYYA:—

Clauses [a] and [b] Yes. 88 wells under the Five Year Programme commencing from 1948-49 and 3 wells under the Harijan welfare scheme during 1953—54 were proposed to be sunk in the Kaniqiri Taluk of Nellore District, which includes also the localities which are subjected to the prevalence of epedimics like cholera. Out of these, 35 wells have been completed by the end of January 54; 31 are under execution and 25 are yet to be taken up. In addition to these wells, 69 villages have been proposed for inclusion in the three year programme commencing from 1953—54.

Clause [c] Does not arise.

Government Press, Kurnool.

*363 Q.—SRI S. VEMIAH:— Will the Hon. the Minister for Education and Industries be pleased to state:

(a) whether the equipment for the Government Press, Andhra State moved to Kurnool; and

(b) if not, the reasons therefor ?

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO :—

(a) and (b). yes.

About 3% of the total assets in the Government Press, Madras have been transferred to the Andhra Government Press, Kurnool so far. The question of further transfer of equipment from the Government Press, Madras, is under correspondence with the Madras Government.

20 th March 1954

SRI K. RAJAGOPALA RAO :— అక్కడనుంచి material, equipment కొంతవరకు ఇక్కడికి remove చేశారని మంత్రిగారు చెప్పారు. ఈ సందర్భంలో అక్కడి workers ను కూడ ఇక్కడికి తీసుకొన్నారా? లేకపోతే ఆంధ్ర Press workers ను తీసుకోవటానికి ప్రయత్నిస్తారా.

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO :— ఎక్కువగా technical work ఉన్నటువంటి Department. అక్కడనుంచి మన తెలుగువాళ్ళనే తీసుకొని వచ్చాము - చాలావరకూ.

Calendering Factory for Handloom Goods in the State

* 365 Q — SRI S. NARAYANAPPA :— Will the Hon. the Minister for Education and Industries be pleased to state.

[a] whether there is a proposal to start Calendering Factory for Handloom goods from the Cess Fund allotted to our Andhra State by the Centre.

(b) if so, whether they propose to start one such at Guntakal. and

(c) the probable expenditure for starting such Calendering Factory.

THE HON SRI S B. P. PATTABHIRAMA RAO :—

[a] No, Sir

[b] & [c]; Do not arise,

SRI S. NARAYANAPPA :— అధ్యక్షా, ఇప్పుడు చేనేతపారిశ్రామికులు చాలాకష్టంలో వున్నారని, చేనేతగుడ్డలు అమ్ముకోవటానికి, ఈ ప్రభుత్వమేకాదు, కేంద్రప్రభుత్వముకూడ వారికి ప్రోత్సాహాలు సహాయాలు అన్నీ జరుపుతున్నారు. కాబట్టి, నిజంగా ఈ చేనేత పారిశ్రామికులు తయారుచేసినటువంటి గుడ్డకు ఒకవిధమైన మార్కెట్టు లభించాలి అనేది అత్యావసరమని ప్రభుత్వము భావిస్తున్నదా? అయితే, ఆవిధంగా చేయుటకు కృషిచేయుటకు క్యాలెండరింగు ఫ్యాక్టరీ కొకదానిని స్థాపించుట ఎంతయు అవసరము. అందువల్ల ఈవిషయంలో ప్రయత్నిస్తారా?

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO :— ఆలోచన చేస్తామండీ.

20 th March 1954]

Privilege Motion

MR SPEAKER:- Privilage Motion of Sri P. Venkateswarlu, Sri Krishna Rao and Sri Kasi Reddi ఈ ముగ్గురిలో ఎవరో ఒకరు చెప్పండి.

SRI PILLALAMARRI VENKATESWARLU:— అధ్యక్షా. దీంట్లో ఉన్నదా లేదా చెప్పాలంటే.........

MR. SPEAKER:— మీా ముగ్గురులో ఎవరో ఒకరు చెప్పండి.

SRI PILLALAMARRI VENKATESWARLU :— అసలు ఏమిజరిగిందో ఆ విషయాన్ని ఏ గౌరవనీయ సభ్యునియొక్క Privilege కి భంగము కలిగిందో ఏ సభ్యుణ్ని ఆ Circle Inspector ill-treat చేశాడో, ఆ గౌరవనీయ సభ్యుడు చెప్పవలసిన అవసరమున్నది. తరువాత నేను, క్రిష్ణరావు మేము చెప్పదలచుకొన్నది చెప్పతాము. ఒకరి టైములోనే ముగ్గురు మాట్లాడుతాము.

MR. SPEAKER: - Facts ముందుగా చెప్పండి, ఎవరుచెప్పతారో.

"Whereas an hon. Member of the House Sri S. Kasi Reddi, has been:—

[a] intimidated by the Circle Inspector of Police, Podili, Nellore District on 12—3—54 at about 1.00 p.m. at the Darisi Police Station that he will be dealt with severely by him, since he had in the course of his speeches in the House been criticising the actions of the Circle Inspector of Police, Podili, in particular;

[b] obstructed him from going over in a public bus in their journey from Kurnool to his constituency;

[c] by his rude behaviour towards the above named hon. Member of the House, tried to obstruct and intimidate the said Member in the conscientious discharge of public duties,

Be it resolved:— "That the above action of the Circle Inspector of Police, Podili, constituting as it does a great breach of the Privileges of the said hon. Member and therefore of the House, the above said matter be referred to the Committee of Privileges of the House".

SRI S KASI REDDI :—అధ్యక్షా, 12వ తేదీ ఉదయం దర్శిలో భోజనముచేసి మధ్యాహ్నం బస్సుకు తాళ్లూరుకు బయల్దేరుదామని అనుకొంటూయుండినాము. అప్పుడు జగ్గులదిన్నె అనే గ్రామములో దొంగతనము జరిగింది. ఆ సందర్భమున కొంతమంది రైతులను, హరిజనులను arrest చేసి తీసుకువచ్చారు. వారు నా దగ్గరకు వచ్చి ఈవిధంగా పోలీసులు మమ్ములను కొట్టటమున్నది మీరు S. I. గారితో మాట్లాడండి అని చెప్పినారు. అప్పుడు నేను S. I. గారితో ఏమైనా వుంటే చెప్పండి, వాళ్ళుకూడ తాము ఏమోనని భయపడుచున్నారు, అని చెప్పదామని పోతిని. కాని S. I. లేరు. C. I. వుండినారు. నేను అతనిదగ్గరకు పోయిపోక ముందే "మీరు అసెంబ్లీలో ఇష్టమువచ్చినట్లు, నోటికివచ్చినట్లు మామీద, నామీద చెప్పుతున్నారు. ఈవిధంగాజరిగితే, మీరు తోచినట్లు మీరు చేయండి మేముమాత్రము ఊరుకుంటామా, మాకు తోచినట్లు మేముచేస్తాము అని అన్నారు. దానిమీద నేను "నేనువచ్చింది మీతో మాట్లాడటానికికాదు. నాకు బస్సుటైము అవుతున్నది. నన్ను వెళ్ళనిత్తురు కాదు. ఇంకోసారి మాట్లాడుదాము" అని అంటూ, bus కు టైము అవుతుందనుకొని నేనుత్వరగా వచ్చేసినప్పటికి బస్సువెళ్ళిపోవడం జరిగింది. నేను ఆవిధంగా అతనితో మాట్లాడకుండా వున్నప్పటికి, అనవసరంగానన్ను ఆ సమయములో రేగిచ్చి అసెంబ్లీలో మాట్లాడిన విషయాలను తీసుకొని వచ్చి బెదరించడం జరిగింది. ఆవిధంగా అసెంబ్లీసభ్యులు భవిష్యత్తులో నోరెత్తి ఏమికూడ అసెంబ్లీలో మాట్లాడటానికి వీలులేనటువంటి పద్ధతిలో ఆ C. I. నడుస్తున్నారంటే, సభ్యునియొక్క హక్కులకు ఎంతభంగము కలుగుచున్నదో మీరు గ్రహించుకోగలరు. కనుక ఈవిషయములో మీరు మాహక్కులను రక్షిస్తారని పూర్తిగా ఆశిస్తున్నాను. అందువల్ల ఈవిషయాన్ని విచారించడానికిగాను, దీనిని Privileges Committee కి పంపాలని మిమ్ములను ప్రార్థిస్తున్నాను.

Mr. SPEAKER:—ఇది జరిగింది ఏతారీఖున ?

SRI S KASI REDDI:— 12వ తారీఖున మధ్యాహ్నం, సుమారు ఒంటిగంటప్పుడు.

Mr SPEAKER:—అయితే, 18వ తేదీవరకు ఆలస్యంచేశారే!

SRI S. KASI REDDI :— ఇక్కడికి 15వ తేదీ హాడావిడిగా Express కు వచ్చాము. ఆరోజు సాధ్యంకాకపోయింది. 16 వ తేదీ సెలవు. 17వ తేదీన, వావిలాల గోపాలకృష్ణయ్య, యల్లమందారెడ్డి, మేమంతా దీన్ని గురించి ఆలోచిస్తూ యుండినాము. అసలు Privilege Motion పెడదామని నాకు మొట్టమొదట తట్టలేదు. తరువాత పుస్తకాలు తిరుగ వేసినతరువాత అనుకొన్నాము. అది ఈఆలస్యానికి కారణమని మనవి చేస్తున్నాను.

Mr. SPEAKER:— 12 వ తేదీకిముందు, ఆ C. I. గారిని గురించి అసెంబ్లీలో ఏమైనా మాట్లాడారా ?

SRI S. KASI REDDI:— అసెంబ్లీలో ఇదివరకు Cut motions ఇవ్వటానికిముందు, 11వ తేదీన ఆ C. I. గారినిగురించి మాట్లాడాను.

SRI PILLALAMARRI VENKATESWARLU: -అధ్యక్షా, ఇక్కడ ఒక ముఖ్యమైన విషయమున్నది. ఒక గౌరవసభ్యుని ఒక Circle Inspector అసెంబ్లీలో మాట్లాడిన విషయాలను తీసుకొనివచ్చి బెదరించడం జరిగింది. ఆవిధముగా ఒక గౌరవనీయ సభ్యునియొక్క హక్కును భంగము కల్గినందున ఒక Privilege Motion తీసుకురావటం జరిగింది. ఆగౌరవనీయసభ్యుడు తన నియోజక వర్గానికిపోతూయుంటే, దోవలో ఆ C. I. ఏవిధముగా మాట్లాడినది అదంతా కాశిరెడ్డిగారు వివరించారు. కాబట్టి దీన్నిబట్టి గౌరవసభ్యుడుని ఆ Circle Inspector (intimidate చేయడం) బెదరించడం జరిగిందనేది రుజువు అగుచున్నది. అసెంబ్లీసభ్యుడిని ఎవరి నైనను ఆవిధంగా ఏవ్యక్తిఅయినను బెదరించడం జరిగిందంటే, అప్పుడు ఆసభ్యునియొక్క హక్కు భంగపడిందనుక యీవిషయము విచారించ డానికి Committee of Privileges కు refer చేయాలనిMay's Parliamentary Practice అనే బుక్కులో clear గా చెప్పబడింది. మీరు చూస్తే మీకుబోధపడుతుంది.

తరువాత Campaign పుస్తకములోకూడా మనకు యీవిషయము గురించి స్పష్టంగా కనబడుతున్నది.

"Attempts to threaten or intimidate members for their activities in the House have been declared to be breaches of privileges". అనివున్నది.

కనుక యీవిధంగా complaint వచ్చినప్పుడు పంపించాలా అనేది ఒక Point. అదేమిటంటే, Committee of Privileges కు పంప వలెనని స్పష్టముగావున్నది. అందుచేత యిప్పుడు యీవిషయములో ఒక Prima facie case వున్నదిగనుక, దీన్ని యిప్పుడు యీ House ముందు పెట్టాలి. Prima facie case వుంది అనిరుజువు అయితే, మీరింక తటమీరే దీన్ని Committee of Privileges కు పంపేహక్కు మీకు వున్నది. ఇంకనుమీకు యీవిషయము రుజువు చేయుటానికి యీ క్రింది reference లో చూడండి.

దాంట్లో ఒకరూలు యిచ్చారు. అందులో చివరచెబుతాను.

On procedural matters also, I have got to say something.

It is stated on P. 1783 of Parliamentary Debates of 18th June 1952:

"I do not think it requires any arguments at all. The question is very clear. It is admitted that no information is given. It is only pleaded that it was unintentional, a technical breach which should be excused. I think nothing would be lost if I refer the question to the Privileges Committee. Let it consider and let it make its own recommendations about all circumstances in which the arrest took place. And then it will be for the House to consider as to whether it was a technical breach, whether it should be excused or should not be excused. The Privileges Committee may make its own recommendations. Prima facie on the facts I think it is a clear case to go to the Privileges Committee. And the question of course of punishment or otherwise on merits will be a matter for the House. So I refer the question to the Privileges Committee"

దీనిలో ఆవిధంగావున్నది అంతేకాని Rules of Procedure లోగూడా అదేవిధంగా చెప్పబడియున్నది. అదేమిటంటే:-

Rule 243 (2) of the Rules of Procedure of the House of the People lays down:

"If objection to leave being granted is taken, the Speaker shall request those members who are in favour of leave being granted to rise in their places, and if not less than 25 members rise accordingly, the Speaker shall intimate that leave is granted."

అంటే, ప్రభుత్వపక్షు సభ్యులు దీనికి objection తీసుకుంటే, వారు వ్రాసిన objection మాత్రం చెయ్యాలి. అంతేకాని దాని details లోకి పోవడము యిప్పుడు యీ సమయములో కూడదు అనిఅంటున్నాను. అంతేకాని యీ stage లో objection మాత్రమే చేయాలికాని facts చెప్పటానికి యిక్కడ ఏవిధంగాను ఎవరికిన్నీ హక్కు లేదు. Objection వ్రాసి objection వుందని చెప్పమనండి. అంతే.

Rules of Parliamentary procedure లో House లో 600 మంది సభ్యులువుంటే, 25 మంది లేచి నిలుచుంటే చాలు అనివున్నది.

Mr. SPEAKER :— అట్లాఅయితే యిక్కడ మీరు 46 మంది వున్నారు గదా ! పరవాలేదు.

SRI PILLALAMARRI VENKATESWARLU:- Rule 244 లో వున్నది కూడా చూడండి, చదువుతాను.

"If leave under Rule 243 is granted the House may consider the question and come to a decision or refer it to a Committee of Privileges."

ఇటువంటి విషయము యీ House లో ఆలోచించి, ఏవిధమైన punishment యివ్వాలి అనేది ఆలోచిస్తామంటే, యీ House decision తీసుకోటానికి, యీ House కూర్చుంటే కూర్చోవచ్చు, లేకపోతే it must be sent to the Committee of Privileges. అంతేకాని Privileges Committee కి పంపటానికి నిర్ణయించడముతప్ప, యిక్కడ వివరాలను గురించి మాట్లాడగూడదు అని అంటున్నాను. Privileges Committee ముందు పెట్టటానికి పంపటానికి Speaker గారికి అధికారము వుంది. 25 మందిమాత్రం నిలుచుంటే చాలునని వున్నది. కాబట్టి ఈ House ను Privileges Committee గా మార్చదల్చినా మార్చి యీ విషయము విచారణకు పెట్టండి, లేకపోతే Privileges Committee కి

నైనా పంపండి. విచారణచేసేహక్కు యీ House కు వుంది కాబట్టి, యీ రెంటిలో ఏదైనా చెయ్యండి.

అందువల్ల Rules of Procedure of the House of the People చూచినప్పటికి, యీవిషయము స్పష్టముగా బోధపడుచున్నది. ఇంతేకాని Maj's Parliament Procedure లో కూడా ఈవిషయము కొన్ని చోట్ల చెప్పబడియున్నది.

Campaign పుస్తకములోకూడా వుంది. అందులో ఏమివుందంటే:

"Upon these preliminaries ie; motion is founded upon which debate may take place and the House may resolve that the matter complained of is a breach of Privileges or order that it be referred to a Committee of Privileges".

అందువల్ల యీ House, ఏ procedure ప్రకారం పోవాలని అనుకున్నప్పటికికూడా, ఈ విషయంలో రెండే రెండు alternatives వున్నవి. మొదటిది యేమిటంటే, Circle Inspector ను, ఆయన సాక్షులను పిలిపించి యిక్కడ House ను కమిటీగామార్చి విచారణచేసి, నిర్ణయానికి రావడమూ, లేక ఈ విషయము Committee of Privileges కు పంపడమూ అనే ఈరెండు alternativesలోనూ ఏదో ఒకదాని ప్రకారము చెయ్యండి. ఇంతకన్న యిక్కడ ఈ stage లో వివరాలను గురించి మాత్రం మాట్లాడటానికి ఎవ్వరికినీ హక్కు లేదు. ఈ విధానము Parliamentary Practice లో clear గా నిర్ణయించి వున్నది. తీసుకొంటే, objection తీసుకోవాలి. అంతేగాని Circle Inspector దగ్గర నుంచి report వచ్చింది, అది నిజముకాదు అనే విషయాలు, details అన్ని మాట్లాడటానికి వీలులేదు. అట్లా మాట్లాడటమనేది పార్లమెంటరీ విధానముకాదు అంటున్నాను. Maj's Parliamentary Practice లో కూడా clear గా చెప్పివున్నది. కాబట్టి యిది Breach of Privilege క్రిందకు వస్తుంది. వారు కాదంటే, వీరు objection raise చెయ్యాలి. ఈ House ను కమిటీగామార్చి Inspector ను పిలిపిస్తే the Circle Inspector will come and stand before us and give evidence before us and then only he can justify his stand. ఇందులో Home Minister అయిన సంజీవరెడ్డిగారుగాని, లా మినిష్టరుగారైన విశ్వనాథం గారుగాని ఆ Circle Inspector గారి తరఫున వకాల్తానామా పుచ్చుకొని advocate గా పనిచేయటానికి అధికారము లేదు.

అందువల్ల, యీ stage లో విశ్వనాథంగారు ఏమైన చెప్పదలిస్తే, వారు దీనికి objection తీసుకోవాలి గాని, ఆయన యీవిషయము యొక్క విచారణచేసే సమయముకాదు. కాబట్టి దీన్ని Privileges Committeeకి పంపండి. Inspector ను, సమ్మను చేయండి, సాక్షులను తెచ్చుకో మనండి. అప్పుడు విచారణ జరిపితే, అది సరియైన పద్ధతికాని, యీ Hon. Member చెప్పేది అటుండనివ్వండి. సర్కిల్ యిన్స్పెక్టరు రిపోర్టు పంపాడు, అదివచ్చింది, అనిచెప్పవచ్చు. ఒకవేళ అలాచేస్తేగూడా, అదిమాత్రం వారిహక్కుమాత్రం భంగముకాలేదాఅని ప్రశ్నిస్తున్నాను. ఇప్పుడు నేను చెప్పేది తప్పయితే, అప్పుడు యీ Hon. Member దీ తప్పఅవుతుంది అన్నమాట. అందువల్ల ఆ official report ను ఆధారంగా తీసుకొని, యిది Breach of Privilege క్రిందకు రాదు అని చెప్పడం సరికాదు. కాబట్టి యిది Breach of Privilege క్రిందకువస్తుంది. This is not the first time for the Circle Inspector to behave like this. Inspector గౌరవసభ్యుడిని బెదరించాడు కాబట్టి, యిది ఆయన హక్కుకు భంగము కలిగింది. దీన్ని విచారణ చేయవలసిన అవసరము వుంది అందు వల్ల దీన్ని Committee of Privileges కు పంపించి విచారించవలసిన అవసరము వున్నది. వారి objection తీసుకొంటాము అని చెప్పడము భంగకరమని నేను భావిస్తున్నాను.

Mr. SPEAKER :—You can argue so much on this point and the other side cannot say anything. Why do you say that the other side cannot try to convince that there is no prima facie case ?

SRI PILLALAMARRI VENKATESWARLU:— No, Sir, unless I shall make myself clear, (Interruption)

Mr. SPEAKER :— Please don't go into the facts.

SRI PILLALAMARRI VENKATESWARLU :— అదే నేను యిందాకటినుంచి చెప్పతున్నాను.

Mr. SPEAKER :— That is always the defect with you, Mr. Venkateswarlu.

SRI PILLALAMARRI VENKATESWARLU:—No, Sir,, శ్రీ కాశి రెడ్డిగారు ఒకటి యింతకు పూర్వము యిచ్చారు. అది House ముందర వుంది.

[20th March 1954

Mr. SPEAKER:— మీరేదైనా procedure చెప్పండి. Don't go into facts. If you want to argue on the question of law, do it.

SRI PILLALAMARRI VENKATESWARLU:— రెండవ alternative ఇప్పుడు ప్రభుత్వం దీనికి objection తీసుకుంటే, యీ House లో కూర్చున్న వారిలో యెంతమంది సభ్యులు యీ objection కు అనుకూలంగా వున్నారనే విషయం ముందు నిర్ణయించి తెలుసుకోవాలి. అంతమంది సభ్యులు వున్నారో లేదో చూడాలి. అటుపిమ్మట యీ House, Privileges Committee గా మారి, ఆ Circle Inspectorను, యితర సాక్షులను తీసుకువచ్చి, కేసు విచారించి, ఒక నిర్ణయానికి రావాలి. పిమ్మట Privileges Committee యొక్క report వచ్చిన తరువాత, ఆ report మీద discuss చేయాలి. ఇది రెండవ alternative. పోతే, మీరంతట మీరే Privileges Committee కి refer చేయవచ్చు. అప్పుడు House లో sufficient member వుందో, లేదో చూడటం, ఆ Circle Inspector ను, సాక్షులను విచారణచేయటం, తరువాత ఒక నిర్ణయానికి రావాలి అంతకన్న వేరే మార్గంలేదని విన్నవిస్తున్నాను.

Mr. SPEAKER:—Supposing I hold that there is a prima facie case, then according to you I must refer it to the Committee of Privileges ?

SRI PILLALAMARRI VENKATESWARLU:— Yes, or there is the other alternative.

SRI K KRISHNA RAO:-- Sir, you said in the beginning that I could also speak.

Mr. SPEAKER:—I will call upon the hon. Member if I feel the need for it. Let him kindly take his seat. I do not want to hear anybody regarding the procedure or whether there is or there is not a prima facie case.

THE HON SRI N. SANJEEVA REDDI:—On that we will have to tell you our opinion also before you form your opinion. Facts question కాదండి యిప్పుడు. వారు దానికి సంబంధించి చెప్పదలచుకొన్నవేవో వారు చెప్పారు. దాని మీద, ఆ కేసును గురించి, మా అభిప్రాయాలు మేము చెప్పకపోతే మీకు యెట్లా తెలుస్తుంది ? ముఖ్యంగా వారు చెప్పినదానిమీద అవుననో, కాదనో చెప్పుతాను. దాని మీద మీరు final గా తీర్మానించండి.

20 th March 1954]

Mr SPEAKER:— వారు చెప్పింది మీరు నమ్మకపోతే, case లేదని మీరు argue చేయండి.

THE HON. SRI N. SANJEEVA REDDI:— ఇప్పుడు వారు చెప్పినది correct కాదని చెప్పేదానికి అవసరము వుందంటారా, లేదంటారా? అసలు వారు facts అంతా ప్రక్కన పెడుతున్నారు. Circle Inspector యెక్కడనుండో బెదిరించడానికి రాలేదు. నాకు వచ్చిన information ను మీ ముందర చెపుతున్నాను. అదేమిటంటే, Police Station కు మీరు వెళ్లారు. అక్కడ ఆ గ్రామంలో యెవ్వరో దొంగతనం చేస్తే, వారు కాదని చెప్పడానికి మీరు వెళ్లారు. అది, వారు మంచి వాళ్లని చెప్పడానికి వెళ్లారు. అప్పుడు ఆయన, గౌరవ సభ్యుడు యిటువంటిదానిలో కలుగజేసుకోనడం తగదని చెప్పివుంటారు. అది గౌరవానికి భంగం కల్గుతోందని చెప్పేవారు అసలు యీ దొంగతనం కేసులో వాళ్లు మంచివాళ్లని, న్యాయస్థులని చెప్పడానికి, మీరు యిట్లా interfere అవటం మంచిదికాదు.

SRI G. LATCHANNA:— Point of order, Sir.

Mr. SPEAKER:— Point of order యేమిటండి ?

SRI G. LATCHANNA:— ఈ కేసును గురించి కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పడానికి అవకాశము యిస్తే, ఆ Point of order యేమిటో నేను తెలియజేస్తాను. ఇప్పుడు ఈ సభలోవున్న ఒకసభ్యునియొక్క హక్కు భంగపరచ బడినదని చెప్పారు. అందువల్ల యీ House యొక్క హక్కులనుగూడా భంగపర్చబడినదని, దుర్వినియోగ పరచబడినదని, యీ facts లో సంపూర్ణవిశ్వాసము వుందనుకొంటాను. ఇప్పుడు Point of order యేమిటంటే, యీ Privilege Motion లో చెప్పబడిన విషయాలు చర్చకు, Privilege motion allow చేసిన తరువాత వస్తుందా, ముందు వస్తుందా అని నా మనవి.

THE HON. SRI N. SANJEEVA REDDI:— దానినిగురించి చెప్పినది నేను అబద్ధం అని చెప్పడంలేదు. వారుచెప్పిన facts పుచ్చుకోవద్దనీ నేను చెప్పటంలేదు అక్కడ జరిగిన facts యివి. ఎక్కడైన Circle Inspector వచ్చి ఒక సభ్యుని బెదరించటమనేది అందులో merits కనబడదు. Hon. member పోలీసుస్టేషనుకు వెళ్ళటం, యీ ప్రభుత్వ పరిపాలన

[The Hon. Sri N. Sanjeeva Reddi] [20 th March 1954

బాధ్యత వహించిన వుద్యోగులతో సౌఖ్యం కలుగజేసుకోకుండా వుండవలసిన మనం ఒకదొంగతనం case లో వారి తరఫున interfere అవటం మంచిదికాదు. (Interruption) Let me have my say. He had had his say. శాసనసభ్యులు పోలీసు స్టేషనుకుపోయి, పోలీసువారు బాధ్యత వహించి తీసుకువచ్చిన దొంగలను, వారు మంచివారు, దొంగతనముచేయరు, అని వారిని సహాకరించడానికని చెప్పటం మన హక్కులను దుర్వినియోగ పర్చటం అని అధ్యక్షులవారికి తెలియజేస్తున్నాను. శాసన సభ్యులుగా వారు వారి బాధ్యతను సక్రమంగా నిర్వహించటం లేదని నేను యీ శాసనసభముందు చెప్తున్నాను. పైగా శాసనసభ్యుడు Circle Inspector తనను బెదిరించాడని చెప్పటం సరికాదు. దొంగతనము చేసినారని వారిని తీసుకు వచ్చినప్పుడు వాళ్లు చాలా మంచివాళ్లు దొంగతనము చేయరు, కనుక వారిని వదలి పెట్టండి అని వుద్యోగులతో వ్యవహరిస్తే అది సభ్యుల position కు మర్యాదకాదని మనం వుద్యోగులపై ఆ విధంగా ప్రవర్తించటము అమర్యాదకరమని నేను చెబుతున్నాను. దీని పైన అధ్యక్షుల వారు యెట్లా చేసినా నాకు యిబ్బందిలేదు.

*SRI VAVILALA GOPALAKRISHNAYYA:— Point of order, Sir, నేను precedent ఒకటి చూపిస్తాను. అది చదువుతున్నాను.

Mr. SPEAKER:— English అవసరం లేదండి. ఆ precedent చదివి చూపించనవసరం లేదు. I do not want to hear any hon. Member.

* SRI VAVILALA GOPALAKRISHNAYYA:— On a point of order, Sir, Leave యివ్వడమా, లేదా అనే విషయం కాని, యీ విధంగా discuss చేయడానికి వీలులేదు.

Mr. SPEAKER:— అప్పుడు గౌరవసభ్యులు యెవరు యెంతమంది leave యివ్వడానికని గాని, అది యివ్వడు అవసరంలేదు. Where is the point of order ?

*SRI VAVILALA GOPALAKRISHNAYYA:— ఇబ్బంది చెప్తూ, వుపన్యాసాలు చెప్పకూడదు. ఇబ్బందులు చెప్తూ argument చెప్ప కూడదు.

SRI S. KASI REDDI:— Personal Explanation Sir, ఆరోజు 12 వ తేదీన, నేను ఆ Station Sub-Inspector గారితో మాట్లాడ డానికి వెళ్ళాను. కాని, ఆ S. I. గారు లేరు. నిన్న మంత్రిగారు యీ ప్రస్తావన తీసుకువచ్చినప్పుడు, అక్కడనుంచి report వస్తుందని చెప్పారు. మంత్రిగారు యిప్పుడు ఆయన పంపించిన report లో facts వున్నది వున్నట్లుగా చెప్పడమనేది చాలా విచారకరమైన విషయము. నేనుమాత్రం అక్కడకు వెళ్ళింది ఆ S. I. ను బెదరించడానికని కాదు. అక్కడ ఆ రైతులు, హరిజనులు నాదగ్గరకు వచ్చి ఏడ్చారు. వారలా మొరబెట్టుకుంటే, నేను శ్రీ ఎల్లమందా రెడ్డిగారు ఆవిషయంలో యేమని అడగాలి అని ఆలోచించాము. అసలు matter యేమిటో అని తెలుసుకుందామనుకున్నాము. వారిమీద అనుమానంవుంటే case పెట్టండి, మీరు కొట్టి బాధిస్తామంటే వారు భయపడిపోతున్నారని నేను చెప్పాను. అంతకన్న యెక్కువ నేనేమీ చెప్పలేదు. అసలు నాకు, పోలీసుల mentality చాలా రకరకాలుగా వుంటుందని, తెలుసు. నేను Station కు పోయినప్పుడు S. I. లేడు. C. I. వున్నారు. ఆయన ఆవిధంగా బెదరించారు అటువంటి పరిస్థితులలో మేము యేవో recommendations చేశామనుకోవడం సరికాదు.

Mr. SPEAKER:— అసలు ఆయన మిమ్మల్ని యేమని బెదరించారు? బహుశః మీరు ముఖ్యంగా శాసనసభ్యులుగా మాట్లాడారనుకొంటాను. ఆయన "మీరు మీ ఇష్టంవచ్చినట్లు శాసనసభలో మా విషయం మాట్లాడారు. మా యిష్టంవచ్చినట్లు యిక్కడ మేము చేస్తాము." అనివుంటారు. నాకు అందులో తప్పేమీ కనబడటంలేదు.

SRI S. KASI REDDI:— నేను అక్కడకు వెళ్ళినపుడు C. I గారు కనుపించారు. అప్పుడాయన నాతో అన్నది, "మీరు అంతా ఎసెంబ్లీలో మీ ఇష్టం వచ్చినట్లు పోలీసులమీద చెపుతున్నారు. మీరు మీ ఇష్టం వచ్చినట్లు చెప్తే, మేము వూరుకొనేది లేదు." ఈ రకంగా ఆయన బెదరించారు.

SRI K. SUBBA REDDI:— Speaker, Sir, చిన్న విషయమండి.

Mr. SPEAKER:— చిన్న విషయమూ లేదూ పెద్ద విషయమూ లేదు.

Announcement re : Constitution of the Elementary Education Committee.

12-30 p. m. MR. SPEAKER :— I am giving my ruling on the next working day. We will now go to the next subject. The hon. The Education Minister will make an announcement·

THE HON SRI S. B P. PATTABHIRAMA RAO :— Porf. B. Kuppuswamy, Professor of Psychology, Mysore, has been appointed Chairman, Elementary Education Committee. His consent letter has been received today from Mysore Government, and the University also has permitted him to serve on the Committee. The time for submissition of the Report is extended till 10th May 1954.

Budget for the year 1954 — 55

Voting on Demand No. XVI Medical.

*THE HON. SRI D. SANJIVAYYA :—అధ్యక్షా! ఈ medical demand మీాద దాదాపు 16 మంది గౌరవనీయులైన సభ్యులు చర్చలలో పాల్గొన్నారు. ఈ చర్చ చాలా సావధానంగా ఈ సబ్జెక్టుమీాద సక్రమమైన విమర్శలతో సాగిపోయింది ఇందులో అనేకమైన సూచనలున్నాయి. ఈ సూచనలన్నీకూడా నేను ఇక్కడ కూర్చొని ఆలోచించాను అందులో ముఖ్యమైనవి మందులు చాలడంలేదని, లేడీడాక్టర్లు ఉండవలసిన స్థలాల్లో male Doctors ఉన్నారని, నర్సులు కావలసినంతమంది లేరని చెప్పారు. అనంతపురం జిల్లాలో Head quarters Hospital చాలా అనారోగ్య స్థలంలో ఉందని దాన్ని తక్షణం ఆరోగ్యకరమైన స్థలానికి మార్చాలని చెప్పారు. ఎక్కువ మొత్తాలను ఖర్చుపెట్టి సాధించకలిగిన సమస్యలను ప్రభుత్వంముందు శాసనసభ్యులు పెట్టారు.

Mr. SPEAKER :— చాలా ధ్వనిగాఉంది. ఏమీా వినపడ్డంలేదు. గొడవ చేయకుండా కూర్చుంటే బాగుంటుంది.

THE HON. SRI D. SANJIVAYYA:—వాటన్నిటినీ సాధించేందుకు నిజంగా ఎంత ఖర్చవుతుందని నేను ఒక ఎస్టిమేట్ వేసుకుంటే ఒక కోటి రూపాయలు అవుతుందని తేలింది. ఇది ఈ సమయంలోనే చేయవలసి

వస్తే 30 కోట్లనుంచి 40 కోట్లవరకు అవుతుంది. ధనం ముఖ్యమైన అడ్డుగా ఉంది. సాధ్యమైనంతవరకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ డిమాండ్ మీద చర్చ ప్రారంభిస్తూ గౌరవనీయులు శ్రీ వీరభద్రం పంతులుగారు మాట్లాడుతూ ఈ డిపార్టుమెంటులో చాలా కరప్షన్ ఉందని, చాలా కరప్షన్ డిపార్టు మెంటని చెప్పారు. ఈ డిపార్టుమెంటులో ఆ రకమైన కారెక్టరు ఉందా అని నాకు అనిపిస్తున్నది ఈ కరప్షన్ గురించి మేము signed petitions పంపించాం అని చెప్పారు. వారికి నా సమాధానం ఏమంటే - పిటీషన్లు రెండు రకాలుగా వస్తాయి. ఒకటి ఆకాశరామన్న పిటీషన్లు. రెండవది కొంచెం ధైర్యం కలిగినవారు దస్కత్తుకూడా పెట్టి పంపినవి. అయితే ఈ ఆకాశరామన్న అర్జీలమీద చర్య తీసుకుంటాం. ఇక దస్కత్తులు పెట్టిన వారిమీద అయితే ఫలానా మల్లాది సూర్యనారాయణగారు ఉన్నాడా అంటే అటువంటిపేరు కలిగిన మనిషి ఈ గ్రామంలోనే లేడుఅంటారు. రెండవది ఫలానా ఆయన ఉన్నాడు అంటే ఆయన తలిదండ్రుల పేరు ఆయన ఇల్లు కనుగొని ఆయనను చూస్తారు. ఏమండీ సూర్యనారాయణ గారూ ఫలానా ఉద్యోగస్థునిమీద ఈ పిటీషన్ మీరు పంపించిందేనా అంటాడు? అబ్బే! నేను పెట్టలేదు. ఈ సంతకంకూడా నాది కాదంటాడు. సరే దస్కత్తు పెట్టానంటే తరువాత రుజువుచేయలేనివి అనేకమున్నాయి. స్వానుభవంవల్ల నేను చెప్పుతున్నాను. వాటిని రుజువుచేయకలిగిన వాడి మీద తప్పకుండా కఠినమైనచర్య తీసుకుంటాం. విశాఖపట్నం మెంటల్ హాస్పిటల్ మీద జరిగినచర్య వారికికూడా తెలుసు.

SRI T. NAGI REDDI:— అనంతపురం డాక్టరుమీద ఏమిచర్య తీసుకున్నారో చెప్తారా ?

THE HON SRI D. SANJIVAYYA:— శ్రీ నాగిరెడ్డిగారు నిన్న చెప్పినప్పుడు లేరు. ఏ చార్జిమీద అరెస్టుచేశారో అదిరుజువు కాలేదు. కాబట్టి ఆయనను ఉద్యోగంలో ఉంచాం. దాన్నిగురించి ఎక్కువగా మాట్లాడటం బాగుండదు. దాన్నిగురించి తిరిగి ట్రిబ్యునల్ లో విచారణ జరుగుతోంది కాబట్టి, ప్రస్తుతం ఈవిషయం డ్రాప్ చేసి, దాని రిజల్ట్ కోసం wait చేస్తే బాగుంటుంది.

SRI T. NAGI REDDI:— Point of information, Sir, నోట్ల నెంబర్లు వేసుకొని, ఆవ్యక్తినుంచి డాక్టరు ఆడబ్బును తీసుకున్న తరువాత, ఆనోట్లు ఆయన చేతులలోనే వుండగా Dy. S. P. వెళ్లి తీసుకొని అరెస్టుచేసి నప్పుడు ఇంతకంటె కావలసిన ప్రూఫ్ ఏమిటని నేను అడుగుతున్నాను.

THE HON. SRI D. SANJEVAYYA:— నాదగ్గర ఉన్న కాగితాల వల్ల నేను చెబుతున్నాను. ముందుగానే ఇందులో ప్రైమా ఫసీ కేసు ఉందా లేదా అని ఆలోచించి కేసు పెడతాం.

SRI T. NAGI REDDI:—అసలు ప్రైమా ఫసీ కేసు ఎట్లా ఉంటుందో చెప్తారా ? చెపితే దానికి కూడా మేము ప్రయత్నం చేస్తాం.

THE HON. SRI D. SANJIVAYYA :— ప్రైమా ఫసీ కేసంటే ప్రైమా ఫెసీ కేసే. ఏదో ఒక ఉద్యోగికి అన్యాయం జరిగి ఉంటే ఉండచ్చు. ఇప్పుడేదో పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారి అన్నగారికి అన్యాయం జరిగిందని చెప్పారు. అటువంటి అన్యాయం ఏదైనా జరిగితే పై అధికారులకు పిటీషన్ పెట్టుకోడం దానిమీద చర్యతీస్కోడం జరుగుతోన్నది. Assistant Civil Surguns list ఉంది. అది ప్రభుత్వం వారు ఇచ్చినలిస్టు. ఆలిస్టు ప్రకారం వాళ్ళను ప్రమోట్ చేస్తారు. సూపర్ న్యూమరరీగా సివిల్ సర్జన్సుకు గజెటెడ్ రేంకు ఎందుకు ఇవ్వడం లేదంటే వారికంటే జూనియర్సుగా ఉన్నవాళ్ళు సివిల్ సర్జన్సుగా పనిచేసి ఉంటే అటువంటి వారికి పై స్థానం ఇచ్చి క్రిందివాళ్ళను ప్రమోట్ చేస్తాం. అందుచేత వెంకటేశ్వర్లుగారి అన్నగారికి, అన్యాయం జరగలేదు. వారి క్రిందివారు ఇది వరకు D. M. O. గా పనిచేసి ఉన్నారు. వారిద్దరూకూడా సూపర్ న్యూమరెరీ లిస్టులో ఉన్నారు. ఆ లిస్టు ప్రకారం వస్తుంది. దాన్ని గురించి విస్తారం నేను చెప్పకూడదు. ఈ సర్జన్సులో ఎవరికీ అన్యాయం జరుగలేదు. ఒక్కరినిమాత్రం సూపర్ సీడ్ చేశారు. ఏమంటే ఆయన L. M. P. Candidate.

SRI T. NAGI REDDI:— సూపర్ న్యూమరెరీగా ఇస్తే ఆ కేండిడేట్సుకు inform చేయడంలేదు. అలా ఎందుకు జరుగుతోంది ?

THE HON. SRI D SANJIVAYYA :— ఆవిధంగా inform చేయ నక్కరలేదు. ఇప్పుడు ఒకాయన 8 వ స్థానంలోను, ఇంకో ఆయన 7 వ స్థానంలోను ఉంటాడు. 8 వ స్థానంలో ఉన్న ఆయన D. M. O. అయితే ఆయనకు ఎంతజీతం వస్తోందో చూచి మిమ్మల్ని Gazetted గా వేస్తున్నాం అని చెప్తారు. అంతవరకూ ఇది confidential గా ఉంటుంది. తక్షణమే ఈయనకుకూడా హెచ్చుస్థానం ఇస్తారు. ఈ వేసిన నాలుగు పోస్టులు temporary గా ఉంటాయి.

SRI T. NAGI REDDI:— ఈ Medical Department అంతా కూడా temporary గానే కనపడుతోంది.

THE HON. SRI D. SANJIVAYYA :— Temporary గాను ఉంటుంది. Permanent కూడా వుంటుంది. 4, 5 మాసాలు టెంపరెరీగా కూడా పని చేస్తారు. అటువంటివాళ్ళకు న్యాయమే జరుగుతుంది.

Diet ను గురించి, చిన్న తరగతికి చెందిన ఉద్యోగస్తులను గురించి innumerable complaints చెప్పారు. వారు యూనియన్ కు కూడా అధ్యక్షులు కాబట్టి ఒక్కొక్క complaint ను గురించి వేరువేరుగా వ్రాస్తే విచారించడానికి వీలుగావుంటుంది.

వేలూరులో క్రొత్తగా హాస్పిటల్ ను దాదాపు 20 లక్షలు ఖర్చు పెట్టి కట్టారు. అదంతా dirty గా వుందంటున్నారు. D. M. S. గారిని పంపించి విచారణ చేయిస్తాను.

AN HON MEMBER:— మీరు స్వయంగా చూడాలి.

THE HON. SRI D. SANJIVAYYA:— ఏప్రిల్, మే, జూన్ నెలలలో శాసనసభా సమావేశాలు లేకుండావుంటే hospital ను చూచి neat గా వుంచేటట్లు తగినశ్రద్ధ తీసుకుంటానని హామీ యిస్తున్నాను.

లక్ష్మణదాసుగారు శ్రీకాకుళంజిల్లాలో యాజ్ అనే జబ్బువుందనీ' అదితగిలిన వాళ్ళకు ముక్కుల్ని చెవుల్ని తినేస్తుందనీ, ఒకటిరెండు పెన్సిలిన్ ఇంజెక్షన్ యిచ్చినంత మాత్రాన నయమవుతుందని, అయినా ప్రభుత్వం ఏమీచెయ్యలేదు అంటున్నారు ఇది పబ్లిక్ హెల్తు క్రిందికి వస్తుందనుకుంటాను. ఈ జబ్బు నయంచెయ్యడానికి యాజ్ కంట్రోల్ అనే స్కీమువుంది. దానికి భారతప్రభుత్వం నుంచి సహాయంకూడా వస్తోంది. ఈవిషయంలో ఈస్కీమును మనరాష్ట్రంలో కూడా త్వరలో అమలుపర్చడానికి భారత ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నాయి. టెలిగ్రాములు కూడా యివ్వడం జరిగింది.

శ్రీ వేమారెడ్డిగారు, నందా నారాయణప్పగారు అనంతపురం హాస్పిటలును గురించి మాట్లాడారు. ప్రస్తుతంవున్న హాస్పిటలు ఆరోగ్యమైన ప్రదేశంలో లేదని ప్రజలకుకూడా చాలా యిబ్బందిగావుందని, దానిని అక్కడనుంచి మార్పించి మరొకస్థలంలో పెట్టాలని చెప్పారు. ధనాభావం

చేత ఇప్పుడు ఈ పనిచెయ్యడం చాలా కష్టమైనపని. టెక్నికల్ స్కూలుకు పంపిస్తే బాగుంటుందని కొందరు చెప్పారు. అది స్కూలుగానే కాకుండా కాలేజి అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాబట్టి అక్కడికి మార్చడానికి వీలు లేదు.

కొందరు సభ్యులు పరాయిదేశం నుంచి ఇంగ్లీషు ఎక్కువగా ఖరీదైన మందులు తెప్పించడంకంటె ఆయుర్వేదము, ప్రకృతి, యూనానీ వైద్యం అభివృద్ధికి కృషిచెయ్యకూడదా అని చెపుతూ కొన్ని సలహాలిచ్చారు. వీరు సలహాలు యివ్వక ముందే మేము కొన్ని కమిటీలను వేసి ఒక్కొక్క కమిటీకి 5000 రూపాయల చొప్పున యిచ్చి ఈ వైద్యవిధానాలు అభివృద్ధిచెయ్యడానికి స్కీములు పంపించమని కోరాము. ఆయుర్వేదము, యూనాని, ప్రకృతివైద్యాలు దేశంలో ఏయేవిధంగా అభివృద్ధిచేస్తే ప్రజలకు లాభంగా వుంటుందో వారి రిపోర్టులు వచ్చాక ఆలోచించి నిర్ణయిస్తాము. ఇది త్వరలోనే జరుగుతుంది.

SRI P. VENKATESWARLU:— School of Indian Medicine పెడతామన్నారు అది ఎక్కడ పెట్టదలిచారు. అది పెట్టేవిషయం ఇప్పుడు ఆలోచనలో వుందా లేదా?

*THE HON SRI D. SANJIVAYYA:_ఆలోచనలోనే వుంది. ఇంకా స్థలనిర్ణయం కాలేదు. విషయనిర్ణయం జరిగింది. స్థలనిర్ణయం జరగాలి. subject by subject జరుగుతుంది. మచిలీపట్నంలో వున్న ఆస్పత్రి భవనాలను అభివృద్ధి పర్చడానికి, క్రొత్తగా భవనాలను నిర్మించడానికి, గ్రామంలో కొందరు విరాళాలుగా యివ్వదలిచామని ప్రభుత్వం అనుమతి యివ్వని కారణంచేత పని ప్రారంభించలేక పోతున్నామని అందుచేత ప్రభుత్వం అనుమతి యివ్వాలని కొందరు సభ్యులు చెప్పారు. ఈ డిమాండుమీద నేను మాట్లాడక పూర్వం ఈ విషయాన్ని గురించి నాతో మాట్లాడారు. మెటర్నిటీ, ఆపరేషన్ వార్డులు కట్టడానికి పర్మిషన్ యిచ్చాము.

బెజవాడలో ఒక హాస్పిటల్ వుంది. అక్కడవున్న స్థలం సరిగ్గా లేనందువల్ల హాస్పిటల్‌ను ఇంకొక-చోట కట్టాలన్నారు. దానికి 3 లక్షల విరాళాలుకూడా ప్రోగుచేస్తామన్నారు. ఇప్పటికి 70 వేలు మాత్రమే ప్రోగయింది. ఈ విషయం వారు నాతో మాట్లాడుతూ మేము చెప్పిన 3 లక్షలు ప్రోగుచెయ్యగలము గాని మేము ఇంతవరకు ప్రోగుచేసిన

డబ్బుకు కొంతవరకైనా పనిచేసి చూపిస్తేగాని మిగతావారు ఉత్సాహంగా ముందుకురారు. మేము పని ప్రారంభం చెయ్యకపోతే వసూలు చేసినడబ్బు వాపసు యివ్వాలి కాబట్టి మేము యేవో కొన్ని శ్లాకులు కట్టడానికి పర్మిషన్ యివ్వమని అడిగారు. దీనిని గురించి ఆలోచిస్తున్నాము. సహాయం చెయ్యటానికి ప్రభుత్వం కృషిచేస్తుంది. ప్రత్యేకంగా కొన్ని విధాలైన హాస్పిటల్సు కట్టండి. దానికి 1 లక్ష రూపాయలు విరాళంగా యిస్తాము. 20 వేలు ఖరీదుగల్గిన భవనము యిస్తున్నాము అని ఒకరు వ్రాశారు. ఈ యివ్వడంలో కొన్ని నిబంధనలు వున్నాయి. విరాళం ఎంతయిస్తారో దానిలో 3వ వంతు బిల్డింగుమీద ఖర్చుపెట్టాలి. మిగిలిన రెండు భాగాలు recurring expenditure క్రింద యివ్వాలి. ఆవిధంగా యివ్వలేక పోతున్నారు. 40 వేలు యిస్తామంటున్నారు. అందులో 12, 13 వేలు బిల్డింగుకు ఖర్చుపెడితేగాని వసతి సౌకర్యాలు సరిగా జరగవు. ఇటువంటివాటి విషయమై ఏమిచేయాలా అని ప్రభుత్వం ఆలోచిస్తోంది. రెండు మూడు సంవత్సరాలకు సరిపడ్డ recurring expenses ను విరాళాల పూర్వకంగా యిస్తే తీసుకుందామా అని ఆలోచిస్తున్నాము. త్వరలోనే ఒక నిర్ణయానికి వస్తాము.

Honorary Doctors కన్సల్టింగుఫీజు తీసుకుంటున్నారని, రోగి యింటికి వెడితే ఈ ఫీజు వసూలుచేస్తున్నారని, ఆవిధంగా యివ్వనివారికి హాస్పటలులో సీటు యివ్వడంలేదని అంటున్నారు. నేను కొంతమంది honorary doctors ను ఎరుగుదును. వాళ్ళు తీసుకోవడంలేదు. కొంత మంది తీసుకుంటూవుండవచ్చు. వున్నవాళ్లంతా హరిశ్చంద్రులనే నేను చెప్పలేను. ఆవిధంగా తీసుకొనేవాళ్ల విషయమై నాదృష్టికి తెస్తే తప్పక చర్య తీసుకుంటాను.

శ్రీ లక్ష్మీనారాయణరెడ్డిగారు చెప్తూ 'మా పెనుగొండలో T. B. hospital పెడితే బాగుంటుంది, అది కృష్ణదేవరాయలు summer camp వేసిన స్థలము, చాలా ఆరోగ్యకరమైన ప్రదేశము అన్నారు. మరికొందరు పాపలిదగ్గర T. B. hospital పెట్టమని కోరుతూ దానికి గాను కర్నూలు జిల్లాబోర్డువారు 1 లక్షరూపాయలు రైల్వేసెస్ ఫండునుంచి యివ్వడానికి తీర్మానం యేకగ్రీవంగా ప్యాస్ చేశారు, సైక్లోన్ రిలీఫ్ ఫండునుంచి ఒకలక్ష యిస్తామన్నారు. కర్నూలు పౌరులు ఒక లక్ష

వసూలు చేస్తామన్నారు. పాపలిదగ్గర పెట్టడానికి 3 లక్షలు వసూలుచేసి యిచ్చినా కొన్ని యిబ్బందులున్నాయి. హాస్పిటల్‌కు కావలసిన భవనాలకే కాకుండా నీటి సరఫరా, గోడ్లువగైరా లన్నింటికీ 12 లక్షలకుపైగా ఖర్చుఅవుతుంది. అక్కడ పెడితే పెనుగొండవారికికూడా అనుకూలంగా వుంటుంది. వారుకూడా విరాళాలివ్వడంలో కొంతభాగం యివ్వడానికి కృషిచెయ్యమని మనవి చేస్తున్నాను.

శ్రీ కావలి నారాయణగారు మాట్లాడుతూ, అది మెడికల్ డిమాండుక్రిందకు రాకపోయినా హెల్తుకు సంబంధించిన విషయం చెప్పారు. గ్రామాలకు సమీపంగా నార వూరేస్తున్నారనీ దానివల్ల దుర్వాసనవచ్చి ఆరోగ్యానికి భంగకరంగా వుందని దానిని తగ్గించే యేర్పాట్లు చెయ్యాలన్నారు ఈ విషయమై Health Inspectors ను పంపించి నేనుకూడా పోయి చూచి పరిస్థితులను చక్కబర్చడానికి కృషి చేస్తాను.

ఇప్పటివరకు ఈ Municipality లు ఉన్న towns లో, Municipalities ద్వారా disposal అవుతుంది. ఈ Medical Development కు Municipality వారుకూడా 10 వేలు యిచ్చేస్థితిలో లేరు. ఈ Medical Development కు, వాటి cost క్రింద కొంత ధన సహాయం వాటికి యిచ్చేందుకు ప్రయత్నం చేస్తామని నేను చెప్తున్నాను. తరువాత M. R. Apparao గారు, Vemareddy garu చాలా చక్కని సలహాలు యిచ్చారు. అవి ఏమిటంటే, జనాభా చాలాపెరిగిపోతోంది, అందుచేత birth control ను దేశంలో ప్రవేశపెట్టాలి అని చెప్పారు. తరువాత Family planning కు సంబంధించిన విషయాలనుకూడా చెప్పారు. ఆ విషయాలను గురించి ఆలోచించుతామని నేను చెప్తున్నాను. Guindy లో ఉన్న Radiology institute, లాంటి Institute ను ఒకదానిని నెలకొల్పడానికి ప్రయత్నిస్తున్నాము. తరువాత B. C. W. Vaccination ను కూడా ఏర్పాటు చేస్తాము. ఒక కోటును ఏర్పాటుచేసి మందు సరఫరాచేయుమని చెప్పాము.

ఆ తరువాత Rural welfare centers ను గురించికూడా కొంత మంది సభ్యులు చెప్పారు. Rural welfare centers ను అభివృద్ధి చేయుటకు, ఇంకా ఎక్కువగా వాటిని నెలకొల్పుతాము. ఈ rural welfare centers లో పనిచేయువారికి 2 సంవత్సరములు ఉచితంగా training

ఇచ్చి వారు, 5 సంవత్సరాలో, 10 సంవత్సరాలో పనిచేయడానికి గాను వారిని contract మీద సంతకం పెట్టించు కుంటాము. తరువాత ఈ rural welfare విషయంలో 2 Mobile Hospitalsను experimantal గా నెలకొల్పాము. ఇవి కనుక సక్రమంగా sucessfulగా ఉంటే 10 కాని, ఇంకా ఎక్కువకాని Mobile Hospitals ను ఏర్పాటు చేస్తామని నేను చెప్తున్నాను. తరువాత కుష్టువ్యాధి నివారణకుగాను తగిన చర్యలు తీసు కుంటామని చెపుతున్నాను. దీని విషయమై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాము. ఇంకా చాలామంది సభ్యులు అనేక సూచనలు చేశారు. అన్నింటిని ఆలోచించి అన్ని ఏర్పాట్లు చేస్తాము. అనంతపురం హాస్పిటల్ విషయమై చెప్పారు. దానివిషయమై ప్రత్యేకమైన ప్రశ్నకూడా వేశారు. ఎక్కడెక్కడ ఏ ఏ Hospital లో ఏమి జరుగుతోందో నాకేమి తెలుస్తుంది. ముందే చెప్తే department నుంచి దానిగురించి information తెలుసు కోవడానికి అవకాశం ఉంటుంది. ఈ Demandను Pass చేయవలసిందిగా కోరుతూ విరమిస్తున్నాను.

SRI C V K RAO :— మంత్రిగారు మాట్లాడుతూ సభ్యులు చేసిన సూచనలను అమలువరచాలంటే 30, 580 రూపాయలు ఖర్చు ఎక్కువవుతుందన్నారు. అంటే వారు ఇదివరకు ఏమైనా వీటికి estimates వేశారా ? లేకపోతే ఊహాగానమా ? ఆ estimates cost కు ఇది అద నంగా ఖర్చవుతుందా ! ఏమిటో తెలియజేస్తారా ?

THE HON SRI D SANJIVAYYA :— estimates లేవు ఏమీ లేవు, అది ఊహాగానమే. ఉజ్జాయింపుని చెప్పినదే. ఖర్చు హెచ్చు కావచ్చు.

MR SPEAKER :— The question is:

That the allotment of Rs. 1, 01, 46, 100 under Demand XVI Medical, be reduced by Rs. 100.

The motion was lost.

MR. SPEAKER :— The question is :

That the Government be granted a sum not exceeding Rs. 1, 01, 46, 100 under Demand XVI-Medical.

The Motion was carried and the demand was made.

The Assembly then adjourned for lunch till 2-30 p. m.

After Lunch - 2-30 p. m.

Demand I - Land Revenue.

THE HON. SRI K KOTI REDDI:— Mr. Speaker, Sir, On the recommendation of the Governor, I move that Government be grante a sum not exceeding Rs. 57,81,800 under Demand I - Land Revenue.

ఈ Demand ను ప్రతిపాదించుతూ Revenue system ను గురించి నేనిదివరకే పోయిన 6 నెలల Budjet Demand లో చెప్పినాను. దానిని గురించి తిరిగి ప్రశంసకు తీసుకరావడము చాలాకాలము వృథా ఐపోతుంది అనుకుంటాను. అందువల్ల ఇప్పుడు ఈ cut motion పెట్టిన నాటికి specific గా చెప్పజాలకపోయినప్పటికి general గా అందరి మనస్సులలో వుండే కొన్ని కొన్ని విషయాలను గురించి ఏదో కొన్ని సంగతులు చెప్పుతాను. సభ్యులు మాట్లాడినతరువాత ఏమైన యిబ్బందికరమైన విషయాలుకాని, క్రొత్తవిషయాలుకాని, వుంటే Government చేయవలసిన వేవైనవుంటే తిరిగి జవాబుచెప్పతాను. మొట్టమొదట యీ సంవత్సరము ఇదివరకు జరిగిన 4-5 సంవత్సరములు బట్టి చూస్తే ఏదో మన అదృష్టమనుకుంటాను. ఎందువల్ల అంటే ఒకవేళ గోదావరి జిల్లాలో వరదలవల్ల కొంతనష్టము వచ్చినప్పటికి, 4, 5 సంవత్సరాలుగా రాయలసీమ మొత్తము, నెల్లూరుజిల్లాలో కొంతభాగము వర్షాలు లేనందువల్ల కరువు రావటము కావలసిన తిండి దొరకక పోవడము, ఈ ప్రభుత్వం అనేక లక్షలు కోట్లు ఖర్చుపెట్టి పనిపాటు లేనటువంటి కూలిజనానికే కాకుండ రైతులకు పని కల్పించడము అవసరము ఏర్పడింది. వారికి అనేక అప్పులు యివ్వవలసి వచ్చింది. యీ సంవత్సరము మొట్టమొదట వర్షాలు లేనందువల్ల కొంత నష్టపడి కూడ తర్వాత మంచి వర్షాలు రావడమువల్ల మొత్తానికి యీ 5-6 సంవత్సరములకంటె మనపరిస్థితి బాగానే వుందని చెప్పటకు సాహసిస్తున్నాను. పరిస్థితులు కొంత చక్కబడినా కూడ 4-5 సంవత్సరాలుగా జరిగినటువంటి సందర్భాన్ని బట్టి కిస్తుల విషయములోగాని, అప్పులు చెల్లించే విషయములోగాని ప్రభుత్వము కొంతవరకు సహాయపడినది. మొట్టమొదట December నెలలోనే రాయలసీమలో వున్న Collectors ను నెల్లూరు జిల్లా కలెక్టరును పిలిపించి వారందరితోటి ఎంతవరకు రైతులనుంచి పన్నులు

వసూలు చేయుటకు సాధ్యమౌతుంది, ఎంతవరకు వాండ్లకు relief యివ్వాలో సంప్రదించి వారి అభిప్రాయము కొంతవరకు తీసుకొని రైతులకు కొన్నివిధాల మేలు చేసినాము. కొన్ని కొన్ని జిల్లాలలో మాత్రమే land revenue collect చేశాము. మిగిలిన జిల్లాలలో సెస్సులు మాత్రము collect చేసి మిగిలిన land revenue post-pone చేశాము. సాధ్యమైనంతవరకు రైతులను హెచ్చుగా తొందర పెట్టకుండ సిస్తులు వసూలు చేయాలని Collector కు Directions యివ్వబడినాయి, చిన్న చిన్న ఉద్యోగస్తులకు కూడ సాధ్యమైనంత వరకు రైతులకు అనుకూలంగా పోవలసిందని నోటిమాటలతో చెప్పాము. కొన్ని ప్రదేశములలో హెచ్చుగా నిర్బందము చేయవలసిన పరిస్థితులువున్న కూడ నిర్బంధాలు చేయలేదని నా నమ్మకము.

ఇంక రెండవవిషయం. బహుశః కొన్నిజిల్లాలకు డిసెంబరు నెలలో కిస్తు వసూలుచేస్తారు. నవంబరు డిశెంబరు నెలలలో రైతులకు పంటలు పండి రావచ్చును. ఆంధ్రరాష్ట్రంలో వేరుసెనగపంట డిశెంబరు జాన్యవరిలో వస్తుంది. అటుసంటిచోట్లకూడా డిశెంబరు కిస్తీ పోస్టుపోనుచేసి జనవరి, ఫిబ్రవరి, మార్చి మాసాలలో వసూలు చెయ్యాలని ఇన్‌స్ట్రిక్షన్సు ఇచ్చాను. లోను ఇన్‌స్టాల్‌మెంట్సు విషయములోకూడా ఉత్తర్వులు ఇచ్చాము. రెండవపంట వరి చేతికివచ్చిన తరువాత అంటే మార్చిలో వసూలుచెయ్యమని చెప్పాను. ఈ ఉత్తర్వులు నెల్లూరులో కొంత భాగానికి చిత్తూరులో కొంతభాగానికి అంటే చెరువులమీద ఆధారపడేవారికి లాభించవచ్చును.

ఎస్టేటులాండు రెవెన్యూక్రింద ఈ డిమాండులో హెచ్చుగా వుంది. దీనిని గురించి కట్టుమోషనాలుకుండా చాలావచ్చినవి. ఈ ల్యాండు రెవెన్యూసిస్టం మనదేశంలో చాలా పురాతనమైనది. దీనిలో జమీందారీ అని, ఈనాందారీ అని, రైతువారీ అని మూడుతరగతులు ఉన్నాయి. ఈ జమీందారీ ఈనాందారి సిస్టములు పోవలెనని చాలా రోజులనుండి ప్రయత్నములు, గవర్నమెంటుకూను, భూమి అనుభవించే వాడికి మధ్య మూడవవాడు భూస్వామి ఉండకూడదని మనము అందరము అంటున్నాము. గాని ఈ మధ్యతరగతివారిని ఏవిధముగా పోగొట్టవలెననే విషయంలో అభిప్రాయభేదములు ఉంటూవచ్చినవి. 1929 Estate Land Act ప్యాసు కాకమునుపు అనేక తీర్పులు ఉన్నవి. రైతులు వంశ

[The Hon Sri K Koti Reddi] [20 th March 1954

పారంపరంగా దస్తావేజులమూలముగా వచ్చిన భూముల విషయమై రైతులకు Tenancy (occupancy) right వచ్చిందని తీర్పులు ఉన్నవి. Madras Estates Land Act ప్యాసు చేసినాము. దానిలో రెండు హక్కులు ఉన్నవి ఒకటి–రైతుహక్కు, రెండవది–రాజభాగంగాని నగరిభాగం అని అంటారు. ఇనాం గ్రామాలలో ఈ నగరిహక్కు, రైతుహక్కు కొన్ని గ్రామాలలో ఉండినట్లు కొన్నింట లేనట్లు డాక్యుమెంట్లనుబట్టి తెలుస్తుంది. రైతుభాగము, నగరిభాగము ఒకరి చేతులోవుంటే అది మినహాయించినారు. జమీందారుకు 1909 నుండి Estate Land Act ప్యాసు అయ్యేవరకు రెండు హక్కులు లేవు. జమీందార్లకు స్వంతకమతాలని Home farms అని అంటారు ఇంగ్లాండులో. వీటిలో మేలువారంహక్కుగాని కుడువరంహక్కులేదు అని చెప్పారు. ఇనాందార్లకుకూడా ఈ విధమైనహక్కు వుండవలెనని చెప్పేరు. అంతకుముందు 1908 జమీందారి సెటిలుమెంటు కాకముందు ఇనాములు హిందూరాజులు, మహమ్మదీయ రాజులు గ్రామాదులకు గ్రామాలు ఇచ్చినారు. వాటిలో కొన్నింటికి రెండుహక్కులువున్నవి. కొన్నింటికి లేవు. భూమి బీడుగావుంటుంది. రైతులు లేని గ్రామంలో అటువంటప్పుడు ఒకరికి ఇచ్చినప్పుడు ఆయన రైతులను చేరతీసుకోవచ్చును. అప్పుడు తనకులేని హక్కు ఆ రైతులకు ఎలాగు వస్తుంది. రైతువారీహక్కు వుండే గ్రామాలు వున్నవి.

హోంఫారముల గురించి ట్రిబ్యునల్సువేసినాము. 1936 లో ఇనాములచట్టం జరిగింది. అన్ని ఇనాములుకూడా 1909 act ప్రకారము ఇనాంగ్రామాలను చేర్చాలిఅన్నారు. అయితే రెంటి విషయంలో మాత్రము పట్టాలకు ఒక సంవత్సరం assessment అన్నారు. గుత్త గురించి ఏర్పాటుఏమీ చెయ్యలేదు. 1936 లో ఒక అక్టు చేసినారు. 1946 లో rent reduction act తరువాత abolition act వచ్చింది. ఇనాములకు రెంటురిడక్షను అక్టు వర్తిస్తుందని ప్రభుత్వ అభిప్రాయము. ఈ విషయం హైకోర్టుకు రాలేదు.

ఇది యిట్లుండగా 1908వ అక్టులో the whole Inam village అనే ఎక్స్‌ప్రెషన్ ఉంది. whole Inam గ్రామాలు ఇనాములలో చేరవని హైకోర్టు తీర్పులుకూడ ఉన్నవి. అయితే 1908 అక్టు అప్లికేషన్ లేకుండ పోయింది. దానికి సంబంధించిన రెంటు రెడక్షన్ act గాని,

అబాలిషన్ ఆక్టుగాని చెల్లవని, దానిని గురించి అనేకచోట్ల తగవులు ఉన్నాయి. నేనుకూడ ఆలోచిస్తు ఉన్నాను. ఈలోపున నేను శ్రీకాకుళం వెళ్ళాను. ఒకప్రక్కన రైతులు మాకు పర్మినెంటు ఆక్యుపెన్సీ రైట్లు యివ్వవలెనని మెమొరాండాలు ఇచ్చారు. ఇంకొక ప్రక్కన ఇనాందార్లు వచ్చారు ఈబిల్లు దీనికి అన్వయించదని, అన్వయించినా అన్వయించక పోయినా, మేము చాలా బీదలుగ ఉన్నాము. మాగతి కూడా మీరు చూడవలెనుకదా అని వాండ్లు చెప్పకొన్నారు. నేను అనుకోలేదు, ఈ యినాందార్లు యింతబీదవాండ్లుగ ఉంటారా. అని నాకు సందేహం ఉండెను. విచారించాను. అందులోకూడ బీదవాండ్లు వున్నారు. దీనికి కారణం ఏమంటే, 60,70,80 సంవత్సరాలు కానడంతో, కొడుకులు, మనుమళ్ళు పుట్టడంతో ఇనాములు పంచుకొనడంతో, 10, 5, 2, 1 ఎకరములు వచ్చినట్లు తెలుస్తుంది. నాకు ఆశ్చర్యం కలిగింది. కౌలుదారు చెప్పినది బాగానే ఉన్నది అని అనుకుంటే, ఇనాముదార్ల సంగతికూడా ఆలాగే వుంది అని తెలుసుకున్నాను. నాకు అభిప్రాయభేదాలు కలిగింది. బీదలుగ వుండే వాండ్లకు సహాయము చేయవలెనని వుంటుంది. రైతులు అయినాసరే, జమీందారులు అయినాసరే, సహాయము చేయవలసిందే. 1908వ ఆక్టులో చేరనటువంటి ఇనాము గ్రామాలు ఉంటే వానిని ఏమి చేయువలెను. వీటిని 1908 ఆక్టులో చేరిస్తే, రెంటు రిడక్షన్ ఆక్టు కూడా అమలు చేయవలసి వుంటుంది. గ్రెయిను రెంటు వస్తుంది ఇప్పుడు. ఎకరానికి రెండు మూడు బస్తాలు వస్తుంది. రెంటు రిడక్షన్ఆక్టు అప్లయి చేస్తే ఎకరానికి 2, 3 రూపాయలు వస్తుంది. అందువల్ల వారుకూడ కష్టపడవలసి వస్తుంది. పూర్వమునుండి అనుభవిస్తున్న వారికి గ్రెయిను రెంటు తీసివేస్తే చాలా అన్యాయం జరుగుతుంది వారికి కాబట్టి దీనినిగురించి, వీరు వారు చెడకుండా గోవిందరావుగారు ఏదైనా సజెషన్ చేస్తారని అనుకొంటాను. ఇనాందార్లు నష్టపడకుండా వుండడానికి ఏదైన సదుపాయం చేయువలసిన అవసరంవుంది అని నేను చెప్పతున్నాను. ఇనాందార్లు చాలా బీదవారుగ వున్నారని మీరందరు ఒప్పుకుంటారని నేను అనుకొంటాను. ఏప్రిలు ఆఖరులోపల అందరిని కలిపి ఏవిధంగా చేస్తే బాగావుంటుందో ఆలోచించవలసి వుంటుంది. రెంటు రిడక్షన్ ఆక్టు ప్యాసుఅయిన తరువాత, అబాలిషన్ ఆక్టు వచ్చినతరువాత కాంగ్రెస్‌వారు కూడ, యిటువంటి ఇనాములను అబాలిషన్ ఆక్టునుంచి తొలగించడం చేసినారు. ఏ కారణం

వల్ల అలాజరిగిందో నేనుచెప్పలేను. ఈ రెంటు రిడక్షన్ ఆక్టు, అబాలిషన్ ఆక్టునుగురించి మా రివెన్యూ బోర్డులోవుంది. వాండ్ల సలహాలు తీసుకొని ఏదో ఒక తరహాగా ఒక చట్టం చేయవలెనని వున్నాము. జమీందార్లు తీసుకొన్నాము. ఇనాములు తీసుకొన్నాము. మధ్య కొన్ని ఆటంకాలు వచ్చాయి, దమ్మిడీకూడ వసూలు కాకపోయింది. ఇదిఅంతా చాలా కాంప్లికేటెడ్ విషయం. ఒకవిధమైన తీర్పుకు రావలసి యున్నది.

ఈ act లో కొన్ని లోపాలు వుండటంవల్ల రైతుల వద్ద రెండు సార్లు శిస్తు వసూలు చేయవలసిన అవుసరం వచ్చింది. రైతులు ఆ విధంగా యిచ్చివుంటే, ఇకముందు రైతులవద్ద వసూలు చేయవద్దని చెప్పాము. జమిందారులు కొందరు, రైతులవద్ద శిస్తులు వసూలు చేసుకున్నారు. ఆ రైతులకు మనం compensation యివ్వవలసి వస్తున్నది. ఇప్పుడు ఆ రైతులవద్ద శిస్తువసూలుచేయవద్దని చెప్పాము. నా Notice లోకి వచ్చినంతవరకు ఆ ప్రకారమే చేస్తున్నాను. రైతులవద్ద రెండవ సారి శిస్తు వసూలు చేయవద్దని, యిదివరకే చెప్పాను. Land Reform/- దీనిని గురించి general గా రెండు విధాల Reforms వున్నాయి. 1 Land Revenue System. ఈ reform system ఎంత చెయ్యాలి Standard land ఎంత చెయ్యాలి? ఒకేసారి standard చేయవలెనా? ఎప్పుడెప్పుడు increase చెయ్యాలి? crop వారీగా యీ system తగ్గించాలా మిగులు revenue system ను బట్టి చెయ్యాలా? లేక general గా అంతా ఒకేసారిగా చేర్చటమా? లేదా? అని ఆలోచించాలి. అవుసరమైతే ఒక కమిటీని వేసి, చేయవలసివస్తే - అదిగూడా ఆలోచించవలసిన విషయం. కాబట్టి దీనిలో వుండే సాధకబాధకాలు చూసుకొని చేస్తాం. ఈ system ను reform చేస్తే పనులు త్వరగా కావలసి వుంటుంది. రెండవది Land reform ప్రస్తుత పరిస్థితులనుబట్టి ఈ భూమిని ఏవిధంగా చేస్తే జనసామాన్యానికి సౌకర్యంగా వుంటుందనేది దీని విషయములో main object గా వున్నది, ప్రజోపకారంగా వుండాలి. అందరికీ ఉపయోగకరముగా లేకపోయినా majority people తృప్తిపడేలాగా వుండాలని గూడ యీ reform చేయవలసి వున్నది. మన దేశ పరిస్థితులనుబట్టి, మనం, ఈ reform చేస్తున్నప్పటికీ హెచ్చుగా వుత్పత్తిచేసి, జనసామాన్యానికి కొంతవరకైనా తృప్తికరంగా వుండేటట్లుగా ఈ రెండులక్ష్యాలను, పెట్టుకొనవలసి వుంటుంది. ప్రాపర్టియిటరు

system ఒకటివుంది. కోఆపరేటివ్ farming ద్వారా కొంత మేలుకలుగు తుందని ఒక అభిప్రాయంవుంది. లంకలు, కొల్లేరుభూములను కో-ఆప రేటివ్ system చేసి, ఇప్పుడు కొన్ని తీసుకున్నారు. మూడవది collective farming పద్ధతి ఒకటి వున్నది. అదికూడ ఎంతవరకు జరుగు తుందో తెలియదు. కమ్యూనిస్టులు figures చాలా ఎక్కువ అయిన వన్నారు. అల్లాజరిగితే సంతోషమే. 5 యకరాలు, 4 యకరాలు యిస్తా మని చెప్పారు. జరిగితే సంతోషమే.

మన లక్ష్యాలను సాధించడానికి ఏమిచెయ్యాలి? అని ఆలోచన చేయవలసి వున్నది. వీటిని ఆచరణలోనికి తీసుకొనిరావలెననే అభిప్రా యముతో కే, చాలా కమిటీలువేశాము. సుబ్రహ్మణ్యం కమిటీ ఒకటి వేశాము. రాఘవేంద్రరావు కమిటీ ఒకటివేశాం. కుమరప్పకమిటీ ఒకటి వుంది. అందులో కొన్ని ముఖ్యమైన అభిప్రాయాలు వున్నాయి. సేద్యం చేసేవాడికి ఎంతభూమి యివ్వవలసివున్నది. ఇంతకంటే ఎక్కువ చేయ కూడదనే నిర్బంధం చేయవలెనా? లేదా? సేద్యం చేయకుండావుండే భూస్వామికి వుండేదిఎంత? ఇవన్ని చూడాలి. Basic Holding వల్ల చాలా production తగ్గిపోతుంది. వీటిమధ్య ఒక economic (ఎకన మిక్) unit గా వుంటే సేద్యం బాగుంటుందని అంటున్నారు. దీనిమీద అభిప్రాయాలు పెద్దలు చేస్తూవున్నారు. శిస్తు ఎంతయిస్తే అంతభూమి వుండాలనే ఒక అభిప్రాయంకూడ వస్తున్నది. దానిమీద India Government కూడ general suggestions చేశారు.

ఏ విధంగాచేస్తే బాగుంటుందో ఆ విధంగా చేయమని general suggestions యిచ్చారు. కాంగ్రెస్ యొక్క లక్ష్యమును సాధించే దానికే వీరు చెప్పారు. estate ల Holdings ను గురించి enquiry చేయ బోతున్నారు. దీనికి మన గవర్నమెంటుగూడ ఒప్పుకున్నది. ఈ Land reform చేసే దానికి యీ గవర్నమెంటు పూనుకున్నది. ఇందును గురించి మనం చేయవలసిన సమాచారన్ని సేకరించి economic Holding అనుభవం గురించి తెలుసుకోవలసివుంది. జర్మని, రష్యా మొదలైన రాష్ట్రాలలోగూడ యుద్ధానంతరం యీ solution చేశారు. దీని విషయంలో త్వరలో ఒక కమిటీని ఏర్పాటుచేసి ఈ విషయమంతా వారి ముందు పెట్టుతాము.

SRI K. RAJAGOPALA RAO:—అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడటానికి టైము లిమిట్ లేదా ?

Mr SPEAKER:— The practice is not to limit the time to the Hon. Minister.

SRI T N VENKATASUBBA REDDI:— Sir, the House may be aware that in the Madras Legislative Assembly, the practice was that the time allotted for each Demand, whether it be one hour or four hours, was completely left for the members of the House to discuss the Demand. The time taken in introducing the Demand by the Minister and that taken by him for reply - both were excluded in that allotment of time. This has been the practice in the other parliaments of the world. I think we may follow the precedent in the Madras Assembly.

Mr SPEAKER:— ఇది చాలా పెద్ద Subject అంకావల్ల మంత్రిగారి ఉపన్యాసం కొంచెము దీర్ఘంగా వుంటుంది. కాబట్టి చెప్పనివ్వండి.

SRI K GOVINDA RAO :— అధ్యక్షా, దీనితోపాటు నేను కోరేది ఏమిటంటే Budget demand move చేసేటప్పుడు, ఈ agrarian reforms విషయంలో ప్రభుత్వముకోవుండే అన్నిసమస్యలును, సమీక్షించి చర్చించుటకు అవకాశమిచ్చినట్లయితే చాలా కాలయాపన అవుతుందని మీకు విజ్ఞప్తిచేస్తున్నాము.

SRI K RAJAGOPALA RAO :— వెంకటసుబ్బారెడ్డిగారు raise చేసినటువంటి దానిపైన మీ అభిప్రాయమేమో తెలుపుతారా.

Mr SPEAKER :— ఈ demands కు last date 29th. ఆ తేదీకి ఇవి ముగించవలసియుంటుంది.

SRI M. VEERABHADRAM :— 26 వ తేదీకే ముగించాలండి.

Mr. SPEAKER :— కనుకనే our time is very limited. అటువంటప్పుడు Ministers కు అదనంగా time ఎట్లాగ ఇవ్వడం అంటున్నాను.

20 th March 1954]

SRI T. N. VENKATA SUBBA REDDI :— Whatever the number of Demands and the time allotted for each Demand is, we do not object to that; even if you allot one hour for each Demand, we do not object. I only say, that the time so allotted for each Demand should be utilised solely for the members and for them only. The time taken by the Minister in introducing the Demand and that taken by him for replying to the debate should not be included in that allotted time. Even if you give, instead of four hours, one hour for this Demand, we do not object to it. We want that one hour should be given to the members to discuss the Demand.

Mr. SPEAKER:—సరే చూద్దాము లెండి.

THE HON. SRI K. KOTI REDDI:— అధ్యక్షా, demands అన్నిటి పైకి ఇది మొదటి Demand. ఇదిచాలా ముఖ్యమైనటువంటిది. ఇది తెలిస్తే, అన్నిటికి 1, 2, 3, గంటలు time ఇస్తే, దీనికి 4 గంటలు ఇచ్చారు. అన్ని విషయాలు దీంట్లో వుంటాయి. సభ్యులు యిచ్చినటువంటి cut motions చూచినప్పటికిని, ఈ demand మీద ఎక్కువ వున్నాయి. దీన్ని బట్టిచూస్తే సభ్యులు దీనికే ఎక్కువ importance attach చేస్తున్నారని తెలుస్తుంది.

SRI K. RAJAGOPALA RAO:— On a point of order, Sir, తమరు చెప్పినటువంటిది సరిగాయున్నది. కాని, మంత్రిగారి ధోరణిచూస్తే 4 గంటలకు వదలిపెట్టేటట్లు కన్పడలేదు. కనుక తమరు ruling ఇవ్వాలి.

Mr. SPEAKER:—కాస్త త్వరగా close చేయండి.

THE HON SRI. K. KOTI REDDI:— త్వరగానే ముగించేందుకు ప్రయత్నము చేస్తాను.

Mr. SPEAKER:— Hon. Minister must touch all the points, but on each point, he must be brief, because he has got another opportunity in replying.

THE HON SRI K. KOTI REDDI :— జమీందార్లకు compensation ఇవ్వకుంటే బాగుంటుందని క్రిందటిసారి, చెప్పారు. ఈసారి పది సంవ

త్సరములవరకు దీన్ని post pone చేయండి అన్నారు. మరికొంతమంది ఏదో నామకార్థంగా కళ్ళనీళ్ళు తుడిచేదానికి కొద్దిగా ఇవ్వండన్నారు. ఇంకా కొంతమంది bonds యివ్వండి అన్నారు. ఈవిధంగా అభిప్రాయాలున్నాయి. దీట్లో ఏది ఆచరణలో పెట్టాలో తేల్చుకోవాలి. large holdings వుండకూడదని చెప్పారు. అయినప్పటికీ వాళ్ళు చాలామంది వున్నారు. ఆ విధంగా చేసినట్లయితే వారికి తగినటువంటి compensation ఇవ్వవలసి యుంటుంది compensation అనే సిద్ధాన్ని legal గా comment చేసినట్లయితే, reasonable compensation అని అర్థమవుతుంది. న్యాయంగా ఇవ్వవలసి యుంటుంది, spurious గా కాదు. ఏ reform అయినా ఆలోచించేటప్పుడు, మనశక్తి సామర్థ్యాలు కూడ చూసుకోవలసి యుంటుంది. వీటివిషయములో notification చేయవలసి యుంటుంది. notification చేసినతరువాత 6 నెలలలో compensation ఇవ్వవలసి యున్నది సంవత్సరం, సంవత్సరం interim compensation ఇవ్వవలసి యుంటుంది. ఇనాములు తీసుకోవాలని కూడ అంటున్నారు. దీనికి కూడ చాలా మొత్తము కావలసి యుంటుంది. ఇంకొకా గవర్నమెంటు గమనించవలసి యుంటుంది. ఒకవేళ, హెచ్చుగా భూమి వుంటే భూస్వాములకు compensation ఇచ్చో, లేక compensation లేకుండా ఏవిధంగాను రానివట్టింలో, కొంతవరకు కౌలుదార్లకు సేద్యము చేసేవారికి security గా Tenancy Rules చేయవలసి వస్తుంది. ఇప్పుడు ఎంతవరకు fair rent, ఎంతకాలం వరకు, అనగా 1 సంవత్సరమా, 5 సంవత్సరాలో, ఎంతవరకు కౌలుకు ఇస్తే security of tenancy ఇవ్వాలో, land tenure ఇదంతా ఆలోచించి ఒక బిల్లు తయారు చేయవలసి యున్నది.

Mr. SPEAKER:— The time at our disposal is precious and short.

THE HON SRI K. KOTI RFDDI:— ఇక corruption విషయం గురించి ఈ department లో అది చాలా వున్నదని కొంతమంది చెప్పారు. దీన్ని గురించి ఇదివరకే చెప్పాను. గొడవది ఎక్కువగా supplies తీసుకొంటారనికూడ చెప్పారు. వీటిని జనరల్‌గా చెప్పకుండా ఏవైనా specific instances మా నోటీసుకు వచ్చినపుడు వాటి నిజము కనుకొని వాటిని రుజువు చేసేభారముకూడ కొంతవరకు వహించినట్లయితే వాటిమీద మేము action తీసుకొని కొంతమందిని dismiss చేస్తే

నిజంగా ఈ corruption, supplies తగ్గిపోతుంది కనుక ఈ విషయంలో జనరల్‌గా చెప్పడంవల్ల లాభములేదు, జనరల్‌గా మాకుకూడ తెలుసును. అయితే specific instances తెలియనందువల్ల ఏమి చేయలేకుండా ఉన్నాము. అందువల్ల అటువంటి specific instances చెప్పి వాటిని ఋవుచేసేభారముకూడా కొంతవహించండి. తప్పక చర్యతీసుకుంటాము. అప్పుడు ఈ department మాత్రమే కాదు. అన్ని departments కూడ బాగుపడతాయి.

Mr. SPEAKER :— The motion is :

That Government be granted a sum not exceeding Rs. 57, 81, 800 under Demand I - Land Revenue.

There are several cut motions under this Demand. The cut motions of Sri Vavilala Gopalakrishnayya and Sri C. Ramalingaiah, I am selecting for being moved. The other cut motions shall be deemed to have been moved.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— అధ్యక్షా, ప్రభుత్వమువారు ప్రవేశపెట్టిన ల్యాండు రెవిన్యూ డిమాండును నేను నూరు రూపాయలు తగ్గించవలసిందిగా యీ క్రింది కోతతీర్మానమును ఉపపాదిస్తున్నాను.

Mr. Speaker:— Sir, I beg to move,

To reduce the allotment of Rs. 57, 81, 800 under Demand I-Land Revenue by Rs. 100.

SRI C. RAMALINGAIAH:— అధ్యక్షా, నేను యీ ల్యాండు రెవెన్యూ డిమాండు విషయములో నాపేరుతో యిచ్చిన కోత తీర్మానము యిప్పుడు ఉపపాదిస్తున్నాను.

Mr. Speaker, Sir, I beg to move:

To reduce the allotment of Rs. 57,81,800 under Demand I - Land Revenue by Rs. 100.

*SRI VAVILALA GOPALAKRISHNAYYA:— అధ్యక్షా, ఈల్యాండు రెవిన్యూ డిమాండు చాలా చిన్నమొత్తముగా కనబడుతున్నప్పటికిని, ఆంధ్రదేశములో వ్యవసాయ జీవనమే చాలా ప్రధానమైన జీవనముగనుక యీ డిమాండును గురించి నేను నా అభిప్రాయాలను వెల్లడించు చున్నాను.

దేశానికి స్వాతంత్ర్యము వచ్చిందని సంతోషించినందుకు మాకు అటుతరువాత ఆంధ్రరాష్ట్రం వచ్చిందని కూడా సంతోషిస్తున్నాము ఈ సందర్భములో యీ క్రింది విషయాలు గమనించ కోరుతున్నాను.

"What shall it profit the masses of this country, the peasantry, the landless labourers, the workers, the shop-keepers, the artisans, if every one of the offices held by Englishmen in India to day is held by an Indian or an Andhra?

ఈ విధంగా కాంగ్రెస్‌వారు తలపెట్టిన Land Reforms ను గురించి చెప్పబడినది. ఇప్పుడు మనకు ఆంధ్రరాష్ట్రము వచ్చింది. ఆంధ్ర రాష్ట్రము వచ్చిన తరువాతగూడా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కాంగ్రెసు అధ్యక్షునుగానే కాకుండా, మన దేశానికి ప్రధాన మంత్రిగా వుంటున్నాడు. వారు ఆ పద్ధతినే అవలంభిస్తారని అనుకోవడం సహజం. స్వరాజ్యము మన దేశానికి వచ్చిన తరువాత ప్రజలలో ఏమాత్రము మార్పు వచ్చింది? ఈ భూసమస్యను గురించి, వ్యవసాయ విధానం గురించి ఆలోచించడము అనేది యిప్పటిసంగతి కాదు. ఒక్కరికొరకు కాదు. దేశ ములో వ్యవసాయముమీద జీవించే వారందరినీ గురించిన సమస్య. దీనికి కాంగ్రెసు మొత్తము బాధ్యత వహించవలసిన సమస్య. ఈ విషయ ములో మరికొన్ని విషయాలు చదువుచున్నాను.

It may benefit them a little as they can bring more pressure to bear on them or prefer them to an alien Government. But fundamentally the condition cannot improve until the social fabric is changed, and I think that the only effective change can be the foundation of a democratic socialistic State.

(This is an extract of what Pandit Jawaharlal Nehru said. I am taking it from the book 'Land Reforms in India' by H. D. Malaviya. P-18—19)

But here it is more important to pay heavy salaries to officials and spend money on the army. 'అంతేగాని' No one thinks of the poor peasant who is the backbone of the country. And as the peasant is weak and poor, the country is weak and

poor. We must put an end to this if we have to build up a prosperous India full of healthy and educated men and women. The future of India lies with the peasantry.

అయితే ఇది ఆంధ్రదేశానికికూడా అన్వయిస్తుంది. అందువల్ల యీనాడు మనదేశములో పరిస్థితులనుబట్టి వ్యవసాయ సంస్కరణలు కావాలని ప్రజలు ఆందోళన చేస్తూంటే, కమిటీలు, కమిటీలు అని ప్రభుత్వమువారు చెబుతూ వస్తున్నారు. ఆరోజు నుంచి యీరోజు వరకూ అనేక కమిటీలను ప్రభుత్వమువారు వేయడమయింది. వారు రిపోర్టులు పంపడ మయింది. అవన్ని ఏమైనవోకూడా తెలియకుండా వుంటున్నది. మొట్టమొదట 1949 సంవత్సరములో కుమరప్ప కమిటీని వేశారు. వారు వ్యవసాయదార్ల పరిస్థితులను పరిశీలించి వ్యవసాయముచేసే కౌలుదారుకు పంటలో 2/3వ వంతు అనిన్ని, స్వంతదారైన భూస్వామికి 1/3 వంతు అనిన్ని నిర్ధారణ చేయవచ్చునని సిఫారసు చేశారు. దానితరువాత వచ్చిన మంత్రివర్గము, అది పనికిరాదని చెప్పి రాఘవేంద్రరావు గారిని ప్రత్యేకాధికారిగా వేశారు. ఆయన తన రిపోర్టుపంపిస్తే వారుచేసిన సిఫార్సులు చాలా drastic గాను, ప్రమాదభరితంగాను వున్నవని చెప్పి, ఆ సిఫార్సులు అమలుపరిస్తే వ్యవసాయవిధానముఅంతా తలక్రిందులవుతుందని చెప్పి, అవి మార్చి వేరేపద్ధతి ఆలోచించాలిఅని చెప్పి, కాలము గడుపుతూ వచ్చారు, చిట్టచివరకు రాఘవేంద్రరావు రిపోర్టు ప్రజలముందుకు రాలేదు. అన్నిగూడ మూలకు త్రోసిపారవేశారు. అసలు కుమరప్ప కమిటీ సిఫార్సులు మొదట్లోనే త్రోసివేశారు. తరువాత కొంతకాలానికి రాఘవేంద్రరావు కమిటీ సూచనలను ప్రాతిపదికగా తీసుకొని మద్రాసు ప్రభుత్వమువారు సుబ్రహ్మణ్యము కమిటీ అని వేరేవేసి, ఒకరిపోర్టు తయారు చేయమన్నారు. ఆ కమిటీవారు రిపోర్టు తయారుచేయడములో రెండు భాగాలుగా తయారుచేశారు. అందులో మొదటిభాగములో ముఖ్యంగా Tenancy అంటే కౌలుదారి విధానాన్ని గురించి వుంది తరువాత రెండవ భాగములో భూమిశిస్తు ఏవిధంగా వుండాలి అనివుంది. అది కుమరప్ప కమిటీ సూచనలు విస్మరించింది. అయినా యీరిపోర్టు ప్రజల కందించారే గాని సూచనలను అమలుజరిపే ప్రయత్నము చేయలేదు. కౌలుదారీ విధానం అంతాచూస్తే తీవ్రాందోళన ఫలితంగా ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో మనము వుంటున్నప్పుడు తంజావూరు పన్నయాలుచట్టం అని తెచ్చారు. ఆ యాక్టు అయినను రాష్ట్రానికంతటకు అమలుజరుపుతారా అని

[Sri Vavilala Gopalakrishnayya] [20 th March 1954

అడిగితే, కాదు యిది ఒక్క తంజావూరుజిల్లా మాత్రమే అన్వయింపచేస్తున్నాము. తక్కిన జిల్లాలసంగతి యిదివిట్లా పనిచేస్తుందో చూచి, ఆ తరువాత ఆలోచిస్తామని అన్నారు.

ఇప్పుడు మనకు ఆంధ్రరాష్ట్రము వేరే ఏర్పడ్డది. మన రాష్ట్రంలో చాలామటుకు వ్యవసాయమే ప్రజలకు జీవనము కాబట్టి వ్యవసాయదార్లు ఆర్థికంగా వెనుకబడియున్నారు. భూసంస్కరణలు తీసుకురావడము చాలా ముఖ్యావసరము అని నేను ఎన్నోసార్లు అడుగుతూవస్తే, విశ్వనాథంగారు ఆంధ్రరాష్ట్రమునకు ఆర్థికమంత్రిగా వచ్చి రాకపూర్వమే, తను ఒకబిల్లు వ్యవసాయవిధానాన్నిగురించి తేబోతున్నానని చెప్పారు. ఈ విషయము పత్రికలలోగూడా వేశారు. ఈ నాడు ఆ బిలు ఎక్కడని ప్రశ్నిస్తే, యివ్వాళనే తెస్తానని చెప్పలేదు, దాన్నిగురించి ఆంధ్రరాష్ట్రము ఏర్పడగానే, యిది అంత సులభమైన సమస్యకాదు కాబట్టి దీన్నిగురించి ఆలోచించి చేయవలసివున్నదని విశ్వనాథంగారు అంటున్నారు. ఈ భూసంస్కరణలు ఎందువల్ల త్వరలో అమలుకు తేవాలని అంటున్నానంటే, భూమి విషయములో భూస్వాములకు కౌలుదార్లకు తగాదాలు ఎక్కువఅయినవి. కౌలుదారులను పొలాలనుండి తరిమివేస్తున్నారు. ఇందులో అన్యాయాలు అనేకవిధాలుగా జరుగుచున్నవి. కేసులు యెక్కువౌతున్నవి గనుక ప్రజలలో శాంతి నెలకొల్పటానికి యీ సంస్కరణలను త్వరలో అమలులోకి తేవాలని చాలా రోజులుగా విశ్వనాథంగారికి నచ్చచెబుతూ వున్నాను గాని, ప్రభుత్వము యీ విషయము ఎత్తుకోకుండా, యిదిగో ఆలోచిస్తున్నామని సమాధానము యిస్తున్నారు.

ఉదాహరణకు ఒకవిషయము చెబుతున్నాను. మా సత్తెనపల్లి తాలూకాలో నథవల్లి గ్రామములో యిప్పటికి ఎన్నో సంవత్సరాలనుంచి సాగుచేస్తున్న పొలమును లాగుకుంటే, తరువాత అది హైకోర్టులో రిట్టువేసి, ఆ తరువాత ఆర్డరు తెచ్చుకున్నప్పటికిగూడా, ఆ ఆర్డరు నాకు అందలేదనిచెప్పి, పోష్టులు వాళ్ళను కట్టుకొని ఆర్డరును ఖాతరుకాకుండాచేసి, సర్కిల్ యిన్స్పెక్టరును, మేజిస్ట్రేటును, యింకా పోలీసు సిబ్బందితో వచ్చి, ఆ పొలము చేస్తున్నవాళ్ళను పొలమునుంచి వెళ్ళగొట్టి నోటిముందుకు వచ్చిన పైరు కోసుకుపోయారు. కాబట్టి యిటువంటి తగాయిదాలు, కోర్టుకేసులు కావడం జరుగుతున్నందున, త్వరలో భూసంస్కరణల బిల్లు తెమ్మని కోరుతూవుంటే, యింకా వ్యవసాయదార్ల బిల్లు, land holdings

limit విషయము యింకా తేలలేదని ప్రభుత్వం చెప్పుతూ ఇంకొక కమిటీని మనరాష్ట్రములోని పరిస్థితులను బట్టి. ఆలోచించి రిపోర్టు తయారు చేయిస్తామని అంటున్నారు. ఈ విషయములో నేను ఒక సంగతి చెబుతున్నాను. ఇందుకు నన్ను క్షమించా లంటున్నాను. ఇదంతా చూస్తే ఎట్లా వుందంటే, ఒక్కొక్క మంత్రివర్గం రావటం, ఒక కమిటీని వేయడం, ఆతరువాత ఆ కమిటీ రిపోర్టు రావడం, దాన్ని పరిశీలిస్తున్నామని చెప్పడం యింతటిలోనే యింకొక మంత్రివర్గం ప్రభుత్వానికి రావటం, అదివచ్చి, ఆ కమిటీ రిపోర్టు అలావుండనియ్యండి అని, యింకొక కమిటీని వేయడం, అదిగూడా రిపోర్టు పంపడం—యిదంత చూస్తే మంత్రివర్గం మారినప్పుడల్లా ఒక్కొక్క కమిటీని వేయడం, పుస్తకాల రూపములో రిపోర్టులను తయారు చేయించి పెట్టుకోవడం జరుగుతున్నది, గాని ఒకటీగూడా బయటికి రాలేదు. ఈ పుస్తకాలన్నీ వ్యనసాయదార్ల నెత్తిన పెట్టితే, వాళ్ళు యీ బరువుఅంతా భరించగలరో లేరో, చెప్పలేను. కాబట్టి మనరాష్ట్రంలో యీ కౌలుదారీ విధానం రావలసిన రీతిగా రానందువల్ల అధికోత్పత్తి దెబ్బతింటున్నదని కుమరప్పకమిటీ రిపోర్టులో గూడా చెప్పబడియున్నది. కాబట్టి యీ tenancy విధానంలో మార్పులు రావలసిన అగత్యం ఎంతోవున్నది. ఎవ్వరైతే భూమిదున్ని కష్టపడి పంట పండిస్తున్నారో, వారికి రావలసినది రాకపోతే, యీవిధానంలో మార్పు రావాలని దున్నేవానికే భూమి వుండాలని, వ్యవసాయదార్లు అంటున్నారు.

ప్రభుత్వము జమీందారీలను రద్దుచేశామని అంటున్నారు. రద్దు చేసినమాట నిజమే. అయితే వారికి యిచ్చే compensation డబ్బు ఎక్కడినుంచి తెచ్చియిస్తున్నారు? పేదరైతులవద్దనుంచి శిస్తురూపములో వసూలుచేసి, తెచ్చియిస్తున్నారు. ఈడబ్బు కష్టపడి తెచ్చేది ఎవరంటే, పేదవాడయిన వ్యవసాయదారుడు. సుఖంగా అనుభవించేది ఎవరంటే, జమీందార్లు. ఈ డబ్బుఅంతాగూడా శిస్తురూపములో వసూలుచేసి, ప్రభుత్వము ఖజానాలోపెట్టి, అది ప్రభుత్వమువారు చెల్లిస్తున్నాము అనియు ప్రభుత్వము స్వంతసొమ్ముక్రింద యిస్తున్నది. ఈ విషయము పేద రైతు ప్రజానీకానికి తెలియకపోలేదు. జమీందారీలను రద్దుచేశాము అని అనడమేగాని, దానిలోవున్న లోపాలనుబట్టి యింతవరకు అవి వాళ్ళ స్వాధీనములోవున్నవి. అవి వాళ్ళే అనుభవిస్తున్నారు. 1936వ సంవత్సరము మార్చిలో బొబ్బిలిరాజాగారు ముఖ్యమంత్రిగా వుండగా చేసిన యాక్టును

[Sri Vavilala Gopalakrishnayya] [20 th March 1954

అమలుజరపటాన్ని వదలివేస్తూ శ్రీ ప్రకాశంపంతులుగారు తన రిపోర్టులో వ్రాశాను అని చెప్పారు. దాన్ని అమలు జరపటానికి కాలయాపన అయింది. లేకపోతే దాన్ని రద్దుచేస్తే జమీందారీ చట్టం ప్రకాశంగారిది వచ్చి వుండేదే. ఆ తరువాత కళా వెంకట్రావుగారు రివెన్యూ మంత్రిగా వచ్చి నప్పుడు అగ్రహారాలనుగూడా చేర్చి బిల్లు తెస్తామని చెప్పారు. తెచ్చారు. తరువాత Rent Reduction Act అని ఒకటి తెచ్చారే కాని, దానివలన రైతులు పొందిన ఫలితంమాత్రం శూన్యము. మంగళగిరిపాడు అగ్రహారం విషయములో రివెన్యూ యిన్‌స్పెక్టరువచ్చి నా లెక్కల ప్రకారం యింత అయిందని చెప్పి వసూలుచేశారు. తరువాత అగ్రహారందారులు హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టులో తనకనుకూలంగా వచ్చింది. కావున తనకే శిస్తు యివ్వవలెనంటూరు. యీ విషయములో రెవిన్యూ యినస్పెక్టరు వసూలుచేసి treasury లో వుంచాడు తీసికోండి. వారు రైతుల మాట చెవినిపెట్టుకోకపోగా, నిలవేసి మరల వసూలు చేశారు. కాబట్టి దీనివల్ల రైతులకు వచ్చిన హక్కు ఏమిటి ? దీనితోనచ్చే హక్కు లేకపోగా, వున్నహక్కుకూడా పోయిందని తేలింది. ఈ తికమకలవల్ల రైతు కుడివరము హక్కు మేలువరము హక్కు, యీ రెండుకూడా లేకుండా పోయి, చివరికి కూలివాడు అవుతున్నాడు. ఆ విధంగా భూములు లాగుకొనుటవల్ల, యీవ్యవసాయము చేసుకొనే వాళ్లందరు నిరుద్యోగు లయిపోయిన కారణంచేత వ్యవసాయంలో ఉత్సాహముపోయి వాళ్ళు యిష్టమువచ్చినపని వాళ్ళు చూచుకోవటం జరుగుతున్నది. కొంతమంది పట్టణాలకు పోయి ఏ కూలోనాలో చేసికొని జీవిస్తున్నారు. యింకా కొంత మంది గ్రామము విడిచిపెట్టి పోవడం జరుగుచున్నది.

వుమ్మడి మద్రాసురాష్ట్రంలో వుండగా రైతులకు మారుటోరియం డిక్లేరుచేస్తామని ప్రభుత్వము చెబుతూవచ్చింది ఈమధ్య అక్కడ అదికూడా declare చేయబడింది. అదేవిధంగా మన రాష్ట్రములో కూడా declare చేయవలసిందిగా కోరితే దానికి కావలసిన సౌకర్యాలు ఇంకా పరిశీలించవలసియున్నది గనుక దానిసంగతి తర్వాత చూస్తామని అంటున్నారు. కాబట్టి ప్రభుత్వమువారికి తమ పక్షమునవున్న ధనికవర్గానికి అనుకూలంగా వుండేటంతవరకు అదీ పెట్టరు, ఇదీ పెట్టరు, ఇదుగో ఆలోచిస్తున్నామని పత్రికలలో వేసుకుంటారు. అది యీ పెద్దభూస్వాములకు మరింత హెచ్చరికనిస్తూ, జాగ్రత్త! కౌలుదార్లను వెళ్ళగొట్టి

మీ భూములు మీను స్వాధీనము అయ్యేవరకూ మేము ఇట్లాగే కాలయాపన చేస్తూవుంటాము అని ఒక హెచ్చరికగా ఉపయోగపడుతున్నది.

మా సత్తెనపల్లి తాలూకాలో బెల్లంకొండ అనే గ్రామము వున్నది. అక్కడవున్న సాహుకార్లు అందరు 10 లక్షలు 8 లక్షలు సంపాదించుకున్నారు. ఇవ్వాళ ఎవరికైనా ఒక అరఎకరమో పాతిక ఎకరమో వున్నదంటే, వాడిని మెడపట్టి బైటకువెళ్ళగొట్టి, నీకు దిక్కువున్న చోట చెప్పుకో, పొమ్మని నా బాకీవుంది యివ్వాము అని అంటున్నారు. కాబట్టి రాష్ట్రములో యిటువంటి దుస్థితులు ఏర్పడ్డవి. గనుక వ్యవసాయ సంస్కరణలయొక్క అవసరము ప్రభుత్వము గుర్తించకపోతే వీలులేదని అంటున్నాను. రానురాను వ్యవసాయదార్లు ఆర్థికంగా దెబ్బతిని పోతున్నారు. రాయలసీమలోను. శ్రీకాకుళంజిల్లాలోనూ జరుగుతున్న పరిణామాలన్నియు చూస్తూనే వున్నాము. వారికి అప్పులబాధ ఎక్కువై పోతున్నదని ప్రజలు గగ్గోలను చేస్తున్నారు. కొల్లు అధికంగా చెల్లించలేక పొలాలు చేయి జారిపోతే చూస్తూ బాధపడలేక రైతులు అప్పులపాలు కావడం, నిరుద్యోగులు కావడం రోజురోజుకు పెరిగిపోతున్నది. ఒక postal department లో 198 ఖాళీలు వున్నవని, దరఖాస్తులు పంపమని ప్రభుత్వము ప్రకటిస్తే, ఆ ఖాళీలకు నలభైవేల ధరఖాస్తులు వచ్చినవని తెలిసింది. దీన్నిబట్టి చదువుకొన్న వారిలో నిరుద్యోగ సమస్య, వ్యవసాయదార్లలో నిరుద్యోగ సమస్య, చేనేత వారిలో నిరుద్యోగ సమస్య, యితర పారిశ్రామికులలో నిరుద్యోగ సమస్య, ప్రబలమైపోతున్నదని, తెలుసుకోవచ్చు. రాష్ట్రములో వ్యవసాయమే ప్రజలకు నూటికి 90 పాళ్ళు జీవనముగావున్నది. కనుక యీభూసంస్కరణలను త్వరలో అమలుకు తెస్తే, చాలామటుకు నిరుద్యోగసమస్య తీరిపోతుందని ప్రభుత్వము గుర్తిస్తారని ఆశిస్తున్నాను. ప్రస్తుత పరిస్థితులనుబట్టిచూస్తే, భూమి కౌలుకుచేసేవాడికి యేవిధంగాను ఉత్సాహము లేకుండా వుంటున్నది. కాబట్టి యీ భూసమస్య విషయములో త్వరలో తీసిన మార్పులు, దున్నేవాడిదే భూమి అనే నిశ్చల తత్వమును పెంపొందింప చేస్తే, చాలామటుకు ప్రజలలో అసంతృప్తి పోగలదు.

ఈ భూసంస్కరణలు మార్పు చేయడానికి యింతవరకు యేమీ ప్రయత్నం చేయలేదు. రైతులను భూములనుండి వెళ్లగొట్టడానికి గాను భూస్వాముల సహాయానికి పోలీసులను పంపుతున్నారు. కాని యీనాడు రైతుల స్థితిగతులను ఎంత మాత్రమూ తెలిసికొనుటకు, అభివృద్ధిపరచుటకు ప్రయత్నించటం లేదు, భూస్వాముల రక్షణకు పూనుకున్న ప్రభుత్వం.

[Sri Vavilala Gopalakrishnayya] [20 th March 1954

ఇంతలోగా అమాంతం budget లో పెద్దలోటు వచ్చిందని, అందుకు ముఖ్యంగా భర్తీ చేయుటకు గాను ప్రభుత్వం క్రొత్త పన్నులు వస్తున్నవి అని అంటున్నారు. ఎవరిమీద పన్ను వేస్తున్నారు అంటే, వేల కొలది ఆదాయం వచ్చేవారిమీద వేయటంలేదు, తిరిగి వెళ్లి వెళ్లి ఆపేద రైతాంగంమీదే వేస్తున్నారు. అసలే పన్నుల భారంవల్ల కృంగిపోయిన రైతుమీద అదనంగా మరింత క్రొత్త పన్నులు వేసి, అతనిని కృంగదీసి వేస్తున్నారు.

నేను, శ్రీ కోటిరెడ్డిగారు అగ్రహారం రైతుల రక్షణకు శాసనం చేస్తారని యేవిధంగా ఆశించగలను ? శ్రీ కోటిరెడ్డిగారు ఒక అగ్రహారం దారు. వారి అగ్రహారం చూచాను. ఆ అగ్రహారంలోవున్న రైతాంగం అంతా మొత్తుకుంటున్నారు. అది కోటిరెడ్డిగారి తప్పుకాదు కోటిరెడ్డిగారి అగ్రహారంలో వున్నవారి తప్పుకాదు. వారిని యేమన్నా లాభంలేదు. ఆయన ఉదారహృదయులు, చాలా అమాయకులు కూడాను. అందులో యేమీ సందేహంలేదు. అయితే, యీ అగ్రహారాలలోవున్న మనుష్యు లకు యెట్టి అన్యాయాలు జరుగుతున్నవి ? అది శ్రీ కోటిరెడ్డిగారికి తెలి యదు. శ్రీ విశ్వనాథంగారు యిదివరకు దేశశ్రేయస్సుకోరి, అగ్రహారాల బిల్లు సంగతి నారూ ముట్టుకోరు. శ్రీ ప్రకాశంగారువుండి వారుమట్టుకోరు. జమీందారీ బిల్లు ముసాయిదా ప్రకటించిన తరువాత, అన్ని వొప్పుకొం టున్నాంగాని, అగ్రహారీలను వదలిపెట్టి వేస్తున్నాం అని అన్నారు. అప్పుడు శ్రీ కోటిరెడ్డిగారు అగ్రహారం సమస్య తేల్చగలరా ! ఎవరికీ అన్యాయం చేయమని చెప్పడంలేదు. కొన్ని అగ్రహారాలను exempt చేస్తామని అంటు న్నారు. అయితే, మైనర్సును వితంతువులనుకూడా exempt చేస్తారా ? ఎవరినిచేస్తారో తేల్చి బిల్లుతేండి. వారికి యింకొక అవకాశము చూపించండి. ఇది యిట్లావుండగా, Government భూములను యిచ్చే విషయంలో కూడా ఆలోచిస్తామని చెప్పారు. అందుకు ఒక Bill తెస్తామన్నారు. దానికి ఒక report తయారు చేయమన్నారు. ఎన్నడో !

విశ్వనాథంగారి budget speech చూస్తే, అందులో బంజర్లకు సంబంధించిన అనేక అంకెలు తప్పుగా వున్నవి. అవి కాకుల, గద్దల అంకెలో యేమో నాకు అర్థం కావటంలేదు. వారికి యింకా యథా ర్థంగా యీ గవర్నమెంటులో వుండే పరిస్థితులు తెలియవు. గ్రామాల్లో యింకా యెన్నో భూములు వున్నాయి. అవన్నీ లెక్కలలోకి రాలేదు.

మా జిల్లాలో నూతక్కి అనే గ్రామంలో వుండే పశువుల జనాభా తీసుకోవలసివచ్చింది. అందుకు 250 కాలములుగల ఒక list పంపించి, ఆ రెవిన్యూ యిన్స్పెక్టరును 24 గంటలలో ఆ list prepare చేసి పంపమన్నారు. అసలు ఆ కాలములన్నీ చదవడానికే చాలా time పడుతుంది, ఆయన ఆ జాబితా సకాలంలో పంపకపోతే వుద్యోగంలో నుండి తొలగిస్తామన్నారు. వెంటనే పంపారు. ఆ పశువులసంఖ్య వ్రాసేటప్పుడు ఒక గ్రామంలో అతిశాందరలో పై కాలం చూడకుండా 350 ఆబోతు యెద్దులు వున్నట్లు వ్రాశారు. అసలు అన్ని ఆబోతుయెద్దులు యెక్కడ వుంటాయి? చివరకు జనాభాలెఖ కూడికలో యివి సరిచేశానన్నారు. జనాభా లెఖ్ఖలు సరియగు పద్ధతిలో వేయనందున అనేక చిక్కులు వుంటవి. అటులే ఈ లెఖలున్నూ బంజరులెఖ్ఖలు యిచ్చారు. ఎందుకంటే, యెక్కువపాలం వేస్తే చిక్కువమంది కాబట్టి, ఆయన తక్కువ వేశారు. అసలు దానికి సంబంధించిన విషయాలన్నీ కూడా season and crop report లోనే వున్నవి. దానిమీద ఆధారపడను. సీజను అండు క్రాప్స్ రిపోర్టునుబట్టి గుంటూరు జిల్లాలో 96 వేల యెకరాలు వున్నవి. అడవులగా యింకొక 13 వేల యెకరాలని వేరే అంచనా వుంది. Forest భూములు యివి అవి అన్నీ కలిపి 120 వేల యెకరాలు వున్నట్లు అసలు లెక్కలనుబట్టి తేలవలసి వుంది. కాని ఈలెఖలలో 13 వేల యకరాలభూమి మాత్రం వున్నట్లు లెఖ ఇచ్చారు. ఈ తేడాలకు యేమి జవాబు చెబుతారు? జమీందార్లను వెళ్ళగొట్టామని అంటున్నారు కాని, వారి స్వంత కమతాలలోనే భూములు వున్నాయి, సాగుచేసు కొంటున్నారు. లంకభూములన్నీ గూడ వారి చేతులలోనే వున్నాయి మీరు వాటిని అనుభవించండి అని చెప్పారు పోలీసులను పంపించి, రైతాంగమును ఆయాభూములనుండి వెళ్లగొట్టారు. అందువల్ల యీనాడు యింకా యీ జమీందార్లలో, అగ్రహారందార్లు పెద్దపెద్ద కౌలుదార్లు, భూస్వాములు వుండి యీ భూములను లాగుకొనడం వల్ల, యీనాడు రైతాంగంలో విపరీతంగా నిరుద్యోగం ప్రబలిపోయింది. దానివిషయమై అడుగుతే, ప్రభుత్వం బంజరు భూములను పంచిపెడతామంటారు. రైతులను భూములనుండి వెళ్ళగొట్టే విషయంలో అయితే ప్రభుత్వం భూస్వాముల సహాయానికి పోలీసులను పంపిస్తుంది. కాని, చట్ట విరుద్ధంగానూ పురపాలక సంఘం వారికి వ్యతిరేకంగానూ,

కర్నూలులో Queens Garden Park లో కూర్చుని హోటలు నడుపుతున్నవారి విషయంలో మాత్రం ప్రభుత్వం సౌకర్యం కలిగించుకోవడం లేదు. ఈ సందర్భంలో వారు రెవిన్యూ మంత్రిపేరు వినియోగించుకొంటున్నారు. కాని శ్రీ కోటిరెడ్డిగారు దానినిగూర్చి కాదనేస్థితిలోగాని, అవుననే స్థితిలోగాని లేరు. వారిని వెళ్ళగొట్టడానికి దమ్ములు లేవుగాని, పేదవాడు పంట పండించుకొంటే, వాడి పంటగింజలను భూస్వాములు మొదలైనవారు తీసుకుపోతుంటే, ఆ గుడిసెలలో మ్రగ్గిపోయే మాలవాడిని, పేదవాడిని చూచే దిక్కు లేకపోయింది యీ ప్రభుత్వానికి.

THE HON. SRI K. KOTI REDDI:— It is a malicious livo the that patta had not been in my name.

SRI VAVILALA GOPALAKRISHNAIAH :— మీ పేరుతో అని చెప్పలేదు. క్షమించండి. దాని విషయం సవిస్తరంగా చెపుతున్నాను.

THE HON. SRI K. KOTI REDDI :— I have every right to assign lands in my possession at my discretion.

SRI. VAVILALA GOPALAKRISHNAIAH :— నేను చెప్పిన దానిలో తప్పేమైనా వుంటే, వాటిని నేను వుపసంహరించుకొంటాను. నేను చెప్పేది పూర్తిగావింటే, అందులో తప్పువున్నదీ లేనిదీ కోటిరెడ్డిగారికి తెలుస్తుంది. శ్రీ కోటిరెడ్డిగారిమీద నాకేమీ కోపంలేదు. ఆయన న్యాయబుద్ధికలవాడూ, అమాయకుడూనని నాకు తెలుసు. ఆయన మంచితనాన్ని యితరులు దుర్వినియోగంచేసి, ఆయన పేరున వ్యాపారం చేస్తున్నారు. కోటిరెడ్డిగారి సూచనలతో హోటలు పెట్టుకోవడానికి ఆ స్థలం యిచ్చినట్లు తహసిల్‌దారు చెప్తూ ఒక confidential report యిచ్చారు. వారిపేరుతో అన్యాయాలను గురించి చెబుతున్నాను. (Interruption) అదికాదు. నేను చెప్పినది. కోటిరెడ్డిగారు పెట్టుకోమన్నారుఅని. ఆయన పేరుతో పెట్టి అవతల municipality వారు అడ్డంవచ్చారని చెప్తున్నారు. ఆ విధంగా కేవలం వారిపేరు చెప్పుకొని అన్యాయాలు చేస్తున్నారు. వారు ధర్మబుద్ధిగలవారని నాకు తెలుసు. వారికి తెలియకుండగనే, యిటువంటి అన్యాయాలు జరుగుతున్నవని చెబుతున్నాను. ఇప్పుడు నేను యీ విధంగా వారిదృష్టికి తీసుకురాకపోతే యీ విధంగా మరీ మితిమీరిపోతాయని చెబుతున్నాను. వారి పేరుతో

జరుగుతున్న అన్యాయాలను మాత్రమే నేను మనవిచేస్తున్నాను. ఆ వుద్యోగి చట్టవిరుద్ధంగా వ్యవహరించుతే, ప్రభుత్వం ఆయనను శిక్షించాలి. ఆ విషయంలో మంత్రిని నేను సమర్థించుతాను.

ఇప్పుడువున్న ఆర్థిక సామాజిక పరిస్థితులు యివి. ఇప్పుడు land holdings ను గురించి ఆలోచిస్తామన్నారు, ఆలోచిస్తున్నారా? శ్రీ రామచంద్రారెడ్డిగారు వ్రాసిన రిపోర్టులో 250 యెకరాలకు యెక్కువ వున్న వాడికి holdings వుండనక్కరలేదని చెప్పారు. ఆయనకువున్న అయిదు వేల యెకరాలలోనుంచి రైతులు వెళ్ళరేమోనని వారి భయం. అందుచేతనే ఇకముందు యేర్పడే కమిటీకే అనియు అన్నారు. కోలక్టివ్ కోఆపరేటివ్ సొసైటీలనిచెప్పి వాళ్ళపేరుపెట్టి వాళ్ళకు 4 వందలో, 5 వందలో వెయ్యి ఎకరాలో వ్రాస్తే అది కోఆపరేటివ్ కోలనీ అని చెప్తున్నారు. కుమారప్ప కమిటీలో కోఆపరేటివ్ ఎంటర్‌ప్రైజ్ మీద డబ్బు యిచ్చి సహాయం చేయుమని చెప్పారు. నేను చెప్పేది కోఆపరేటివ్ సొసైటీలు పెట్టుకున్నవారికి భూములు యివ్వడం కాకుండా బంజర్లు దున్నుతున్న వారికి పొలాలుయిచ్చి కోఆపరేటివ్ సొసైటీలద్వారా సహాయం చేయండి. ఆ విధంగా పనిచేస్తే ఈవేళ ఉన్న పొలాలూ ఉపయోగపడతాయి. బంజరులు ఉపయోగపడతాయి. ఇంకా ఆలోచిస్తున్నాం ఆలోచిస్తున్నాం అని చెప్తున్నారు. కలవాడు కాలుతీసేప్పటికి లేనివాడు లేచిపోయినట్లు అలాఉంది వీరి పద్ధతి. శ్రీ జవహార్‌లాల్ నెహ్రూగారు ఇండోనీషియా పోయినప్పుడు ఆంధ్రదేశం వ్యవసాయకంగా అట్టుడికినట్టు ఉడికిపోతోందని వ్యవసాయవిప్లవం వస్తుందని చెప్పారు. ఆ రోజునుంచి ఈ రోజువరకు పరిస్థితి ఒక్కమాదిరిగానే ఉంది.

ఇంకా విషమపరిణామాలకు దారితీస్తాయి. పరిష్కారమార్గం యేమీ కనపడలేదు. ఈ రోజున పొగాకుపరిస్థితితోసహా ఆంధ్రదేశం తలక్రిందులైపోయినట్టున్నది. అయిదుకోట్లరూపాయలు విలువగల పొగాకు పాడైపోతోంది, రైతుల ఇళ్ళలో మూల్గుతున్నది. ఇట్టి పరిస్థితులలో ఉద్యోగాలు లేకుండా ఎందుకుండరు ? దీనివల్ల బాధపడేవాళ్లు ఎవరు ? వ్యవసాయము, వ్యవసాయకూలీలు. వ్యవసాయకూలీలకు protection లేదు. రైతులు వెళ్ళమంటే వెళ్లాలి, ఉండమంటే ఉండాలి. అంబేద్కర్ వుండగానే మేము ఈ వ్యవసాయకూలీలకు కావలసిన శాసనం తీసుకొస్తాం అని చెప్పారు. మద్రాసు గవర్నమెంట్ ఈ సంగతిని ఆలోచిస్తాం అని

అన్నారు. ఇప్పుడు ఆంధ్రాగవర్నమెంటును అడిగితే ఏమిటంటారంటే, నిన్నకాక మొన్న వచ్చాం ఇంకా 6 నెలలుకూడా కాలేదు. అప్పుడే మమ్మల్ని ఏమిచేయమంటారు అంటారు. ఆరు నెల్లుకాదు. ఒకసంవత్సరం ఆగినప్పటికి మీరు చేసేపరిస్థితిలోలేరు. ఇలా మనము పోతుంటే ఈ ఆర్థిక విధానంకాస్తా ఈలోపుగా ఏమౌతుంది? ఈనాడు మీరు పన్నులు వేయాలని అనుకుంటున్నారు. జాన్‌మత్తైగారు దేశం మొత్తంమీద పన్నులు వేయడం విషయంలో ఆంధ్రదేశానికి కూడా పన్నుండరని చెప్పారు. ఇప్పుడు మీరు తలపెట్టిన పన్నులు వేస్తే అక్కడ వారువచ్చి పన్నులు వేస్తే ఇదంతా కలిపితే ఎక్కువభాగం అయిపోతుంది. ప్రభుత్వం ఎంత బీదతనంగా ఉందో, ప్రజానీకం కూడా అంత బీదతనంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి కొంత డబ్బు ఇచ్చి సహాయ పడుతోంది కాని రాష్ట్రప్రభుత్వం ప్రజానీకానికి ఏమీ సహాయం చేసే పరిస్థితిలోలేదు. ఇలా బాధపడుతున్న ప్రజానీకంమీద పన్నులు వేస్తాం అంటే వాళ్ళు ఎలాభరించగలరు? ఇప్పుడున్న దాంట్లోనే చాలా లోపాలున్నాయి. చాలాచోట్ల దుర్వ్యయం చేస్తున్నాం. లేనిపోని అధికారులనుపెట్టుకొని ఎక్కువడబ్బు పెడుతున్నాం. ప్రతి డిపార్టుమెంటులోను ఈ డెప్యూటీలు ఎక్కువయిపోయారు. వీళ్లను తీసేస్తే కొంతకలిసివస్తుంది. మొత్తం ఈ ఎకనమిక్ స్ట్రక్చర్ అంతా కూడా ఈ వ్యవసాయజీవనంమీదనే ఆధారపడివుంది. కాబట్టి అది ఈ విషయంలో చెప్పవలసివుంది. మీరు ఇంకా ఎక్కువ పన్నులు వేయవద్దు. ఈ రెవెన్యూ బోర్డును ఎత్తివేయండి. ఎక్కువ భూములు ఉన్నవాళ్లకు ఎక్కువ పన్నులు వేయండి. చిన్నరైతులవద్ద తీసుకోకుండా వాళ్ళకు కోఆపరేటివ్ సొసైటీలు ఏర్పాటుచేసి వాళ్లకు ధనసహాయం చేయండి. ఇంకా టైముతీసుకొని మాట్లాడ్డం న్యాయంకాదు. నేను ఇంతనిష్కర్షగా చెప్పినదానికి కోటిరెడ్డిగారు బాధపడి ఉండచ్చు. నేను ఇవన్నీకూడా వారిమీదఉండే అప్యాయతతోటి, గౌరవంతోటి చెప్పాను. నేను ఈ cut motionను బలపరుస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI C. RAMALINGAIAH :— అధ్యక్షా! ఈ రెవెన్యూ డిమాండు చాలా ముఖ్యమైన డిమాండు. దీనిమీదవచ్చే ఆదాయం ముఖ్యమైంది. దీనిమీద 100 కి 80 వంతులు జనం ఆధారపడిఉన్నారు. ఈ వ్యవసాయార్థిక పరిస్థితంతాకూడా చాలా సంక్షోభంలో పడింది. ఇది

ఏరకంగా పెట్టబడిందని చూస్తే భూస్వాములు ఎక్కువకౌలుకు భూములు ఇవ్వడం, కౌలుకు చేసేవాళ్ళకు చివరకేమీ మిగలకపోవడంవల్ల బాధ పడ్డం జరుగుతోంది. ఈ కౌలుదార్లకు ఖర్చులెక్కువై అప్పుకూడా దొరకడంలేదు. దొరికినా చాలా ఎక్కువ వడ్డీలకు దొరుకుతున్నాయి. ఈ రకంగా వ్యవసాయకూలీలు అందరూ కూడా బాధపడుతున్నారు. పండించే పంటలకు చాలా ధరలు తగ్గిపోయి వాటికి మార్కెట్ లేక చాలా పెద్దసంక్షోభం ఏర్పడింది. ఇటువంటి పరిస్థితులలో ఈ నాలుగు మూడు సంవత్సరాలనుంచి ఈ మెట్టప్రాంతాలలో పంటలులేక నానాటికీ పేదస్థితికి వచ్చి వ్యవసాయ కూలీలందరు డెల్టాప్రాంతాలలో పనిచేసుకోడానికి వలస పోవలసిన పరిస్థితికూడా వచ్చింది. నానాటికీ ఈ వ్యవసాయకూలీలయొక్క కొనుగోలుశక్తి పడిపోయిందని మనకుకూడా గోచరం అవుతున్నది. ఈ వేళ ఇక్కడ మనం బడ్జెట్ చర్చిస్తున్నాం. వాళ్ళవాళ్ళ పరిస్థితులను చెప్పుకోడానికి దాదాపు పది పదిహేను వేలమంది జనం వచ్చి ఉన్నారంటే దీనియొక్క తీవ్రతకూడా మనకు అర్థం అవుతున్నది ఈ రైతాంగం ఇలా వస్తూంటే ఎలా అడ్డంకులు పెడుతున్నదీ మనకు తెలుస్తున్నది. నందికొట్కూరులో పోలీసులు పిల్లను అడ్డంకొట్టారు. ఇక్కడకు వచ్చిన తరు వాత కూడా మీరు పార్కులలో పడుకోడానికి వీలులేదని, రోడ్డుమీద నుంచోడానికి వీలులేదని చెపుతున్నారు. ఈ సంక్షోభాన్ని ప్రభుత్వం గుర్తించకపోతే ఇది ఒక అగ్నిపర్వతం అవుతుంది. దీనియొక్క ఫలితం ప్రభుత్వం అనుభవించవలసి వస్తుంది. అయితే దీనికి ముఖ్యకారణం ఏమిటి? భూసంస్కరణలు చేయవలసివుంది. ఇదివరకు ఒక భూసంస్కరణ చేశాం అని కోటిరెడ్డిగారు చెప్పారు. అదేమంటే జమీందారీచట్టం. అసలు ఈ జమీందారీచట్టం ఎందుకు చేయవలసివచ్చింది? జమీందారులు రైతులను ఇబ్బందిపెట్టడంవల్ల రైతులు దీన్ని అణచలేని పరిస్థితి వచ్చి నప్పుడు ప్రభుత్వం ఈ శాసనం తీసుకురావలసి వచ్చింది. ఈ చట్టంవల్ల అదివరకు రైతుదా, జమీందారుదా అని తగాదాలలోవున్న భూముల మీద ఇవి జమీందారువేనని ముద్రవేసింది. 1937 సంవత్సరంలో జమీందారీ విధానం ఎలావుందని విచారించడానికి ఒక కమిటీ వేశారు. అప్పటినుంచీ తమ భార్యలపేర ఇతరులపేరకూడా వేలాది ఎకరాలకు బినామీ పట్టాలు ఇచ్చారు. ఏ చట్టం పాస్ చేసినా ఈ లోటువుంది, దానిని సరిచేయడానికి ఏమీ ఆలోచించలేదు.

[Sri C. Ramalingayya] [20th March 1954

కృష్ణాజిల్లాలో మునగాల ఎస్టేటులో 4000 యకరాల భూమి వుంది. చట్టం రాకపూర్వమే జమీందారు దానిని వాళ్ల పేర వీళ్ల పేర వ్రాసి చివరకు భార్యపేర పెట్టుకొని ఆ భూమిని అపహరించడం జరిగింది. దీన్ని ప్రభుత్వం విచారించలేదు. ప్రభుత్వంలో వుండేవారు నిజాయితీగా వున్నామనుకుంటే చట్టాన్ని సవరించైనా ఆ భూముల్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలి.

ఇంకొక ముఖ్యమైన విషయం. ఇంతవరకు స్వంత కమతాలు నిర్ణయించడంలో 1908 సం॥పు ఎస్టేటులాండ్ ఆక్టు ప్రకారం 1908 కి 12 సంవత్సరాలకు పూర్వాన్నుంచి ఆ భూమి వారి స్వాధీనంలో వుండి సాగు చేస్తూ వుంటేనే దానిని స్వంతకమతం అన్నారు. ఇప్పుడా పద్ధతి తీసి పారేశారు. స్వంతసాగు అంటే స్వంత నాగళ్లతో స్వంత మనుష్యులతో సాగుచెయ్యాలని వుంది. 1952 సం॥లో హైకోర్టు వారి తీర్పులో 'ఇతరులు సాగుచేసుకుంటున్నప్పటికి ఆ భూమి నా స్వంతమనే అభిప్రాయం యివతలివారికుంటే' భూమి వీరిదేనని చెప్పారు. దీనిని ఆధారంగా తీసుకొని అనేక భూములు ఇతరులు సాగుచేసుకునేదిగాని స్వాధీనం చేసుకున్నారు. దీనిని సవరించడానికి ప్రభుత్వం ఏమీ ప్రయత్నం చెయ్యలేదు.

మరొక విషయం. సెటిల్‌మెంటు ఆఫీసర్లు కొన్ని భూములు స్వంత కమతాలు కాదని తీర్పుయిచ్చారు. ఆ తీర్పుమీద జమీందార్లు Tribunal కు అపీలు చేసుకోవచ్చు. Tribunal లో ఈ విషయం తేలేవరకు, సెటిల్‌మెంట్ ఆఫీసరు సదరు భూమి స్వంతం కాదని తీర్పు యిచ్చినప్పటికి, జమీందారు ఆ భూమిని తన స్వాధీనంలోనే వుంచుకొని అనుభవిస్తున్నాడు. ఈ భూమిని అతడు అనుభవించడానికి అవకాశం వున్నందువల్ల ట్రిబ్యునల్‌లో ఈ విషయం సంవత్సరాల తరబడి తేలకుండా అట్లాగే వుండిపోయింది. కృష్ణాజిల్లాలో 25,000 యకరాల భూములు ఇటువంటివి వున్నాయి. ఈ విషయం [illegible] మద్రాసు ప్రభుత్వ దృష్టికి తీసుకురాగా వాళ్లు లెక్కలు సేకరించి మొత్తం 25,000 యకరాల భూమి ఇటువంటిది వుందని చెప్పారు. జమీందారు అనుభవించడానికి అవకాశం వున్నందువల్ల అతడు Tribunal లో తొందరగా పరిష్కారం కాకుండా అనేక ఆటంకాలు కలుగజేస్తున్నాడు. ఇప్పుడు మేము కోరేదేమంటే సెటిల్‌మెంటు ఆఫీసరు ఒకసారి ఆ భూమి జమీందారుది కాదని తీర్పుచెప్పగానే ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలి. Final settlement ఎట్లా జరిగితే అప్పుడట్లా చెయ్యవచ్చు.

ఇంతేకాకుండా ప్రభుత్వం Tribunal వరకే వెళ్లడానికి వీలుంది గాని హైకోర్టుకు పోవడానికి అవకాశంలేదు. ఒకవేళ Tribunal లో జమీందారుకు వ్యతిరేకమైన తీర్పువస్తే అతడు హైకోర్టుకు పోవచ్చు. ఇది చాలా అన్యాయం. దీనిని సవరించడానికి ప్రభుత్వం ఒక బిల్లు తీసుకురావాలి. మద్రాసు ప్రభుత్వం లోగడ ఒక బిల్లు తీసుకువచ్చి తిరిగి దానిని ఉపసంహరించుకున్నారు. కారణం తెలియదు. మన ప్రభుత్వం తిరిగి దీనిని తీసుకురావాలి.

జమీందార్లు చేసే ఇంకా అనేక రకాలైన అన్యాక్రాంతాలకు ప్రభుత్వం ఏమీ చర్యతీసుకోవడం లేదు. 1917 సం॥లో చట్టం వస్తోందని చల్లపల్లి జమీందారు 6000 యకరాల భూమిని భార్యా బిడ్డలపేర పట్టాలిచ్చాడు. యీ పట్టాలు లెక్కలలో కూడా చేర్పించాడు. 1948 లో చట్టం ప్యాసయిన తర్వాత దాని ప్రకారం ఆ పట్టాలు రద్దవుతాయని తిరిగి వాటిని తనపేర వ్రాయించుకొని లెక్కలలోకూడా మార్పించుకొని ఏరకంగా వీలుంటే ఆ ప్రకారంగా చేస్తున్నాడు. ఈ విధంగా ప్రభుత్వాన్ని దగాచేసే వాళ్లను prosecute చెయ్యాలి, ముఖ్యంగా ఆఫీసులకు ఉపయోగించే బిల్డింగులన్ని స్వాధీనం చేసుకోవాలని వుంది. ఏ యెస్టేటులో ప్రభుత్వం యింతవరకు స్వాధీనం చేసుకుంది? ఏ యెస్టేటులోనూ ఆఫీసుల కోసం ఉపయోగించే బిల్డింగులు లేవా ? ఏవి అవును ఏవి కావు అని విచారించడానికి పంపించిన ఆఫీసర్లు అవి స్వంతంగా ఉపయోగించేవని వ్రాశారు. అంటే వీళ్లని ఆ జమీందారులు బుట్టలో వేసుకున్నారన్న మాట. లెక్కలు కూడా ముఖ్యమైనవేవీ వారు వప్పజెప్పలేదు. పనికి రాని లెక్కలు వప్పజెప్పారు. జమీందార్లు ఎవరెవరికి పట్టాలిచ్చారో లెక్కలు లేవు. ఈ లెక్కలు ఏ ఎస్టేటులోను ప్రభుత్వం స్వాధీన పర్చుకోలేదు. ఆ విధంగా స్వాధీన పర్చుకోనందువల్ల జమీందార్లే విధంగా దగా చేస్తారో చెప్పుతాను. ఒక భూమిని జమీందారు అది తన స్వంతమని, తనకు పట్టా యివ్వాలని 12 వ శెక్షను క్రింద దరఖాస్తు చేస్తాడు. దానిని యివ్వడానికి నిరాకరించిన తర్వాత కొంతకాలానికి అదే భూమిని ఒక రైతుకు అమ్మానని పట్టా యిన్వామని అంటుంటాడు. ఇది ప్రభుత్వాన్ని మోసం చెయ్యడమన్నమాట. ప్రభుత్వం అతనిమీద చర్యతీసుకుంటున్నారా ? అసలు ఈ చట్టం ఎందుకు పెట్టారంటే జమీందార్లు శిస్తులు వసూలు చేసుకోలేని పరిస్థితుల్లో మీకెందుకీ శ్రమ, 20 రెట్లో, 10 రెట్లో యిస్తాము, మీరీ డబ్బు

తీసుకోండని వారికొక విధంగా సహాయమే చేశారు. అదికాకపోతే ఈ బిల్లులోవున్న లోపాలు ఎందుకు సరిచెయ్యకుండా వూరుకున్నారు? గా॥ కోటిరెడ్డిగారు యీనాముల విషయంలో చాలా చెప్పారు. చిన్న వాళ్లంతా పోతున్నారు. వాళ్ల సంగతేమిటని అడుగుతున్నారు. చిన్న వాళ్లకు భూమ లిచ్చేటప్పుడు అంతకు ముందు ఆక్రమించుకొన్న వాళ్ళకు హెచ్చుగా పరిహారం యిచ్చేవిషయం ఆలోచించవచ్చు. యీనాముల విషయంలో ఆలోచించేది అదికాదు. మొదట ఎస్టేట్లు రద్దు చట్టము అమలు జరిపినప్పుడు 1936 సం॥పు యీనాములుకూడా దానిలోచేర్చడము జరిగింది. ఆ చట్టం సెలెక్టు కమిటీ సూచనలకు వచ్చినప్పుడు 1936 సం॥పు యీనాములు దానిలోనుంచి మినహాయించారు. వాటి నావిధంగా మినహాయించిన తర్వాత వాటికోసం ప్రత్యేక శాసనం తెస్తామని చెప్పారు. కాని ఇంతవరకు ఎట్టి శాసనము తీసుకు రాలేదు. ఇదుగో తెస్తాము అదుగో తెస్తామంటూవుంటే యీనాందార్లు రైతులను భూములనుంచి బయటికి గెంటుతున్నారు. హైకోర్టులకు వెడితే అక్కడి జడ్జిమెంట్లు కూడా వ్యతిరేకంగా వచ్చాయి.

SRI PRAGADA KOTAYYA:- అధ్యక్షా! మనదేశంలో ఒక సెంటు భూమికూడా లేకుండా వ్యవసాయముమీద బ్రతుకుతున్నవారు చాలా మంది ఉన్నారు. భూసంస్కరణలు చేయడానికి ప్రభుత్వంవద్ద ఏవో proposals ఉన్నాయని, ప్రభుత్వం భూసంస్కరణను ప్రవేశపెడుతుందనే ఆశ చాలామందికి కలిగింది. మంత్రివర్గంలో వున్న ముఖ్యులు అంతా కూడా అనేక సందర్భాలలో యీ విషయమై చెప్పినారు. భూసంస్కరణలను తీసుకురావడానికి ఆలోచనలు జరుగుతున్నాయన్నారు. కాని యింతవరకు వారు యీ విషయమై ఏమీ చర్యలు తీసుకోనలేదు. రెండవ విషయం, బంజరుభూముల పంపకం విషయం. ఈ బంజరు భూముల విషయమై ఏదో పరిష్కారానికి పూనుకుంటున్నట్లు, ఒక తీర్మానం వచ్చింది. అంత క్రితం ప్రతిపక్ష సభ్యులుకూడా ఈ బంజరుభూముల సమస్యను పరిష్కరించాలని ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వం ఈ విధంగా చెప్పిన తరువాత ప్రతిపక్షం తెచ్చిన బంజరు భూముల పంపకంను గూర్చిన Proposal ను ఆనాడు ఏకగ్రీవంగా అంగీకరించడం జరిగింది. అయితే రాష్ట్రంలో ఉన్న బంజరులన్నీ ఎన్ని ఉన్నాయో అధికారులు లెక్కలను సేకరించడానికి కొంతకాలం పట్టవచ్చును. కాని 2 సంవత్సరాలనుంచి

పరిష్కారం కాకుండగా నిలచివున్న సమస్య ఒకటివుంది. ముఖ్యంగా మా ప్రాంతంలో రొంపేరు అనే మురుగు కాలువకు ఇరువైపులా 12 వేల ఎకరాల బంజరుభూమి ఉన్నది. ఆ భూమిని పేద వారు ఆక్రమించు కొన్నారు. ఆ భూమిని తమకు ఉచితంగా పంచాలని చెప్పి ఆ పేదవారు ఆందోళన చేస్తున్నారు. ఇదివరలో మద్రాస్ గవర్నమెంట్లో Revenue మంత్రిగారైన మాణిక్యవేలు నాయకర్ గారు చీరాలకు వచ్చి ఆ భూము లను, ప్రత్యేకంగా రావడం, సందర్శించడం జరిగింది. ఈ బంజరుభూముల విషయంలో అప్పుడు ఒక Committee ని ఏర్పాటు చేయడమైనది. ఆ కమిటీ ఒక రిపోర్టును యివ్వడం జరిగింది. దానిమీద తీర్పు యివ్వవలసిందని ప్రభుత్వానికి మేము అనేకసార్లు Memorandumలు పంపించాము. ఈ విషయమై జిల్లాకలెక్టరుకు ప్రత్యేకమైన సిబ్బందిని యివ్వడం జరిగింది. యింతవరకు ఆ భూముల పంపకం జరగలేదు. ప్రభుత్వం ఈ విషయంలో జాప్యం చేస్తున్నారు. ఆ ప్రత్యేక సిబ్బందికి జీతాలకుగాను ఖర్చు అవుతున్నది గాని ఈ భూములను పంపకం చేయ డానికి ప్రభుత్వం త్వరపడలేదు. ఆ భూమిని 8 వేల కుటుంబాలు ఆక్ర మించుకున్నాయి. అందులో దాదాపు 5 వేల ఎకరాల భూమిని 2 ఎక రాల చొప్పున ఆక్రమించుకొన్నారు కొంతమంది. తతిమ్మావారు 10, 15 ఎకరాల చొప్పున ఆక్రమించుకొన్నారు. అందుచేత ఆ భూమిని 10, 15 ఎకరాలు ఆక్రమించుకొన్నవారి వద్ద నుంచి స్వాధీనం చేసుకుని అక్కడవున్న మిగతా పేదవారికి కూడా దానిని పంపకం చేయాలి. తరువాత కొమ్మమూరు కాల్వనుంచి పంటనీరు పంట కాలువకు సరఫరాచేయాలి. ఆ భూమిని కుటుంబానికి రెండేసి ఎకరముల చొప్పున పంచితే ఆ 6, 7 వేల కుటుంబాలను సంతృప్తి పరచడానికి ప్రభుత్వం పూనుకొన్నట్లవుతుంది. ఈ బంజరుభూముల సమస్యను ప్రజానీకమునకు సంతృప్తికరంగా పరిష్కారం చేస్తామని promise చేసి తరువాత ఆ విషయమై యేమీ చర్యలు తీసుకోకపోవడం మంచిదికాదని నేను చెప్తున్నాను. వెంటనే ఈ బంజరుభూములను పంపకం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సమస్యను సాధ్యమైనంత త్వరలో పరి ష్కారముచేసి పేదప్రజానీకానికి భూమిని సంక్రమింపచేయడానికి ప్రయ త్నం చేయాలి.

అందులో ముఖ్యంగా యీ భూములు Sub-Division కావాలి ముందు యీభూములను సర్వే చేయించితే వెనువెంటనే పంపకము చేయ

డానికి వీలువుంటుంది. ఇది చాలాకాలముగ వున్న సమస్య. ప్రత్యేకంగా చాల అర్హులైనవారు యీ బంజర్ల సమస్య పరిష్కారానికి ఒక ఉప సంఘముగా ఏర్పడడము జరిగింది. చాల సంతోషము. అందు విశ్వనాథం గారు, సంజీవయ్యగారు, రివెన్యూ మంత్రిగారు ఉన్నారు. యూనస్తు ఆంధ్రలోనున్న బంజరు సమస్య పరిష్కారము చేస్తే తప్ప, దొంగసేద్యపు సమస్య పరిష్కారము చేయడానికి వీలులేదంటున్నారు. అనేక కష్టనిష్ఠూరాలకు గురై చివరకు పరిష్కారము చేయగలిగిన స్థితికి వచ్చింది దీనిని వెంటనే పరిష్కారము చేసేదానికి పూనుకోవాలి. నేను యింత గట్టిగా ఎందుకు చెప్పవలసివచ్చిందంటే వచ్చే మే, జూన్, నెలలలో వానలు పడుతాయి. మరల సేద్యానికి తయారు ఔతారు. ఇప్పుడు గనుక దీనిని పరిష్కారము చేయలేకపోతే చాలా వివాదాలు జరుగుతాయి. ఇప్పుడు భూదాయము విపరీతముగా ఉండడముచేత ఎవరికివారు భూమిని ఆక్రమించితే తగాదాలు వివాదాలు చాల విపరీతముగా పెరుగుతాయి కాబట్టి శీఘ్రంగా పరిష్కారం అయ్యేదానికి ప్రభుత్వము పూనుకోవాలని ముఖ్యంగా మనవి చేస్తున్నాను. ఏటికాలువల క్రింద వున్న భూములమీద నీటి తీరువ రద్దుచేస్తామన్నారు. యీ ఏటి కాలువలను మా ప్రాంతాలలో సొనలు అంటారు. యీ సొనలలో నీరు లేకపోయినప్పటికీ కూడా నీటి తీరువ Department వారు తప్పకసరిగా వసూలు చేస్తున్నారు. రైతులు ఎంతో డబ్బు ఖర్చుపెట్టి యీ కాలువలను ఎంత దూరమునుంచో త్రవ్వినారు. కాని ప్రభుత్వము మాత్రము నీటి తీరువ కావాలంటారు. గత మూడు సంవత్సరములు పంటలు ఎండిపోయినకూడ నీటి తీరువ ప్రభుత్వం వసూలు చేసింది. మీరు యీ నీటితీరువను తగ్గించాలి. ఏటి కాలువల క్రింద Spring Channels క్రిందవున్న భూములకు నీటి తీరువ లేకుండ చేయాలని, ప్రభుత్వం ఈ విషయములో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI V. RAMA RAO:— అధ్యక్షా! ఈ Cut Motion ను బలపరుస్తూ రెండుమూడు విషయాలు రెవెన్యూ మంత్రిగారి దృష్టికి తేవాలనుకొన్నాను.

కృష్ణాజిల్లా నందిగామ తాలూకాలోనికి పరిటాల జాగీరు గ్రామాలు వచ్చాయి. 1950 సంవత్సరంలో హైదరాబాదు గవర్నమెంటునుండి స్వాధీనము చేసుకొన్నారు. హైదరాబాదు ప్రభుత్వంక్రింద ఉండగా

శిస్తులధికంగా వున్నవి. ఇప్పటికి ఈ ప్రభుత్వం ఆ శిస్తులే వసూలు చేస్తున్నారు. కనీసం శిస్తు తగ్గింపు చట్టంలాంటిది ఈ గ్రామాలకుకూడా వర్తింపచేసి పరిసరగ్రామాల శిస్తురేట్ల స్థాయికి ఇవి కూడా తగ్గించివుండినట్లయితే బాగుండేది. కాని ప్రభుత్వం ఇది చేయలేదు. ఇందువల్ల రైతులు శిస్తులేకాకుండా సెస్సులుకూడా అధికంగా చెల్లించుకోవలసి వస్తుంది.

47-48 సంవత్సరంలో ఈ గ్రామాలలోని ప్రజలు నైజాము నవాబు నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం జరిపారు. ఈ పోరాటాన్ని అప్పుడు మంత్రులుగావున్న కళా వెంకట్రావు వగైరా బలపరిచారు. గ్రామాలలోని ప్రజలే పంచాయతి కమిటీగా ఏర్పడి రిపబ్లిక్ ప్రకటించారు. రైతులవద్దనుండి ఈ రిపబ్లిక్ కమిటి దాదాపు 10 వేల రూపాయలు వసూలుచేసి పరిపాలనా నిర్వహణకొరకై ఖర్చుచేశారు. దాదాపు రైతులంతా ఈ శిస్తులు చెల్లించారు. ఈ సంవత్సరం తాలూకు శిస్తును బకాయిక్రింద పరిగణించి తిరిగి వసూలు చేసేందుకు ఈ ప్రభుత్వం పూనుకుంటోంది. ఇది అక్రమం, అన్యాయం. 47-48 సంవత్సరం శిస్తును బకాయిగా పరిగణించి వసూలుచేసే ప్రయత్నాన్ని ప్రభుత్వం విరమించుకోవాలి.

1949 వ సంవత్సరంలో కృష్ణ వరదలు వచ్చినపుడు హైదరాబాదు ప్రభుత్వం వడ్డీ లేకుండా 5 సంవత్సరములు వాయిదాలపై తీర్చుకొనే షరతుపై అప్పులిచ్చారు. హైదరాబాదు ప్రభుత్వ లెక్కలన్నీ వురుదులో వున్నందున మద్రాసు ప్రభుత్వం ఈ సంవత్సరంవరకు సరిగా లెక్కలు తయారుచేసి రైతులను అప్పులు చెల్లించమని అడుగలేక పోయింది. ఆంధ్ర ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ వసూళ్లు ప్రారంభించారు. ఇప్పుడు వడ్డితో సహా మొత్తం ఒకే పర్యాయం కట్టమని ప్రభుత్వ వుద్యోగస్తులు వత్తిడి పెడుతున్నారు. గౌరవనీయులైన మంత్రిగారు అప్పుల వసూళ్ళ సందర్భంలో రైతుల నెచ్చటా వొత్తిడి పెట్టటంలేదని సెలవిచ్చారు. కాని, ఈ సందర్భంలో మంత్రిగారు చెప్పింది సరిగాదని మనవి చేస్తున్నాను. కనుక ఆనాటి అప్పుయిచ్చిన షరతుల దృష్టిలో వుంచుకొని అప్పుపై వడ్డీలేకుండాను, ఈ సంవత్సరంనుండి ప్రారంభించి 5 సంవత్సర వాయిదాలపై వసూలుచేసే ఏర్పాట్లు చేయవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

Estate విషయమై రెండు విషయాలు చెప్పవలసివుంది. మంత్రి గారు భూమిపై హక్కుల విషయంలో రెండురకాలున్నాయని సెలవిచ్చారు. మేలివరం, కుడివరం. ముక్త్యాల జమీందారు మేలివారం తనకుంచుకొని కుడివరంహక్కు పెండ్లాము కిచ్చాడు.

శ్రీ రామలింగయ్యగారు మాట్లాడుతూ ముక్త్యాల జమీందారు భార్య పేర 4 వేల యకరాల పట్టాయిచ్చాడని చెప్పారు. ఇది సరికాదు. భార్యపేర పెట్టింది 10,000 యకరాలుంటుంది. దీనిలో కొండలు, లోయలు. అడవివున్న పెద్దవరం అడవి 3000 యకరాలుంటుంది. ఎవరికైనా యిది స్పష్టంగా అడవిలాగ కన్పిస్తుంది. ఈ ఎస్టేటు ప్రభుత్వం స్వాధీనపరచుకొని 4 సంవత్సరాలైనప్పటికి, ఇంతవరకు ఈ అడవిని ప్రభుత్వం స్వాధీన పరచుకోలేదు. జమీందారే స్వేచ్ఛగా అడివి కొట్టేస్తున్నాడు. సాగుకు లాయకైన లోయలన్నీ అమ్మి డబ్బు చేసుకొంటున్నాడు. ఈ విషయం మంత్రిగారి దృష్టికిదివరకే తీసుకొచ్చాము. కాని, ఇంత వరకు ఏ చర్యా పుచ్చుకోలేదు.

అడవులతోపాటు జమీందారు షుమారు 1000 యకరాలు చెరువు లోతట్టు భూములు భార్యపేర పెట్టాడు. ఇవి జయంతి, దాచవరం, కంచెల, చింతలపాడు, చెర్వుకొమ్ముపాలెం గ్రామాలలో వున్నాయి. ఈ చెరువు గర్భాలలో జమీందారు వర్జీనియా పొగాకు వేసి వేలు గడిస్తున్నాడు. ప్రభుత్వం దీని నరికట్టలేకపోయింది. ఈ సంవత్సరం జమీందారు జయంతి చెరువులోని నీరు వెళ్ళబెట్టి చెరువు గర్భంలో పొగాకే వేయించాడు. కంచల చెరువుకు అధికాహారోత్పత్తి ప్రణాళిక క్రింద ప్రభుత్వం 60,000 రూ. మరమ్మతుకై మంజూరు చేసింది. 15,000 రూ. విలువగల పని పూర్తిఅయింది. ఇటీవల జమీందారు దీని నడ్డగించి ఇదివరలోవున్న Plan ను మార్పించి బినామీ పట్టా పొందిన తన భూములు మునగకుండా మరొక ప్లాను వేయించాడు. ప్రభుత్వం ఇప్పటివరకు ఖర్చుచేసిన 15000/- రూ. వృధా అవుతున్నాయి. ఈ విషయంకూడా ప్రభుత్వ దృష్టికి తేబడ్డది. జమీందార్ల బిల్డింగుల విషయమై శ్రీ రామలింగయ్య గారు మాట్లాడారు. ముక్త్యాల జమీందారుకు ముక్త్యాలలోనే కాకుండా, నందిగామ, కంచల మొదలగు అనేక గ్రామాలలో బిల్డింగులున్నాయి. ఎక్కడా ఒక్క బిల్డింగు ప్రభుత్వం తీసుకోలేదు. జమీందారీ రద్దుచట్టంలో completely for office purposes

అనే పదాలను ఆధారంగాకొని ప్రతి బిల్డింగు ఆఫీసుపనికే కాకుండా తన ఏజెంట్లు ఎవరో ఒకరు కాపురాలున్నట్లు నిరూపించుకొని అన్ని బిల్డింగులు కాజేశారు. ఈ విషయంలో "Act లో ఈవిధంగావుంది మేము ఏమిచెయ్యము" అని నిస్సహాయత ప్రకటించటము కాకుండా ప్రభుత్వం Act లో కొన్ని సవరణలు చేయటం అవసరం. ఈ విధంగాచేసి జమీందారుకు ఒక ఇల్లు వదలివేసి మిగతావన్నీ స్వాధీనపరచుకొంటే ఈబిల్డింగులు ప్రభుత్వ ఆఫీసులు, హరిజనహాస్టళ్లువగైరా పెట్టుకోనేందు కుపయోగపడతాయి.

తర్వాత మునగాల ఎస్టేటు విషయమై ఒక ప్రధానాంశం చెప్పవలసివుంది. 1938 లో జమీందారుకు రైతులకు వచ్చిన పోరాటం విషయమై విచారణకు ప్రభుత్వమే బ్రహ్మయ్య కమిటీని వేసింది. వారొక రిపోర్టు యిచ్చారు. తర్వాత 1947 లో బ్రహ్మయ్య కమిటీ రిపోర్టులోని హంశాలు ఎవరెంతవరకు అమలుపరిచింది, లేదా వ్యతిరేకించింది అనే విషయం విచారించేందుకు మరల ప్రభుత్వం బ్రహ్మయ్య కమిటీని నియమించారు. ఈ కమిటీ తమ రిపోర్టును 48 జనవరి నెలలో ప్రభుత్వానికందచేశారు. ఇంతవరకు ఈ రిపోర్టులోని హంశాలు ఏవీ అమలపరచలేదు. కనీసం ఈ రిపోర్టునైనా ప్రకటించలేదు. కనుక ఇప్పుడైనా ప్రభుత్వము ఈ రిపోర్టును ప్రకటించి అందలి విషయాలు ఆచరణలోకి తెచ్చేందుకు పూనుకొంటుందా? చివరివిషయంగా సబ్సిడీ బావుల విషయం చెప్పవలసివుంది. సబ్సిడీ బావులకై డబ్బు తీసుకొన్న వారిలో – వ్యవహారజ్ఞానం తెలిసినవారు, లంచాలు పెట్టగలవారు, ఆఫీసర్లను కట్టుకోగలవారు, బావులు త్రవ్వకుండానే అప్పును సబ్సిడీగా మార్పించుకోగలిగారు. కాని, అమాయకులు, లంచాలు పెట్టలేనివారు, ఆఫీసర్లను కట్టుకోలేనివారు, బావులు త్రవ్వించి గత 4, 5 సంవత్సరాలుగా పంటలు పండించుచున్నప్పటికీ, మొత్తండబ్బు కట్టుకోవలసివస్తుంది. నాకు ఒక కేసు తెలుసు. నడి ఎండాకాలంలో 4 అడుగులు లోతుకు బదులుగా 3 అడుగులు మాత్రమే నీరు వున్నదని మొత్తం 750/- రూ. కట్టమని ఆర్డరు జారీచేశారు. ఇది చట్టాన్ని సరిగా అర్థంచేసుకొని అమలుపరచటమేనా? బావిని త్రవ్వాడా, త్రవ్వితే ఎంతఖర్చుపడ్డాడు – పంటవేస్తున్నాడా లేదా, వేస్తే ఎంత వేస్తున్నాడు. ఎన్ని సంవత్సరాలనుండి వేస్తున్నాడు అనే వివరాలు తెలుసుకోకుండా, విచారించకుండా ఈ విధమైన ఆర్డర్లు జారీచేయటం సరికాదు. కనుక బావుల విషయమై డబ్బు వసూలుచేసేముందు తిరిగి సరియైన ఆఫీసరు ఆ బావుల తనిఖీచేసేందుకు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ విరమిస్తున్నాను.

SRI G. NAGABHUSHANAM:— Mr. Speaker, Sir, my friend Mr. Vavilala Gopalakrishnaiah was propounding an interesting theory of distribution of land. He was telling us that by distribution of lands among the poor, we can produce more food. No doubt on the face of it the proposition seems to be rational. we have been seeing in the daily papers that in Russia in spite of collective co-operative societies, Russia is still in need of food. Russia could not supply food to East Germany because Russia itself was in need of food. In Russia there is food scarcity in spite of land being distributed among the poor people.

SRI K. KRISHNA RAO:— On a point of order, Sir. Are we in India, or are we in Russia ?

At this stage, many Members from the Opposition Benches were seen standing.

Mr. SPEAKER:—I don't find any disorder. There is no substance in the point of order. The hon. Member Sri Nagabhushanam is comparing the economy of several nations.

SRI G NAGABHUSHANAM:— Sir, I am coming just to tell that distribution of land is necessary among the poor. But there are several things also to be taken into consideration before distribution is effected, viz., enthusiastic labour, and the co-operation by the Government in making agriculture a success. The Government also must finance enough money. In this connection, I congratulate the Andhra Government for having supplied the bull-dozers and tractors to Adoni Alur area for the purpose of reclamation of land under Tungabhadra Lower Canal. The other day, my friend Mr. Nagi Reddi was telling that nothing had been done. I want to inform the hon. Member that the Government have taken immediate steps to help the ryot. Therefore, I submit, besides distribution of land, there should be sufficient help from the Government also. I do not want to refer to Russia as my friends seem to be very angry. Besides distribution of land what is necessary is labour

involved with enthusiasm and zeal, to produce more food. Given all these, I am sure we can produce more food.

There are several other factors also to be taken into consideration. In India, there is the problem of population. Population has been increasing whereas land is not increasing. Recently I read an article in the papers according to which the population of India by 1958 to 1960 would go very high and the food problem would be very acute. Therefore, taking a long-range view and taking also population and land into consideration, I should say that mere distribution of land is not going to solve the food problem and it is only a short-sighted policy. We must also consider distribution of land individually or collectively, to solve the problem of food as well as unemployment.

Then, the question of land law is in a confused state. Thre are a large number of Board Standing Orders and they should be codified in chronological order. I wish to suggest that land law must be codified and made easy and available to all the people. The Board Standing Orders must be arranged in a chronological order so that the man-in-the-street may understand the existing law in the Andhra State, at least now.

Sir, the Revenue Department is a very old department, as old as the House of Commons. Most of the names, like Tahsildar, are Persian in origin. This department must be overhauled This department was considerably improved under British Raj when we had a Police Raj. Now we have got an ideal of Welfare State. Therefore, the officials also must change their mental attitude and see that administration is carried on effectively and efficiently. So far as my experience goes both as a lawyer and as a public man, I find that several applications are missing in the Collectorate.

It is very difficult to trace the whereabouts of these applications and sometimes they are purposely destroyed. Therefore I request the hon. Minister for Land Revenue to

see that such things do not happen hereafter and that the records are kept in proper condition. After the formation of the Andhra State, I myself filed a petition before the Collector to encourage a rural industry like puffed rice and I told the Hon. Minister also about it. In Rayadrug taluk puffed rice is a rural industry which is well supported by the supply of paddy which is necessary for that industry. I filed a petition before the Collector of Anantapur requesting him to grant licence, who said that it has been forwarded to the First Member of the Board of Revenue of Andhra. Even to this day, no licence has been granted for this puffed rice industry which will employ a large number of people. This is the courtesy shown by the Revenue Department officials. They are very indifferent. In spite of my best efforts, the Revenue Board is not pleased to grant me the licence. This state of affairs, I submit, must not be allowed to continue and the Hon. Minister for Land Revenue should see that the Revenue Board is put in order. Thank you, Sir.

SRI P. PUNDARIKAKSHACHARYULU :— అధ్యక్షా, ఈ డిమాండుపై ఉన్న మొత్తాన్ని సమర్థిస్తూ కొన్ని సంగతులు చెబుతాను. రివెన్యూబోర్డు ఎత్తివెయ్యడమూ ఉంచడమూ అన్న విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నదని అనేకపర్యాయములు మనకు చెప్పారు. దానిని గురించి ప్రస్తుతం చర్చ అనవసరం. ఒకవిషయం మాత్రం చెప్పాలి. రివెన్యూ బోర్డు స్టాండింగు ఆర్డరులని ఉన్నవి. అటూచిడు, డిటూచిడుగా తాలూకా ఆఫీసులలో ఉన్నవి ఈ రివెన్యూబోర్డు స్టాండింగు ఆర్డర్లు ఏవో ప్రజలకు తెలియడానికి ప్రస్తుతం ఉన్న వాటిని రివిజనుచేసి ఆఫీసులకు సప్లయిచెయ్య వలెనని నేను కోరుచున్నాను. వాటినన్నిటిని ఒక compilationగా వుంచాలనికూడా సూచిస్తున్నాను.

రెంటు రిడక్షన్ ఆక్టు వర్తింపజేసి నాలుగు అయిదు సంవత్సరములు అయింది. ఇదిఅంతా ఫార్సు. రూపాయకు నాలుగు అణాలు తగ్గించి మరొకవిధముగ ప్రభుత్వం వసూలు చేస్తుంది. ఇంతకుముందు రైతు రు 1కి 3½ అణాలు, జమీందారు 1కి 3½ అణాలు చెల్లించేవారు. ఇప్పుడు

ఆ ఏడుఅణాలను రైతులవద్దనే వసూలుచేస్తున్నారు. దీనివల్ల ప్రజలకు న్యాయమైన లాభం ఏమీకలుగుటలేదు. మాకు సర్వే సెటల్ మెంట్లులేవు కనుక రైతులు ఎంతచెల్లించవలెనో తెలుసుకొనే పరిస్థితులు లేవు. సర్వే పనులు చాలా వేగముగ చేయించుతారని మనవి చేస్తూవున్నాను. ఈ అబాలిషన్ ఆక్టు ఎందుకువచ్చిందా అని ప్రజలు అనుకొంటున్నారు జమీందారీలు గవర్నమెంటు చేతులలోకి పోయిన తరువాత ఎక్కువ కష్టాలు వచ్చాయి అని అనుకొనవలసివచ్చింది. జమీందారీలలో జాయింటుపట్టాలు అనేవి వుండేవి. దానిమూలంగా, జమీందార్లు రైతులను అనేక విధములుగ హింసించుచున్నారు. ఈ సర్వే సెటిల్ మెంటు లేక పోవడంవల్ల జాయింటుపట్టా శిస్తుఅంతా ఎవరివద్ద ఉంటే వారివద్ద వసూలు చేస్తూవున్నారు. సిరిపురం ఎస్టేటులో గ్రామమునసబులు కరణములు అన్యాయంగా ప్రవర్తించుచున్నారని కంప్లెయింటు వచ్చింది. ఈవిధంగా బొబ్బిలిలోకూడా వున్నది, కాబట్టి ప్రభుత్వంవారు ఈ విషయంలో శ్రద్ధ తీసుకొనవలెనని కోరుతున్నాను.

మరొక విషయం. ఇప్పుడు కొత్తపన్నులు రైతులమీద వేస్తామని అంటూవున్నారు. సేల్సుటాక్సు బడ్జటు అంచనాలో చాలా తక్కువగ వున్నది అన్నారు. ఆర్థికమాంద్యం వచ్చింది. రైతుకు కొనుగోలుశక్తి లగ్గింది. వేరుశనగవ్యాపార పంటలమీద పన్ను వేస్తామంటున్నారు. విశ్వనాథంగారు దీనిని జాగ్రత్తగ వివవలెనని కోరుతూవున్నాను. విశాఖ పట్టణంలో అనేక వోట్ల చెఱుకుపంటలు వున్నాయి. అవి ఈ సంవత్సరం దెబ్బతిన్నవి. అందువల్ల దీనిని విరమించవలసినదని కోరుతూవున్నాను. పంచాయితీ ఏరియాలలో బండ్లమీద పన్నులు వసూలుచేస్తున్నారు. బండ్లు వ్యవసాయానికి పనికివచ్చేవి. వ్యవసాయపనిముట్లలో బండికూడ ఒకటి. కనుక వాటిమీద పన్నును రద్దుచేయించవలెనని కోరుతున్నాను.

*SRI P. NARASIMHA REDDI:—అధ్యక్షా, ఈ రివిన్యూడిమాండు నేను వ్యతిరేకిస్తున్నాను. ఎందుచేతనంటే ఇది చాలా ప్రధానమైనది. మొత్తం రాష్ట్రంలోనూ, జిల్లాలలోనూ, ఇతరశాఖల అన్నింటికికూడా ఇది తల్లిశాఖ అనవచ్చును. అనేక విషయాలలో ఇతర శాఖలతో ఈ రివిన్యూ శాఖ వరుసను కోఆర్డినేటుచేస్తూ వుంటుంది. ఈరోజు ఇందులోవుండే వుద్యోగస్తులుగాని, ఈ శాఖ పరిపాలనా విధానముగాని, చాల లోటు పాట్లతో, ఇన్ ఎఫిషియన్సీతో, కూడుకొనివున్నది. ఈ శాఖలో అనేక

లంచగొండి వుద్యోగస్థులు వున్నారు. లంచగొండితనము అనేకరూప ములలో ఉన్నది. ఉదాహరణాలువుంటే చర్యతీసుకొంటామని మంత్రి గారు చెప్పారు. లంచాలు ఇచ్చినవారిపేర్లు చెప్పితే వాండ్లను లంచం తీసు కున్న వుద్యోగస్థుని బారినుండి రక్షణ లేకుండా యున్నది. పెద్దవుద్యోగ స్థులు సప్లైసుతీసుకోవడం మితిమీరిపోతూవుంది. జమాబంద్‌లు జరుగు సమయములో వారమురోజులవరకు విందులు జరుగుతూ వుంటాయి. ఇది బహిరంగ రహస్యము. R. I. లూ, రెవిన్యూ, గ్రామకరణాలూ, ఒక నెల జీతము ఖచ్చితముగ ఈ విందులకుగాను ఖర్చుపెట్టవలసి వస్తూవున్నది. కడపజిల్లాలో కోడూరు, లక్కిరెడ్డిపల్లెలకు రివెన్యూ ఇన్స్పెక్టర్లనువేస్తే వాండ్లు వచ్చే పైఅధికారులకు సప్లయిలు చేయుటకు జీతముచాలక, వాండ్ల భార్యల నగలను అమ్ముకొనవలసి వస్తూవుంది. అంతేగాక చిన్న చిన్న గ్రామవుద్యోగస్థులు వాండ్లజీతాలు చాలక బాధలుపడుతూ వున్నారు ఈ చిన్నవుద్యోగస్థులు తాలూకా జిల్లా హెడ్‌క్వార్టర్సుకు సమ్మనుచేయబడినపుడు వాండ్లకు ఖర్చులు ఇవ్వడంలేదు. వారికి తప్పక ఖర్చులు యివ్వాలి.

భూవిధానం గురించి చెప్పుతూ మినిమం, మాక్సిమం, ఫిక్సు చేయ వలెనని అన్నారు. ప్రభుత్వంవారు చట్టం చేయుటకు ఆలోచిస్తున్నా మన్నారు. అవి ఫిక్సు చేసినప్పటికీ అది అనేక చోట్ల అనేక సర్వే నంబర్ల క్రింద వుండటాన్ని నిషేధించాలి. ఉదాహరణకు ఒక రైతుకు ఇరవై ఎకరాలు ఉంటే అది నాలుగు అయిదు యింకా ఎక్కువ స్థలాలలో వుంటూవుంది. ఆ భూమినుంచి వచ్చే ఆదాయం ఒక్కొక్క నంబరు వారీగా చూస్తే పన్ను కట్టుటకు కూడా చాలదు. ఒక రైతుకు రెండుమూడు చోట్లకన్నా ఎక్కువ చోట్లలో భూమిని కలిగివుండే విధానాన్ని నిషే ధించి, ఒక ప్లాటుగా క్లబ్బుచేసి, ఒకటి రెండు స్థలాలకన్నా ఎక్కువ చోట్లలో లేకుండ చేయవలెను. ఇది చాలా ముఖ్యము.

ఇపుడు భూదాన యజ్ఞం ఉద్యమం బయలుదేరింది. గవర్నమెంటు భూమిని పొలిటికల్ సఫరర్సుకు కొందరికి ఇచ్చారు. వారిలో ఒక ఆయన భూదాన యజ్ఞానికి 15 ఎకరాలు ఇచ్చారట. మా జిల్లాలో పెద్ద పెద్ద ఆసాములే పొలిటికల్ సఫరర్సుక్రింద వున్నారు మాజీమంత్రి ఒకరు, బర్మాషెల్ ఏజంటు ఒకరు, పెద్ద భూస్వామి ఒకరూ, యిల్లావున్నారు. వారికి అనేక చోట్లలో భూములు వుండబట్టి అవి un-economic గా

ఉండడంవల్ల, వాటిని భూదాన యజ్ఞానికి యిచ్చివేస్తున్నారు. ఈ సంగతి రివిన్యూ మంత్రిగారికి కూడా తెలుసు. ఈలాంటివి గవర్నమెంటు తీసుకొని, ఒక వ్యక్తికి భూములు 20, 30 చోట్లలో వుండకుండా నిషేధించవలెను.

ఇక ఇనాం గ్రామాలను గురించి చెప్పాలి. ఇనాందార్లలో కొంత మంది బీదవాండ్లుగా ఉన్నారనేది నిజమే. కాని వాండ్లలో చాలామంది అనేక చోట్ల డాక్టర్లుగా, వకీళ్ళుగా కోర్టులో వుద్యోగస్తులుగా మరియూ కోర్టు పతులుగానూ వున్నారు. ఇతరత్రా వాండ్లు ఎక్కువ ఆదాయం పొందుతూ వుంటారు. అట్టివారిని బీదవాండ్లు అని అనడం సరికాదు. ఇనాంలో కేవలం భాగము నామకః పెట్టుకొని వున్నారు. వారు బీద వారు కారని చెబుతూ ఉన్నాను. ఇనాం గ్రామములలో అడవులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటూఉన్నది. Taken over గ్రామములలో స్పష్టమైన ఏ చట్టమూ లేకుండా అవకతవక పరిపాలన చేస్తూ వున్నారు. దీనివల్ల రైతులు పూర్వము అనుభవించుచున్న హక్కులకు భంగము కలుగుతున్నది. మా తాలూకా ఈటమారపుర గ్రామ రైతులు యీ అవకతవకలకు గురియై చాలా బాధ పడుతున్నారు.

రివిన్యూ డిపార్టుమెంటు క్రింద మైనర్ ఇరిగేషన్ డిపార్టుమెంటు అంటూ యున్నది రివిన్యూ అధికారులు ఆయకట్టులలో పన్ను వసూలు చేస్తూ ఉన్నారు గాని వాటి వనరులను రిపేరు చేయడంలో శ్రద్ధ చూపడం లేదు. అప్పుడప్పుడూ ఇరిగేషన్ కాన్ఫరెన్సులు జరుగుతాయి. ఈ యిరిగేషన్ కాన్ఫరెన్సులలో ఎన్నో తీర్మానాలు చేస్తారు. అయితే ఒకటి కూడ అమలు జరపడం లేదు. రాజంపేటవద్ద పోలిచెరువు అని ఒక చెరువు వుంది. దానియొక్క స్లూయిసులు 1946 లో చెడిపోయినవి. కాని P. W. D. వుద్యోగస్తులు దానిని గురించి ఏమీ శ్రద్ధ తీసికొనడం లేదు పట్టా ట్రాన్స్ఫరులు విషయంలో మార్పులు జరగటం లేదు. సబ్ డివిజన్ లేకపోవటంవల్ల అనేకమంది రైతులు, గవర్నమెంటుకు రివిన్యూ కట్టుతున్నా, గవర్నమెంటు అప్పులు తీసుకోవటానికి అర్హులు కావటం లేదు. రైతుల పేర్లతో పట్టాలు వుండవు దానివల్ల 100 కి 75 మంది గవర్నమెంటు అప్పులకు పెట్టుకున్న దరఖాస్తులు త్రిప్పివేయటం జరుగుతున్నది. వీటికంతా కారణం, రివిన్యూశాఖలోని inefficiency. చిన్న రైతులకు పెద్దవారు కాలవలక్రింద నీళ్ళు యివ్వటంలేదు. నీటి

సంపర్కంలో రివిన్యూ ఉద్యోగస్తులు సక్రమైన చర్యలు తీసుకోవటంలేదు. ఇందువల్ల చిన్న చిన్న రైతులు పొలము సాగు చేయ లేక పోతున్నారు. కాబట్టి వీటికి సంబంధించిన చట్టాలను బాగా అమలుజరిగేట్లు చేయాలి. చెరువులను మరమ్మత్తు చేయుటలో ఏలాంటి చర్యలు తీసుకొన బడుటలేదు. కాబట్టి చెరువులను రిపేరు చేయించవలెను. కాను - నీటిని చిన్న చిన్న రైతులకు అందజేయుటములోను గూడ ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకొన వలెనని కోరుచున్నాను.

*SRI G. C. KONDAYYA:— ఈ Demand మీాద పెట్టిన cut motion ను బలపరుస్తూ - యీ బంజరు భూముల సమస్య దేశములో చాలా పెరిగింది. రేపు వస్తున్న సాగుకాలమునకు, యీ బంజరుభూములను పంచి యివ్వకపోయినట్లయితే యీసమస్య తీవ్రమైన సమస్యగా పరిణమిస్తుందని, నేను గూడ అభిప్రాయపడుచున్నాను. అనేక జిల్లాలలో చాలామంది యిదివరకే యీ భూములను ఆక్రమణ చేసుకున్నారు. ఎవరి క్రింద వుండేవి వారికే దక్కుతవి అనికాకుండా ప్రభుత్వం పంచబోయేది ఈ బంజరు భూములను భూములులేనివారికి పంచిపెట్టేటట్లు చూడాలి, రానున్న జూన్, జులైమాసములలో గవర్నమెంటువారు, వీట్ల విషయములో ఒక స్పష్టమైన కార్యక్రమమును తీసుకొని ఆ ప్రకారము ఈ సమస్యను పరిష్కరించటానికి పూనుకొనగలదని అభిప్రాయపడుతున్నాను. ఈనాం రైతుల విషయం చెప్పారు. ఈనాందారులలో పేదవారు వున్నారు. రైతులకు భూమిమీాద ఎంతహక్కు వున్నదని స్పష్టముగా లేదు గాబట్టి దీనివల్ల చాలా పేచీలు వస్తున్నవి. రైతులు చాలాకాలము నుండి చేస్తున్న భూములమీాద 'లెవీ' వసూలు చేయబడుటంలేదు. దీనికి కారణం అక్కడి అధికారుల లోపమువల్లనే జరుగుతున్నది. గవర్నమెంటుకు ఎంతో ఎక్కువగావచ్చే యిటువంటి లెవీని వసూలుచేయకుండా, ప్రభుత్వం వూరుకోవడం చాలా శోచనీయంగా వున్నది. వీట్లను గురించి స్పష్టమైన ఒక కార్యక్రమము ఏర్పాటుచేసి ఆ ప్రకారం చర్యలు తీసుకోవాలి. Penalty ల విషయంవుంది. దీనికి Revenue Board లో Standing Orders ఎన్నో వున్నవి. కాని ఆచరణలో మాత్రం అవి జరగటంలేదు. ఉదాహరణకు చెప్పతాను. మెన్యూర్ (manure) పైరుక్రింద భూములలో పిల్లిమిసర వేసుకుంటున్నారు. దీని మీాద penalty వేస్తున్నారు. నెల్లూరు జిల్లాలో నీళ్ళులేని మెట్టప్రాం

తాలలో యీ పిల్లిమిసర వేస్తున్నారు. ఇది రెండవ పంటగా వేస్తున్నట్లు ఆఫీసర్లు భావించి penalty లు విధిస్తున్నారు. ఈ penalty లు వేయటములో గూడా ఆఫీసర్లు తమ యిష్టమువచ్చినట్లుగా చేస్తున్నారు. ఆత్మకూర్ తాలూకాలో ఒక గ్రామంలో penalty లు వేశారు. మరొక గ్రామంలో వేయలేదు. ఇదేమి న్యాయం అని అన్నారు. అక్కడివారు తహశీల్దారుకు పట్టు పంపారట. బిల్లు పంపలేదట. దీనికొరకు రివెన్యూ బోర్డులో Standing Orders వున్నాయి. అక్కడివారు అధికారులకు అనేకసార్లు వ్రాసుకున్నారు. నేను ఇక్కడకువచ్చి గూడ చెప్పాను. ముదరాలు వస్తాయని చెప్పారు. ఇంతవరకు రాలేదు. ఈ Standing Orders ను అన్నింటిని ఒకసారి పరిశీలించి - భూమికి సంబంధించినవి, నీటికి సంబంధించినవి ఎన్ని Standing Orders వున్నవి, వీటిని అమలుపర్చటములో వుండే చిక్కులు ఏమిటి ? ఈ orders యొక్క ఉద్దేశ్యాలు - ఇవన్నీ వివరంగా తయారుచేసి, ప్రచారములో పెట్టాలి. చిన్న పుస్తకాల ద్వారా వీటి వివరాలను ప్రజలకు యిస్తే మంచిది. ఈ ఆర్డర్సును అతిక్రమించినవారిని శిక్షించటం చాలా అవసరం. 3 సంవత్సరాలుగా నా constituency కి సంబంధించిన క్రొత్తపాడు గ్రామంలో 300 యకరాలు మెట్టగా మిగిలిపోయింది. కారణం ఏమిటి? దీనికి కారణం, ఆ గ్రామ కరణమే. ఆయనకు ముదరాలు యివ్వలేదట. అందుకని, నా భూమిలోనుండి నీళ్లు వస్తున్నాయిగాబట్టి నీళ్ళు యివ్వను అని అన్నారు. ఇటువంటి వారిమీద, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. ఇంతకన్నా ఘోరము ఏమైనా వున్నదా ? 300 యకరాలు శిస్తు గవర్నమెంటుకు రాకుండా చేస్తున్నారు. ప్రభుత్వం గూడ ఏమీ చర్యలు తీసుకోవటం లేదు. తాహశీల్దారులు కొంతమంది రైతులకు అనుకూలంగా చేసున్నారు. వీరిమీద ప్రభుత్వం తగు చర్యలు తీసుకొనవలసి వున్నది. వీటికి సంబంధించిన రూల్సును వివరంగా చెప్పవలసినదిగా కోరుతున్నాను. Minor యిరిగేషన్, చెరువుల repairs విషయం వున్నది. చెరువుల repairs జరగటములో చాలా ఆలస్యం జరుగుతున్నది. వీటిని అన్నింటిని, పంచాయితీబోర్డులకున్నూ, గ్రామాలలోని వారికిన్నీ యిస్తే చాలా బాగావుంటుంది. ఈ మరమ్మతులను వారు తొందరగా చేసుకోవటానికి అవకాశం వుంటుంది. పంచాయితీ బోర్డులకుయిస్తే బోర్డు ఆదాయం గూడ పెరుగుతుంది. అట్లాగాకుండా tender పద్ధతిగా వీటిని చేస్తే, కంట్రాక్టర్లకు ఆఫీసర్ల తోడ్పాటు

వుంటుంది. అటువంటివి లేకుండాచేసి, గ్రామ పంచాయితీలకు యిస్తే చాలా వుపయోగంగా వుంటుంది.

గ్రామ ఉద్యోగస్తుల విషయంలో - వారికి యిస్తున్న జీతాలు చాలా తక్కువగా వున్నాయి. పైఅధికారులు గ్రామాలకు వచ్చినప్పుడు వారి తిండితిప్పలకు యీ గ్రామకరణాలు చాలా అవస్థలు పడుతున్నారు. ఆ ఆఫీసర్లకు తిండిక్రింద బత్తాలు యిస్తున్నప్పటికీ, యీ గ్రామ వుద్యోగులే అన్ని ఏర్పాట్లు చేయవలసి వస్తున్నది. కాబట్టి యీ ఆఫీసర్లకు యివ్వబడే అలవెన్సు మొత్తాలను గ్రామకరణాలకుయిస్తే గ్రామాలకు, వీళ్ళు tour వచ్చినప్పుడు తిండిసదుపాయాలు చేయడానికి వీలుగా వుంటుంది. ఆవిధంగాచేస్తే గ్రామవుద్యోగస్తులకు కొంత relief యిచ్చినట్లుగా వుంటుంది.

SRI B. KRISHNAMURTHY RAO:— అధ్యక్షా, ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ రివిన్యూ డిమాండును బలపరుస్తూ ప్రభుత్వానికి కొన్ని సూచనలు యిస్తున్నాను. హెచ్చు కేసులన్నీ ఈ రివిన్యూ డిపార్టుమెంటులోనే వుంటాయి. జోతిష్య గ్రహాల్లో శుక్రగ్రహం అనేది ఒకటి వున్నది. దానినే ఇంగ్లీషులో Venus అంటారు. ఈ శుక్రయోగం పట్టితే ఆ 22 సంవత్సరాలు, వారు ఎన్ని పాపకార్యములు చేసినా వారి జీవనోపాది నిర్భయంగా జరిగి పోతుంది. ఈ రివిన్యూ డిపార్టుమెంటులో 100 కి 99 వంతులు గవర్నమెంటు అనుసరించే పద్ధతులకు అనుకూలంగానే, యీ G. O. లు వుంటాయి. వాళ్ళకు యిష్టముంటే, చేయవచ్చును, లేకపోతే మానివేయ వచ్చును. వారి వీలునుబట్టి, యీ G. O లు వున్నాయి. ఒక పద్ధతిగాని, విధానంగాని లేకుండా వుండేది ఒక్క రివిన్యూ డిపార్టుమెంటే.

భూసంస్కరణ విషయంలో ఒక విధానాన్ని తయారుచేయవలసిందని గత శాసనసభలోనే ఖచ్చితముగా చెప్పాము. అయితే ఇంతవరకు అటువంటిదేది చేయలేదు. ఈ కార్యక్రమమంతా Cabinet లో discuss చేయవలసివుంటుంది. ఈ విషయంలో Revenue Department ను అడిగి లాభంలేదు. ఇక్కడ ఒక Revenue Department section ఉంటే మద్రాసులో Revenue Board ఉన్నది. ఊళ్ళల్లో Revenue officials ఉంటారు. ఇక్కడ విషయాలు అక్కడ తెలియవు, అక్కడ విషయాలు ఇక్కడ తెలియవు. ఇప్పుడు జమీందారీ విధానాన్ని రద్దు

చేశాము. వాటిని స్వాధీనము చేసుకొన్నాము. ఈ జమీందారీ విధానాన్ని ఎందుకు రద్దుచేశాము? రైత్వారీ areas లో అమలులో వున్నటువంటి అక్కడి రైతులు అనుభవిస్తున్నటువంటి హక్కులను ఈ జమీందారీ ప్రాంతములో వున్నటువంటి రైతులకు కూడ కలుగచేసేందుకు రద్దు చేశాము. కాని ఈనాడు అక్కడ వున్నటువంటి రైతులు ఆవిధంగా అనుభవిస్తున్నారా? వారికి ప్రభుత్వంనుండి ఎలాంటి సహాయం జరగడంలేదు. వారు అయోమయ పరిస్థితిలో వుండిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు మనము ఎన్నో ఎస్టేట్లు స్వాధీనము చేసుకొన్నాము. నేను ముఖ్యంగా చెప్పడం, వీటిని అధికారులు కొన్ని కొన్ని చోట్ల ఇంతవరకు survey చేయించలేదు. కొన్ని కొన్ని చోట్ల survey పూర్తికాలేదు. ఉదాహరణకు పుంగనూరు తాలూకా స్వాధీనం చేసుకొని 2 సంవత్సరములకు పైన అయినది. కాని ఇంతవరకు, అక్కడ survey settlement ప్రారంభం కాలేదు. అక్కడ ఉద్యోగములో ఉండి పని చేస్తున్న వారికి రైత్వారీ ప్రాంతములో ఇస్తున్నటువంటి జీతాలు ఇవ్వడంలేదు. పోనీ minor irrigation లో ఏమైనా చేస్తున్నారా అంటే, ఈవేళ కడపజిల్లాలో వెయ్యి minorirrigation sources ఉన్నాయి, చిత్తూరుజిల్లాలో మూడు వేల minorirrigation sourcesఉన్నాయి. 1,500 sources ఒక పుంగనూరులోనే ఉన్నాయి. కాని ఏదైనా చేస్తున్నారా? అటువంటిదేది చేయకుండా, ఒక చెరువునుంచి నూరు రూపాయలు పన్ను వచ్చేటట్లుగా ఉండి, ఆచెరువు మరమ్మతులకు రెండువేల రూపాయలు వడితే అటువంటి దాన్ని మరమ్మతు చేయడానికి వీలులేదని ఒక నిబంధనపెట్టి తెల్లకాగితముమీద నల్లగీత గీసి ఒక G. O. వేశారు. దానిప్రకారం అన్ని estimates drop చేయడం జరిగింది. ఇక మీాకు ఏమివస్తుంది? జమీందారీ విధానాన్ని రద్దుచేసికూడ ఏమిలాభము? చెరువులన్నీ మరమ్మతులు చేయిస్తున్నామన్నారు. ఆ చెరువులను ఇంతకు ముందున్న జమీందార్లూ మరమ్మతు చేయించలేదు. తరువాత మీారు అధికారంలోకి వచ్చారు. మీారుకూడ ఏమి చేయలేదు. అత్యవసరమైన estimates ను కూడ drop చేస్తున్నారు. ఆ estimates Collector దగ్గరకు వచ్చినప్పుడు "As the estimate is more than 20 % of the amount collected from the revenue, it is dropped." అని అంటారు ఇక మేము ఎవరితో చెప్పుకొనేది? ఈనాడు రైత్వారీ ప్రాంతాలలోని రైతు

[Sri B. Krishnamurthy Rao] [20th March 1954

లకు ఉన్నటువంటి సౌకర్యాలు జమీందారీ రైతులకు ఎందుకు కలుగ జేయకూడదంటున్నాను. ఆ విధంగా వారికి సౌకర్యాలు కలుగజేసి కొంత పనిచేయడానికి వీలుండలేదు ఆ G. O. ను మార్చవలసి యున్నది. కనుక వెంటనే ఆ G. O. ను మార్చవలసినదని చెప్పుచు న్నాను. నోటీసులు మాత్రము అక్కడక్కడ ఇచ్చారు. ఏమిటి? మరమ్మ త్తులు 2 వేల రూపాయలకుపైన పోతుంది, ఆ గవర్నమెంటు డబ్బు గనుక ఇవ్వకపోయినట్లయితే, మరమ్మతు చేయము అని tom tom వేశారు. అప్పుడు మా చెరువు మరమ్మతు కాదేమోనని భయములో డబ్బు ఇస్తున్నారు. ఇంకేమిచేస్తారు ! కేంద్రప్రభుత్వంనుంచి 5 కోట్ల రూపా యలు minor irrigation కు గాను ఇస్తె, దాన్ని K. C. canal కు గాను ఖర్చుపెడుతున్నారు. ఎందుకని అడుగుతున్నాను Minor irrigation కని వాళ్లు ఇస్తె, మీరు major irrigation కు ఖర్చుపెట్టు తున్నారు. ఇప్పుడు 8 లక్షలు minor irrigation కు allot చేస్తున్నారు. ఈ జమీందారీ tanks ను తప్పక repair చేయాలని నేను ఖచ్చితంగా ప్రభుత్వానికి చెప్పుచున్నాను. అలాచేయకపోతే, మేము చేయలేమని చెప్పండి. మేము మా ప్రజలకు ఈవిధంగా ప్రభుత్వానికి డబ్బు ఇవ్వడా నికి వీలులేదని చెప్పి ఇంకొకరకంగా చెప్పుకొంటాము, ఇంకొమార్గం చూసుకొంటాము. ఈ విధంగా సహజమైనటువంటి కనీసకోర్కెలు కోరి నప్పటికి, చేయడానికి వీలులేదంటే, ఈ ప్రభుత్వానికి శుక్రమహాదశ వున్నంతకాలము వారిమాటే చెల్లుతుందని చెప్పవలసియుంటుంది.

ఇంకొక విషయము మనవి చేస్తున్నాను. Occupancy right పైన కొంతమంది press చేస్తున్నారు. ఈ occupancy హక్కులు ఇనాందారుయొక్క భూములను సాగుచేసేవారి కొరకురికి మాత్రం పెట్టాలని అంటున్నారు. ఒక వేయి, 2 వేల్లు గల భూస్వాములుకూడ ఉన్నారు. వారికి ఆభూమి ఎక్కడుందో తెలియదు. ఎవరో పండిస్తారు. ఆయన agent ఎవరో ఒకరు డబ్బు collect చేసి ఈయనకు చెల్లిస్తూ యుంటాడు. ఆయనకు occupancy right లేదు. ఇనాందారు అనిపించు కొన్నంత మాత్రమునసే, ఆయన భూములు సాగుచేసేవారికి ఈ occupancy right ఉండాలని అంటున్నారు. ఇది అన్యాయము ఈవిధానము ఇతర భూస్వాముల విషయములలోను అనుసరించ వలసి. యుంటుంది. కనుక, ఒక maximum limit పెట్టి, ఇన్ని ఎకరాలకు

పైనఉండి స్వంత సేద్యం చేయకుండా ఉండేవారికి ఈ హక్కు యివ్వ కూడదని ఉంటే బాగుంటుంది. Maximum registration విషయంలో కూడ వెంటనే ఒక బిల్లు తీసుకురండి. Maximum Land Ceiling Bill అనే అనధికార బిల్లు యిచ్చాను. దాన్ని మీరే తీసుకొనిరాదలచుకొంటే మహారాజుగా దాన్ని మీరే ప్రవేశపెట్టి ఆ కీర్తి ప్రతిష్టలు మీరే తీసుకోండి. మాకు కావలసిందల్లా ఆ కార్యము. ఈ పని కాంగ్రెసు నాయకులు, కాంగ్రెసు పార్టీయే చేసిందని ఆ పేరు మీరే సంపాదించుకోండి. అసలు నేను ముఖ్యంగా చెప్పునదేమిటంటే, మీరు వెయ్యి ప్రాజెక్టులు కట్టండి, ఈ భూ సంస్కరణలు చేయనంతవరకు ప్రజల అభిమానాన్ని చూరగొనలేరు. ఈ భూసమస్యను ఎంత త్వరగా పరిష్కరిస్తే అంత మంచిదని హెచ్చరిస్తూ విరమించుకొంటున్నాను.

SRI R. SIDDANNA GOWD:— అధ్యక్షా, ఈ ప్రభుత్వంవారి రెవిన్యూ పరిపాలన అంతా చూస్తే, ప్రథమములో అది అధికారవంతమైంది; ఎంత అధికారవంతమైనదో, అంత ప్రాముఖ్యమైనది; ఎంత ప్రాముఖ్యమైనదో, అంత అవినీతితోను, లంచగొండితనముతోను నిండియున్నది. Village Officers దగ్గరనుంచి కలెక్టర్లవరకు రివిన్యూ, వుద్యోగస్తులలో లంచగొండితనము తప్ప మరొకటి కనబడదను లేదు. ఈ లంచాలు అన్నియు మామూళ్ళరూపములోను, సప్లయిల రూపములోను కొనసాగిస్తున్నారు. ఇదంతా రైతులవద్ద వసూలు చేస్తున్నారు. ప్రతి ఒకదానికి లంచము యిమ్మంటే, యీ రైతు ఎట్లు బ్రతకగలడో ప్రభుత్వంవారు గుర్తించాలి. ప్రభుత్వము రైతును రక్షిస్తుందనుకుంటే, భక్షించే విధానము నవలంబించుచున్నట్లు కనబడుచున్నది. రైతులు కష్టపడి పంటలు పండిస్తుంటే, వారికివచ్చే పంట గిట్టుబాటుకాకుండా వుండే సమయంలో, ప్రభుత్వమువారు పన్నుల పైన పన్నులు వేయుటానికి చూస్తున్నారు ఇప్పటికే, రైతుకు పన్ను అధికంగా భారము అయిపోయింది. రైతులు పన్నులతో కృంగిపోతూంటే, మరల ప్రభుత్వమువారు, అదనపు పన్నులు వేయ చూచుచున్నారు. గ్రామోద్యోగస్తులు జమాబంది మామూళ్ళని ప్రతి సంవత్సరము వసూలు చేస్తున్నారు. ఆఫీసులలో అధికార్ల వద్దకు పనికి పోయినప్పుడు రైతులను లంచాలకొరకు పీడిస్తున్నారు. ఈ జమాబంది అంతయు పాత పద్ధతిలోనే ప్రభుత్వము జరుపుచున్నది. రివెన్యూ అధికార్లు గ్రామాలకు వెళ్ళితే, సప్లయిలకోసము గ్రామోద్యో

గస్తుల వెంటపడితే వాళ్ళు ఎక్కడనుంచి వసూలుచేస్తారో గుర్తించాలి. ఈ వసూళ్ళు అంతయు చివరకు రైతులవద్దనుంచి వసూలు చేస్తున్నారు. ప్రభుత్వము ముందు యీ లంచగొండితనమును రూపుమాపవలెనని కోరుతున్నాను.

ల్యాండు రివిన్యూ వసూలు suspend చేయుమని ప్రభుత్వం ఆర్డర్లు జారీచేస్తే, వాటిని లెక్కచేయకనే, వసూలుచేయటానికి రివిన్యూ అధికార్లు ప్రారంభిస్తున్నారు. పంటలు పండినవా, లేదా అనే విచక్షణ లేకుండా, గ్రామ కరణములు తప్పుడు లెక్కలు వ్రాస్తున్నారు, ఎందువల్ల ప్రభుత్వము మరల యీ అదనపుపన్ను వసూలు చేయటానికి తలపెట్టుతున్నదో తెలియడములేదు. ఈ విధంగా రైతులమీద పన్నుల పైన పన్నులు వేస్తామంటే, ప్రభుత్వం రైతును రక్షించే విధానము అవలంబిస్తున్నదా అని అడుగుతున్నాను. గ్రామకరణములు తప్పుడు లెక్కలు వ్రాస్తుంటే, ప్రభుత్వము వాటిని ఆధారము చేసికొని పన్నులు వేయ చూస్తున్నారు. రైతుకు పండిన పంట ఎంతో, సరిగా లెక్కలలో వ్రాయబడడములేదు. భూస్వాములకు యిచ్చిన పట్టాలు, పట్టా నెంబర్లు, పట్టాదార్ల పేర్లు మారిపోయినప్పటికిని, ఆ మార్పులు వ్రాయడము లేదు. జాయింటు పట్టాదార్లు వున్నప్పుడు, వివిధ పట్టాదార్లనుంచి అందులో ఒకరిచాటున మరొక పట్టాదారువద్దనుంచి, అదే భూమికి శిస్తులు అక్రమంగా వసూలు చేయబడుచున్నవి. ఈ లెక్కలు అన్నియు క్రమపద్ధతిలో వ్రాయబడడము లేదు. దర్యాప్తు చేయించ వలసి యున్నది. నాలుగణాల పంట పండితే, ఆరు అణాల పంట పండినట్లు లెక్కలలో వ్రాస్తున్నారు. ఎనిమిదిఅణాలుపంటపండితే పండ్రెండుఅణాలు చొప్పున పంట అయినట్లు లెక్కలు తయారుచేస్తున్నారు పైరుకు రోగము తగిలి పంటతగ్గిపోతే, ఆవిధంగా కరణము వ్రాయడు. సకాలములో వర్షాలు పడనందున పంటతగ్గిపోతే, అది సరిగా వ్రాయడు. ఎక్కువగా వర్షము కురిసినందువల్ల పంట మురిగి పాడైపోతే దాని సంగతికూడా వ్రాయక, ఎక్కువగానే పంటల లెక్క తయారు చేస్తున్నారు. రైతు మొర ఆలకించే అధికారి ఒక్కరు కనబడరు. మూడు అణాల పంటకు ఎనిమిది అణాలు అని వ్రాసిన కేసులుగూడా వున్నవి. దీని కంతకు, న్యాయము ఎక్కడను కనబడదు. కాబట్టి గ్రామవుద్యోగులు యీ పంటల విష యములో వ్రాసే లెక్కలు, చాలా అన్యాయపు లెక్కలు, తప్పుడు

లెక్కలు. దీనికంతటికి కారణము, పై అధికార్లు అనే చెప్పవలసియున్నది. ప్రభుత్వాదాయాన్ని పెంపొందించు ఉద్దేశ్యముతో, పైఅధికార్లు crop cutting లెక్కలను తయారు చేయించుతారు.

తరువాత బంజరుభూముల విషయము మాట్లాడెదను. ఎక్కువ విస్తీర్ణముతో compact block లో గల బంజరు భూములను సాగుచేయు రైతులకు పట్టాలను యిచ్చుటకు ప్రభుత్వము వారు అంగీకరించినట్టులేదు. ఎందుకనగా, వాటిని మాజీసైనికులకు అప్పగించియో, తదితర రీతిగనో, co-operative land colonisation scheme క్రింద సాగు చేయించవలయునని ప్రభుత్వమువారు సంకల్పించినారు. ఇదివరలో ఈ scheme క్రింద రెండు, మూడు చోట్ల మాజీ సైనికులవల్ల సాగుచేయించబడినది. కాని, అవి ఏవియు జయప్రదముగ నిర్వహింపబడినట్టు తెలియడంలేదు కాబట్టి, ప్రభుత్వమువారు పెట్టదలచే యీ Colonisation scheme జయప్రదం కాదని నేను గట్టిగా చెప్పగలను. అందువల్ల అట్టి scheme లను మానుకుని, సదరు భూములు ఎవరిచే సాగు చేయబడుచున్నవో, వారికే కుటుంబమునకు అయిదు ఎకరాల చొప్పున పట్టాలు యివ్వవలయునని విజ్ఞప్తి చేయుచున్నాను.

ఇకపోతే Land Revenue విషయముచూస్తే - మా మడకశిర తాలూకాలో మూడు సంవత్సరముల శిస్తు నిలబడిపోయింది. ప్రభుత్వము యీ మూడుసంవత్సరముల శిస్తునంతా ఒకేపర్యాయము వసూలు చేయడమంటే రైతును చాలా యిబ్బందిపాలు చేసినట్లు అవుతుంది. ఆ తాలూకాలో యీ సంవత్సరము నాలుగుఅణాల పంట పండింది. ఈ పన్ను అంతా ఒక్కసారిగా రైతులు ఎక్కడనుంచి తెస్తారు? ఇది కాకుండా తక్కావి అప్పులు కూడా వసూలు చేస్తామని అంటున్నారు. మూడు సంవత్సరముల బాకీలు శిస్తులు వసూలుచేయకుండా నిలుపుదల చేయమని ప్రభుత్వమువారికి విజ్ఞప్తి చేయుచున్నాను. రైతులు చాలా బీదస్థితిలో వున్నారు. కనుక వాళ్ళయొక్క పరిస్థితి ప్రభుత్వమువారు గుర్తించి తగు చర్య తీసుకొనవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. శిస్తుల విషయములో ఒక చట్టము వస్తుందని ఆశిస్తున్నాను. టైము చాలనందున యింతటితో ముగిస్తున్నాను.

[20 th March 1954

SRI G NAGESWARA RAO:— అధ్యక్షా, ఇప్పుడు కాంగ్రెసు సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు అందరు బంజరు భూములను గురించి మాట్లాడారు అయితే ప్రభుత్వమువారు దీని విషయములో ఒక బిల్లును ప్రవేశపెట్టబోతున్నామని చెప్పినందున యీ విషయము మాట్లాడకుండా మరొక విషయమునుగురించి మాట్లాడ దలచాను. అదేమిటంటే లంకభూములను గురించి. ఈలంకభూముల విషయంలో ప్రభుత్వమువారు 1948 వ సంవత్సరమునకు పూర్వము F. L. C. Societies ద్వారా కవులుకు యిచ్చి సాగుచేయించు చున్నారు. 1948-1950 యీమధ్య కాలములో ప్రభుత్వం అవలంబించిన నిర్బంధ విధానమును అవకాశముగా తీసుకొని, గ్రామాలలోవున్న భూస్వాములు-పెత్తందార్లు-హరిజనులు చాలా కాలమునుండి సాగుచేస్తూన్న లంకభూములను పాటకు పెట్టించి కాజేశారు. హరిజనులు అంతా కమ్యూనిస్టు పార్టీకి చెందినవారని, కూలి సంఘాలలో వున్నారని ప్రభుత్వానికి రిపోర్టుచేసి లంకలను పాటకు పెట్టించారు. కాని ఆ భూములు మరల యీ హరిజనుల చేతులలోకి రాలేదు. ప్రభుత్వమువారికి యీ విషయములో ఎన్నో విజ్ఞప్తులు చేసినప్పటికిని, మంత్రిగారి వద్దకు స్వయముగా రాయభారము వెళ్ళి చెప్పినప్పటికిని, యింతవరకు ప్రభుత్వం యేచర్య తీసుకోకుండా ఊరకున్నది. ఉదాహరణకు మా రాజోలు తాలూకాలో రామరాజులంక అనే గ్రామంలో F. L. C. సొసైటీ చాలాకాలంగా సాగుచేస్తున్న లంకలను 1948 తరువాత ప్రభుత్వము లాక్కొని పాటకుపెట్టి భూస్వాముల నాయకత్వములోవున్న అన్ని కులాల F. L. C. సొసైటీకి యిచ్చింది. వారు తిరిగి sub lease కు యిచ్చారు. ఈ విషయమై శ్రీ అల్లూరి వెంకట్రామరాజు M. L. A. గారు, ప్రభుత్వానికి రెండు సార్లు మెమోరాండములు సమర్పించి తెలియపర్చినప్పటికిని యింతవరకు ఏచర్య తీసుకోలేదు, అంతేకాకుండా కొన్నిచోట్ల లంక భూములలోని పంట పాడైపోయినప్పటికీ, ఆ పంటలను ప్రభుత్వం స్వాధీనము చేసుకుని మిగిలిన సొమ్ముకు యిండ్లు జప్తుచేసి హరిజనులను అనేక యిబ్బందులు పెడుతూవుంది. ఉదాహరణకు కొత్తపేట తాలూకా గంటిసొసైటీని యీవిధంగా చేశారు. ప్రభుత్వము యీవిషయము విచారించలేదు. 1948 వ సంవత్సరములో లీజు కాలము పూర్తికాకముందే లంకలు పంటతోవుండగానే ప్రభుత్వ స్వాధీనము చేసుకుని పాటకుపెట్టి భూస్వాములకు యిచ్చిందిగదా! ఇప్పుడు వారి చేతులలో వుండే లంక భూములు మరల లీజు టైము కాకుండానే

F. L. C. Society కే ఎందుకు యివ్వకూడదు అని రెవిన్యూ మంత్రిగారిని అడిగితే, అవి యివ్వటానికి వీలులేదని చెప్పారు. 20 సంవత్సరాలుగా ఆ లంకభూములలో వున్న పొదలు, తుప్పలు, చెట్లు చేమలు అంతా కొట్టి వేసి, సాగుకు లాయకుగా చేసినది హరిజనులే కాబట్టి యీ భూములను ఆ పేద హరిజనులకే పట్టాలు యివ్వమని విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా గుంటూరు జిల్లాలో Tenants Co-operative Society లు యెప్పటినుండో సాగుచేస్తువున్నటువంటి భూములను హరిజనుల చేతులలో నుంచి లాగుకొని, యితరులకు యిస్తున్నారు. ఈ సొసైటీని ఆ జిల్లాలో 30 మంది భూస్వాములు కల్లూరి చంద్రమౌళిగారి నాయకత్వాన స్థాపించారు. ఈ భూముల విస్తీర్ణముకూడా సుమారు 360 ఎకరాలు వుంటుంది. మొదట నుంచి హరిజనులే చేస్తూవచ్చారు. అటువంటివారి చేతులలోనుంచి లాగుకొని యీ భూములను యీ సొసైటీకి యిచ్చారు ఈసొసైటీకి సుమారు 30 వేలరూపాయలు ప్రభుత్వం పెట్టుబడి పెట్టింది. శిస్తుక్రింద 20% వసూలు చేస్తున్నారు. భూస్వాములచే స్థాపించబడిన ఈ Tenants Co-operative Society పట్ల మాత్రము ప్రభుత్వము సహాయముగా వుంటున్నది. తెనాలి తాలూకాలో రాజకీయ బాధితులకు నాలుగు ఎకరాల భూమిని అందులో నుంచి తీసి ప్రభుత్వంవారు యిచ్చారు. పూర్వమునుంచి కష్టపడి సాగు చేసినటువంటి భూములను యీ హరిజనులవద్దనుంచి తీసుకోవటము చాలా అన్యాయమని అంటున్నాను. వాళ్లు యిదివరకే ఎంతో పెట్టుబడి పెట్టి భూములను సాగుచేస్తూవచ్చారు. పేదవాళ్ళు అయినందువల్ల, ప్రభుత్వమువారు యీవిషయములో అవలంబిస్తున్న విధానము మార్చుకొనక పోతే, వాళ్ళకు చాలానష్టము వాటిల్లుతుంది.

పెద్దాపురముతాలూకా జగ్గంపేట ఎస్టేటులో Rent Reduction Act అమలులోకి వచ్చినతరువాత గత 4 సంవత్సరాలలో తగ్గించబడినది. ఆ శిస్తు అటువంటిది యిప్పుడు పూర్తిగా ఒకేమొత్తంగా వసూలు చేస్తున్నారు. అందువల్ల పేదరైతాంగము శిస్తులు కట్టలేక చాలా బాధలు పడుతున్నారు. శిస్తులు కట్టకపోతే, యీ పేద రైతాంగానికి సాధ్యపడని పరిస్థితులున్నందువల్ల, పది సంవత్సరములైనను వ్యవధి యివ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విషయములో ప్రభుత్వము ఎంత అన్యాయం చేస్తున్నదో సభ్యులు చెప్పిన దానివల్లకూడా అర్థమవుతున్నది.

హరిజనులు, యితర వ్యవసాయకూలీలు లంకభూములను బాగుచేసి చాలా కాలంగా సాగుచేస్తూవస్తున్నారు. కాబట్టి, ప్రభుత్వము యీవిషయములు దృష్టిలో పెట్టుకొని, ప్రస్తుతము వారు అవలంబిస్తున్న పాటకుపెట్టే విధానము మార్చుకొని నామ మాత్రపు శిస్తుకట్టి హరిజన F. L. C. సొసైటీలకు యితర పేదప్రజలకు భూములు ఇవ్వవలెనని కోరుచున్నాను.

అట్లాగే ఎస్టేట్ల రైతాంగమువట్ల, ప్రస్తుతము అవలంబిస్తూన్న అక్రమపద్ధతిని మార్చుకొనవలెననికూడా కోరుచున్నాను.

SRI KAVALI NARAYANA:- అధ్యక్షా! ఈ Land Revenue కు Government కు సంబంధముందని ప్రజలకు కొంతమందికి తెలుసును అని, కొంతమందికి తెలియదు అని అనుకుంటున్నాను. ఈ Land Revenue కు సంబంధించిన అసలు విషయము ఏమిటంటే ఈ గ్రామ మునసబులు లగాయితు ప్రభుత్వము అంతటికి సంబంధం వుంది. కాని ఈ సంబంధం అంటే రైతులకు Government కు వుండే సంబంధం ఎలాంటిదంటే Government Officers కు ఈ రైతులు సామాన్య మానవులుగా కనిపించడం లేదు. వారు ఏ జంతువులులాగనో భావిస్తున్నారు. పొలములో పనిచేసే కూలీ ప్రజలుగా గాక ఇంకేదో రకమైన పురుగులుగా భావిస్తున్నారు. వారిని సోదర మానవులుగా భావించడము లేదు. ఇది Government కు ryots కు వుండే సంబంధం. 7, 8 సంవత్సరములుగా రామరాజ్య పరిపాలనలో కూర్చున్నాము అని చెప్పే ఈ పెద్ద పెద్ద మహానుభావులయిన నాయకులు ఉపన్యాసాల ధోరణిలో అనేకము ప్రజలకు చేస్తున్నట్లు చెప్పుతున్నారు. ఆ ఉపన్యాసాలు కాని, ఆ చేసిన పనులు కాని దానికి సంబంధించిన records గాని అవన్నీ ఏ పెంట్లలో ఏ ముళ్ళ పొదల్లో పూడ్చినారో నాకు అర్థము కావడములేదు. ఈ పేదరైతులకు బంజర్లు పంచిపెట్టాము అంటున్నారు. ఆ బంజరు భూములు వారి చేతుల్లో ఎంతమాత్రము లేకుండా గ్రామ కరణములు, గ్రామ మునసబులు, వారికి చెందకుండ చేయడము, ఇంకా ఇటువంటి ఎన్నో అన్యాయాలు జరుగు తున్నాయి. వాటిని మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

Palakonda తాలూకాలో Attivalasa అనే గ్రామములో సర్వేదుంబావా ఈనాము వున్నది. ఆ గ్రామములోవుండే రైతులు దానిని సాగుచేస్తున్నారు. కాని ఆ గ్రామములోవుండే ఆ చిన్న రైతులకు దాని

ఫలితము అందకుండా వుంది. ఈ గ్రామమునసబులు, వారు, పెద్దపెద్దవారు, రైతులు చిన్నవారుగా వున్నారు. ఈ గ్రామ సౌకర్ల అనుకొనేవారు Harijana, మంగళ్ళు, చాకళ్ళు మొదలగువారు వున్నారు. వారికి వీరికి సన్నిహిత బాంధవ్యమువుండి ఆ పని చేస్తున్నారు. అటువంటి భూములు అక్కడ హరిజనుల స్వాధీనములో 120 సం॥ల నుంచి వున్నవి. అంటే హరిజనులకు ఏమాత్రము ప్రయోజనము లేకుండ పోతూన్నది. ఇప్పుడు Palakonda Taluk లో వనసపట్టి అగ్రహారములోవుండే భూమిని, ఈ Government అగ్రహారాలను, ఈనాములను రద్దు చేసిందని తెలిసినప్పటికి, కొంతమంది పెద్ద భూస్వాములు ఆ పేద రైతులను భూములనుండి తొలగించి పోలీసుల సహాయముతో స్వాధీనము చేసుకోవడము జరిగింది. ఇప్పటికికూడ ఆ విషయమై ఏమి enquiry జరిగిందో కాని అన్యాయాలు మాత్రము విపరీతముగా జరిగాయి. ఆ భూములలో గత August, September నెలలలో హరిజనులు పంటలు పండించుకున్నారు. కాని పండించిన పంటను వాళ్ళకు ఇవ్వకుండా అక్కడవున్న పెద్దభూస్వాములు, గ్రామమునసబులు స్వాధీనము చేసుకున్నారు. ఆ విషయము హరిజనులు Police వారికి report చేస్తే వారు ఏవిధమయిన చర్య తీసుకోలేదు. Ryots ను ఆ విధంగా బాధలు పెడుతున్నారు. ఇదంతా ఎందుకు చెప్తున్నానంటే అక్కడవుండే గ్రామ మునసబులు వారు గ్రామసింహములు కాదు. ప్రభుత్వానికి మద్దతుయిచ్చే ఒక రౌడీ ముఠాగా తయారుఅయింది. ఇదంతా roudism అంటాను. గ్రామ మునసబులు గాని, గ్రామ కరణములు గాని Revenue ఉద్యోగులు చెప్పినట్లు వ్యవహరిస్తూ అక్కడ పేదరైతులు దగ్గరనుంచి లంచములను పుచ్చుకుంటున్నారు. దీనివలన పెద్దపెద్ద Revenue ఉద్యోగులు లాభాలను పొంది అనుభవిస్తున్నారు. ప్రభుత్వమునకు వారు పెంపుడు బిడ్డలు. అటువంటి Revenue ఉద్యోగులపై ఏ విధమయిన చర్య తీసుకోవడములేదు.

ఈ గ్రామమునసబు, కరణములకు జీతములు Rs. 7 మొదలుకొని Rs. 18/ వరకు ఇస్తున్నారంటే అది వారికి జీతముగా ఇవ్వడము లేదు. అది వారికి ఏమాత్రము సరిపోదు. వారిలో నూటికి 90 మంది లంచములను పుచ్చుకొనే వారే. 1925 సం॥రము లగాయితు వారికి V. M. Test అని పెట్టారు. ఆ test ను pass అయినవారు అనేకమంది వున్నారు. కాని అప్పటినుండి ఇప్పటివరకు మునసబు, కరణము ఉద్యోగములు

వంశ పారంపర్యముగా వారికి వస్తున్నాయి. ఇది British ప్రభుత్వము కాలమునుంచి వస్తున్నది. ఈ విధముగా వంశమని, వృత్తమని, ఈ V. M. లు ఆ ఉద్యోగములను అనుభవించుచు వస్తూవుంటే, ఈ V. M. Test పాసయినవారు ఎందరో వున్నప్పటికి వారికి అవకాశము లేకపోతున్నది. వారికి ప్రత్యేకముగా ప్రభుత్వము ఉద్యోగాలు యిచ్చుటకు అవకాశములు కల్పించాలి. అందువల్ల ఈ వంశములు, వృత్తములు తీసివేసి అర్హులయినవారికి ఈఉద్యోగములు ఇవ్వటము సక్రమమయినపని. ఈ గ్రామమునసబు, కరణములు అనేకవిధములుగా లంచములు తీసుకుంటున్నారు. ఈ విషయములను గురించి పట్టణములలోవుండే వారికి ఏమాత్రము అనుభవములేదు. ఆ గ్రామములో వుండే మావంటివారికి తెలుస్తుంది. వారి దృష్టిలో ఈ రయితులు గౌరవము లేని మానవులని వారి వుద్దేశము. వారిని ఆ విధముగా భావించి వారు పండించే పంటలను వారికి చెందకుండా ఈ పెద్ద పెద్ద మహానుభావులు అంతా అనుభవిస్తున్నారు. కాని రైతు ఒక ఆదర్శపురుషుడు. అటువంటి రైతాంగానికి, ప్రభుత్వము భూసంస్కరణలు తీసుకువచ్చి, భూములను ఇచ్చి వారిని protect చేయవలసినది అని చెబుతున్నాను. కాని ఈ మహానుభావులు ఒక్కొక్కరు 18 భవనములు కట్టినా వారికి కొరత తీరకుండా ఉన్నది. కోటానకోట్లు Land Revenue వారిదగ్గరనుంచే వసూలు చేసుకోవచ్చు. ఇప్పుడు ఆ కోట్లన్ని చెదలు పట్టిపోతున్నాయి. వారు procurement సందర్భములో ఈ పేదరైతాంగముయొక్క రక్తమును పీల్చి పిప్పిచేసిఇన్ని కోట్లు గడించుకున్నారు. అందుచేత ఈ పెద్ద పెద్ద పట్టాదార్ల దగ్గరనుంచి ఈ Land Revenue వసూలు చెయ్యాలి. ఇప్పుడు ఒకవేళ వసూలు చేయలేకపోయినా రేపు ఏదో ప్రభుత్వమువచ్చి వారి దగ్గరనుంచి ఆ కోటానకోట్ల రూపాయిలు స్వాధీనము చేసుకుంటారు. కాని ఇప్పుడా పేదప్రజలు ఎంత ఆందోళన, గోల చేస్తూన్న అది వినేవారులేరు. 1949 సం॥ము లగాయితు, అంటే ఇప్పటికి 6 సం॥ల క్రితం ఈ zamindary రద్దుఅయినా, ఆ భూమ్ములను పేదప్రజలకు చెందనేలేదు. వారు కరువుకాటకాలతో బాధపడుత్తున్నారు. కాని zamindars ఆ భూములమీద వచ్చే శిస్తుతో పట్టణాలలో కాపురములు చేస్తున్నారు.

ఇప్పుడు పొలాలకు, పొలాలకు మధ్య వుండే దార్లు కలిపివేశారు. రైతులు ఒక గ్రామమునుండి ఇంకొక గ్రామమునకు పోవాలంటే చాలా బాధగా వుంది. మా Palakonda Taluk లో అది మరీ

అన్యాయముగా వుంది. ఇప్పుడు నేను చెప్పినా ముందుముందు నిజము తేలకపోదు. Revenue శాఖకు సంబంధించిన ఉద్యోగులు, గ్రామోద్యోగులు, ఎన్నో విధములుగా ఈ రహదారులను ఆక్రమించుకొని రైతులకు ఆటంకములు కలుగజేస్తున్నారు. Ryots రాత్రి భాగములలో చిన్న చిన్న దీపములు పెట్టుకొని ఇతర గ్రామములకు పోవలసి వస్తున్నది. ఇప్పుడు ప్రభుత్వము హరిజనోద్ధరణ చేస్తున్నాము అంటున్నారు కాని ఈ భూసంస్కరణ విధానము తేలేవరకు వారికి ఏవిధమయిన లాభము చేకూరదు. వారికి ఇప్పుడు జరిగే బాధలు, అన్యాయాలు అంతవరకు జరుగుతునే వుంటాయి. రెండవది ఆగ్రామాలలో వుండేటటువంటి గ్రామోద్యోగులు, Revenue శాఖవారు వారికి తీరని అన్యాయాలు చేస్తున్నంతవరకు ప్రభుత్వము చేస్తున్నటువంటి హరిజనోద్ధరణవలన వారికి ఏవిధమయిన ప్రయోజనము కలుగకుండా పోతున్నది.

SRI P. VENKATASWAMY REDDI'— అధ్యక్షా, ప్రభుత్వంవారు ప్రవేశపెట్టిన ఈ రెవెన్యూ డిమాండును బలపరుస్తున్నాను. భూసంస్కరణ విధానాన్ని గురించి భూమిశిస్తు విధానాన్ని గురించి విచారించేదానికి ప్రభుత్వం ఒక expert committee ని వేసి వారి సలహాల ననుసరించి ఒక పథకం తయారుచేసి దాన్ని అమలు పరుస్తాం అని చెప్పారు. సాధ్యమైనంతవరకు దాన్ని త్వరలో అమలుపరచడం చాలామంచిది. ఈభూమిశిస్తు విధానంలో ఎక్కువభూమి వున్నవాళ్ళకు ఎక్కువవన్నురేటు తక్కువ భూమి ఉన్నవాళ్ళకు తక్కువ వన్నురేటు నిర్ణయించడం, అనగా Progressive tax and regressive tax అనే విధానము అమలు జరుపడం బాగుంటుంది. ఈనాం భూముల విషయంలోకూడ expert committee వారు పరిశీలిస్తారని అన్నారు. Zamindari Abolition Act ను hasty గా చేసినందువల్ల అనేక complications వచ్చినవి. ఆవిధంగాకాకుండా ఈనాందారులు రైతులు, యిరువురియొక్క హక్కులకు భంగంకాకుండా సమగ్రమైన legislation తీసుకురావడం మంచిది. ఈలోపుగా రైతులను భూములనుండి ఎవిక్టుచేయకుండా ప్రభుత్వంవారు ఒక ordinance ప్రకటిస్తే బాగుంటుంది. జమీందారీ రదుచట్టమును అనుసరించి Rent Reduction Act ప్రవేశపెట్టారు. దానిలో ధాన్యం శిస్తు అని ఒకటిఉంది. ఇది రైతులను యింకనూ పీడిస్తున్నది. ఈ ధాన్యం శిస్తుగురించి ప్రభుత్వదృష్టికి చాలాసార్లు తీసుకురావడం జరిగినా, వారు

దాన్ని పెడచెవిని పెట్టడం మాదురదృష్టం. పూర్వం ఎకరానికి 4,5 తూములు శిస్తు ఉండేది. ఆప్రకారం యు.1కి 50-0-0రూపాయలు చెల్లించ వలసివచ్చింది. అనేక representations చేసిన తరువాత డెల్టా జిల్లాలలో వున్నటువంటి మాగాణీ అదనపు రేటును నిర్ణయించారు. జిల్లాలో డెల్టా మాగాణీకంటే ఇంకా ఎక్కువ అవుతున్నది. అలాగ అదనపు రేటు వేయుడంలో రైతులకు బాధ కలుగుతోందని చెప్పి అనేకవిధాలుగా చేసిన ఆందోళన ఫలితంగా 4 సంవత్సరాలతరువాత తాలూకాలో వున్నటువంటి అదనపు రేటు చెల్లించవలసినట్లు నిర్ణయించారు. కాని ఎస్టేట్స్‌లో ఇంతవరకు కూడా వాళ్ళకు ఉత్తరువులురాక మామూలుగా హెచ్చుశిస్తు వసూలు చేస్తున్నారు. అది తగ్గిస్తూ ప్రభుత్వవారు సాధ్యమైనంత వరకు తక్షణమే ఉత్తరువులు పంపిస్తారని ఆశిస్తున్నాం. సాధారణంగా భూమిశిస్తు 4 తరములుగా ఉంటుంది. మొదటి తరగముకు నాల్గవ తరముకు దాదాపు 4 రూపాయలు తేడా ఉంటుంది. ఆఖరి తరముకుకూడా యిప్పటి పద్ధతి ప్రకారం మొదటితరం రేటు చెల్లించవలసి ఉంటుంది. లెక్కల్లో చాలా చిక్కులు వుంటాయి కనుక నాలుగు తరములు కలిపి ఒకే రేటు అని చెప్పారు. నాలుగు తరములకు కలిపి ఒకే రేటు నిర్ణయించడం సక్రమమైన న్యాయమైన పద్ధతికాదు. కాన ఆయా తరము భూములకు ఆ తాలూకాలోని ఆ తరముకు సంబంధించిన అదనపు రేటు నిర్ణయించడం న్యాయము. ఇందులో లెక్కవేయడములో కూడా యిబ్బంది యేమిన్ని వుండదు. రెండకాలపంట పండినప్పుడుమాత్రమే రెమిషన్ యివ్వవచ్చును అని రెవెన్యూబోర్డు ఆర్డర్సు ఉన్నాయి. కాని 4 అణాల పంటకుకూడా రెమిషన్ ఇవ్వాలని ప్రభుత్వంవారి దృష్టికి తీసుకొస్తున్నాను. ఏలనన cost of living జాస్తి అయినదాన్ని బట్టి యీవిధంగా సంచరించడం న్యాయము. వర్షాభావంవల్ల నష్టం అయిన వాటికి మాత్రమే రెమిషన్ ఇవ్వవచ్చునని రెవెన్యూబోర్డు ఆర్డర్సు ఉన్నాయి. వర్షాభావంవల్ల కాని, తెగుళ్ళ వల్ల కాని, ఏకారణంవల్ల అయినప్పటికీ రైతుకు ప్రతిఫలము ఒకేవిధము. కాన అన్నివిధాలకూడా నష్టమే. అందుచేత రెంటికికూడ రెమిషన్ ఇచ్చేవిధంగా చేయాలి. అలాచేస్తారని ఆశిస్తున్నాను. క్రొత్తగా taxation proposals పెట్టారు. ఈసంవత్సరంకూడ భూములకు అదనపు పన్నులు గత ఏడెనిమిది సంవత్సరాలనుంచి వర్షాభావముచేత బాధపడుతున్న రైతులమీాద వేయడం చాలా బాధకరంగా ఉంటుంది. సర్చార్జి విషయంలో 150 రూపాయల లోపుగా శిస్తు చెల్లించేవాళ్ళకు సర్చార్జి

వేయకూడదని చెప్పారు. ఆ సిద్ధాంతము యీ నూతన పన్నులు వేయడములో కూడా గమనించి 150 రూపాయలకు పైన శిస్తు చెల్లించే వాళ్ళకు మాత్రమే పన్ను వేయడం న్యాయం. బంజరు భూముల విషయములో మా వెంకటగిరి జమీందారీలో ఒక విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇక్కడ వున్న waste lands కు forest lands కు రెంటికి కూడా జమీందారు హైకోర్టులో రిట్టు వేసి ఇంజెక్షన్ పొంది యుండిరి. ఒక్క forest land విషయంలో మాత్రమే రిట్టు తొలగించారు. ఇంకా waste land విషయంలో రిట్టు అలాగే ఉంది. ఇది rowtine course లో అయితే ఎంతో కాలం పడుతుంది. కాబట్టి సాధ్యమైనంత త్వరలో దీన్ని తొలగించాలని కోరుతున్నాను. లేనిచో యీ యేరియాలో ఒక సెంటు బంజరు భూమినికూడా బీదప్రజలకు పంచియివ్వడానికి వీలులేదు.

Mr. SPEAKER:—The House wlll now adjourn and meet again at 8-00 a. m. on MOnday, 22 nd March, 1954.

The House then adjourned.

[20 th March 1954

APPENDIX I.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE.

(Vide answer to Starred Qcustion No. 351 put by Sri K. Krishna Rao at the meeting of the Legislative Assembly on 20—3—54. page 4 supra.

		1951	1952	1953
1.	Number of licences of Drivers suspended by the District Superintendent of Police. Nellore .... •	7	15	237
2.	Number of licences of conductors suspended by the District Superintendent of Police, Nellore	97	49	128

APPENDIX - II

Papers placed on the Table of the House

(Vide Answer to Legislative Assembly question Starred No. 354) put by Sri B. Appalaswamy at the meeting of the legislative Assembly held on 20 th March 1954 page 14 supra) Copy of letter No. 22/53 Public dated 2—9—1953 from the Government of India, Ministry of Home Affairs,to all Parts A, B and C. States dated 22-9-53.

Sub : Grants-in-aid to States for the removal of untouchability.

Government of india have for some time past, been considering the question of making some provision in the Central Budget for ass.stance the State Governments in the matter of the effective and immediate removal of untouchability though no specific provision for the exists in the

Constitution. A sum of Rs. 50 lakhs has accordingly, been provided in the current year's Budget for being given to the State Governments as grants in aid, to be utilised mainly for intensive propaganda for the abolition of untouchability, particularly in the rural areas. In Part 'B' States and Part 'C' States however, a portion of this grant may also be utilised for housing schemes and for the digging of 'drinking water' wells for scheduled castes in rural areas where they are badly needed. This should not, however be in substitution of any big house construction schemes. In a few select rural areas in Part 'A' States also, a portion of the grants may, as an exceptional measure, be utilised for the digging of drinking water wells. Care may be taken to see that the housing projects or the wells do not perpetuate the isolation of scheduled castes from the general community. In our anxiety to help the socially handicapped communities they should not be encouraged to nurse their handicap so as to continually claim privileges to off set them.

2. Taking all relevant factors into consideration, for example population of scheduled castes, measures taken by the State Governments for the amelioration of the educational and economic conditions of the scheduled castes and the amounts spent there on and the financial position of the States, it has been decided to allot the following ceilings to the various States:—

Part 'A' States.	Rs. in lakhs.
Madras	3
Orissa	3
Madhya Pradesh	2
Bihar	3
Bombay	3
Uttar Pradesh	3
Punjab	1.5
West Bengal	1
Assam	.5
Total	20.0

[20 th March 1954

Part 'B' States	Rs. in lakhs.
Travancore-Cochin	1.5
Rajasthan	2.5
Hyderabad	2.5
Sourashtra	1.5
Madhya Bharat	2.5
Mysore	2.5
Pepsu	1
Total	14.0

Part 'C' States	Rs. in lakhs.
Himachal Pradesh	1
Vindhya Pradesh	2
Bhopal	1
Kutch	1
Coorg	1
Ajmer	1
Delhi	1
Tripura	.25
Manipur	.75
Total	90.0

Subject to what has been stated above, in Part 'A' States, this money should be utilised solvly on the removal of untouchability through the agency of approved non-official organisations which may at present be doing social welfare work amongst the scheduled castes. Such approved organisations should be asked to chalk out a planned programme for the approval of the State Governments. This programme may include the launching of intensive propaganda for the removal of untouchability by (i) holding of social melas (ii) issuing appropriate posters for display at public places; like Post Offices, Schools, Libraries, Railway Stations etc.,(iii) printing of small pamphlets and booklets publicising the present conditions of the scheduled castes, and the

efforts being made by Government to eradicate the evil of untouchability in all forms and (iv) showing of cinema slides.

These programmes can be effectively carried out in rural areas by small bodies of voluntary workers to be engaged by non-official organisations on the payment of small honorarium. These workers should live in the villages temporarily, contact the local people and ensure that they do not observe untouchability. They should particularly see that the scheduled castes do not feel any difficulty in getting water from the public wells. In part 'B' and 'C' States, in addition to what has been stated above, the grant may also be utilised for constructing cheap houses and digging wells in the non municipal areas where they are urgently required.

3. It is requested that the State Governments should take early steps to prepare scheme on the lines suggested above in consultation with the approved non-official organisations, and submit them to the Government of India for approval within a period of one month. Where no non-official agency is available to take up the schemes for constructing cheap houses and digging wells, these may be undertaken by the State Governments direct through their own official agencies. It is left to the discretion of the State Governments to advance the amounts to Associations or individuals concerned in the form of interest free loans returnable within a fixed period, or to give it in the form of subsidy, or partly in the form of interest free loans and partly in the form of subsidy.

If funds in any form are placed at the disposal of a non-official organisation, the following conditions should be strictly enforced and complied with by them:—

(1) The organisation will submit detailed schemes within a period of one month explaining how the amount

[20 th March 1954

allotted to them will be spent. These schemes may then be forwarded to the Government of India for their approval.

(2) The funds given will be spent to carry on propaganda solely for the removal of untouchability mainly in the rural areas.

(3) The funds will not be used for party or political or anti-Government propaganda. If it is found that this has been done, future grants will be withheld and those already sanctioned.

(4) The names of volunteers to be engaged on propaganda work, who should be drawn both from the Scheduled Castes and non-scheduled castes, should be submitted to the Government for approval.

(5) 25% of the amount allotted will be paid after the schemes and personnel have been approved by Government. The balance of the grant will be paid in instalments on the receipt of accounts.

(6) The organisation will submit to the Government of India through the State Government a detailed report of the work done with a statement of accounts audited by a registered auditor.

(7) The organisation will raise at least 20% of the amount allotted to them by voluntary contributions.

(8) Quarterly progress reports on the schemes undertaken by the Organisations should be submitted through the state Government to the Government of India.

(9) The organisation will agree to the occasional visits of Government officers and consider their suggestions for the progressive working of the schemes.

(10) The organisations will agree to take a nominee of the Government as a member of their managing Committee.

No funds should be paid to any organisation or institution unless it is duly registered.

4. The Government of India will be glad to consider additional or alternative schemes that State Governments may like to suggest for better utilisation of these funds in the light of the peculiar conditions obtaining in their States, provided the ultimate purpose of the schemes is the removal of untouchability and the betterment of the lot of scheduled castes.

5. It may be emphasised that the grants allotted are only to snpplement the efforts of the State Governments and should not therefore be utilised for reducing the amounts provided by the State Governments in their budgets in this respect. The grant from the Centre will be restricted to 50% of the actual expenditure incurred on the approved schemes.

6. The State Governments shold make special efforts for creating enthusiasm among the depressed classes to provide voluntary Labour, wherever possible particularly for Schemes like digging wells, cleaning residential sites and drainages.

7. The State Governments should send quarterly reports to the Government of India on the working of the Schemes, being carried on by them, either through their own agencies or approved non-official agencies.

8. All private bodies and individuals entrusted with this work may be informed that the failure or omission to observe the conditions mentioned in para 3 above will compel the Government to withdraw further grants and to call for the refund of the grants already made.

9. Funds to be allotted to non-official bodies may be advanced by instalments if the State Government consider it advisable to do so.

[20 th March 1954

10 The State Governments should maintain a proper check on the work carried on by private agencies and on their accounts and may arrange for periodical visits of Government officers to the centres where such activities are carried on.

11. The Government of India should also be informed of the schemes that the State Government themselves proposed to undertake for the removal of untouchability and for the welfare of scheduled castes.

12. The Commissioner for scheduled castes and scheduled tribes appointed by the Government of India is being requested to watch the working of these schemes by State Governments or non-official agencies and to report to the Governments of India as to how the grants are being utilised.

13. The attention of the State Government is particularly invited to paras 207 to 209 of the Central Governments, compilation of the General Financial Rules, Volume I, containing the general guiding principles to be observed in the case of such grants in aid.

APPENDIX - III

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

(Vide answer to Legislative Assembly starred Question No. 355 asked by Sri K. Krishna Rao, M. L A. at the meeting of the Legislative Assembly held on 20th March 1954, page 18 supra.

STATEMENT I

1. District Boards and Municipal Councils which are directed to pay house rent allowance to their employees who are getting a pay of Rs. 150/- and less per mensem at Rs. 5, 7, 9 and 12 per mensem :—

District Boards	The Municipal area in which the district board employees are eligible to house-rent allowance	Municipal Councils
(1)	(2)	(3)
1 Visakhapatnam.	Visakhapatnam	1. Visakhapatnam
2 East Godavari	Kakinada	2. Kakinada
3 West Godavari.	Eluru.	3. Rajahmundry.
4. Krishna.	Masulipatam.	4. Vijayawada.
5. Guntur.	Vijayavada.	5. Masulipatam
6. Anantapur.	Guntur.	6. Guntur.
7. Chittoor.	Anantapur	7. Kurnool.
8. Nellore.	Chittoor.	8. Anantapur.
9. Srikakulam.	Nellore	9. Vizianagaram.
10. Kurnool.	Visakhapatnam.	10. Cuddapah.
11. Cuddapah.	Vizianagaram	11. Nellore.
		12. Eluru.
		13. Tenali.
		14. Adoni.
		15. Chittoor.

STATEMENT II

II District boards which are directed to Pay house rent allowance to their employees drawing to Pay of Rs.80/- and less per mensem.

District Boards.	Municipal area in which the District board employees are eligible to houserent allowance
1	2
East Godavari	Rajahmundry

[20 th March 1954

STATEMENT III

III. Municipal Councils which are directed to pay house rent allowance to their employees drawing to pay of Rs. 150/- and less per mensem at a flat rate of Rs. 3/- per mensem.

1. Tadiparti	5. Gudivada	9. Chirala
2. Guntakal	6. Amalapuram	10. Tirupati
3. Proddutur	7. Bhimavaram	11. Bapatla
4. Gudur	8. Nandyal	12. Hindupur

S. R. KAIWAR,
Secretary to Government.